ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు fb.com/vaartha
PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM
5-3-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 33, పేజీలు : 12 వెల : 8.00

విశాఖ సమ్మిట్‌లో పలు ఒప్పందాలు 2లో
పెరుగుతున్న సముద్ర మట్టం చెన్నై, కోల్‌కతాకు రిస్క్ 9లో

# సమ్మిట్‌కు అద్భుత స్పందన

పెట్టుబడుల వృద్ధికి ఈ శిఖరాగ్ర సదస్సు కీలకం

రూ. 13.41 లక్షల కోట్లతో 378 ఒప్పందాలు

6 లక్షల మందికి ఉద్యోగావకాశాలు

ముగింపు సమావేశంలో సిఎం జగన్



గ్లోబల్ సమ్మిట్ రెండోరోజున శనివారం పలువురు పారిశ్రామిక వేత్తలతో సిఎం జగన్

**విశాఖపట్నం, మార్చి 4, ప్రభాతవార్త న్యూస్ నెట్‌వర్క్ :** విశాఖపట్నంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌కు ఊహించని విధంగా అద్భుత స్పంధన లభించిందని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అన్నారు. రెండు రోజుల సదస్సు ముగింపు సందర్భంగా శనివారం ఆయన ప్రసంగిస్తూ పెట్టుబడులు రావడానికి, పరిశ్రమలు ఏర్పడటానికి ఈ సదస్సు ఎంతో దాహదం చేసిందని చెప్పారు. పారిశ్రామిక వేత్తలు, వ్యాపారస్తులు నిర్వహించే కార్యకలాపాలకు ప్రభుత్వం నుంచి పూర్తిస్థాయి మద్దతు, సహకారం ఉంటుందని, వారితో తమ బంధం ఎంతో అమూల్యమైనదిగా జగన్ హామీ ఇచ్చారు. తమ ప్రభుత్వం వచ్చిన మూడున్నర ఏళ్లలో ఆర్థిక వ్యవస్థ శరవేగంతో పుంజుకుందని, సుపరిపాలన, సమర్థవంతమైన నిర్ణయాలు, విధానాలు ఆర్థిక వ్యవస్థకు రక్షణగా నిలిచి ద్రవ్యలోటును నియంత్రణలో ఉంచిదని ఆయన స్పష్టం చేశారు. కోవిడ్ విపత్కర సమయంలో మౌలిక వసతులు బలోపేతం చేయడమే కాకుండా ఇంటర్నెట్, బ్రాడ్ బ్యాండ్‌లను అందుబాటులోకి తీసుకువచ్చి యువతలో నైపుణ్యాలను మరింత పటిష్టం చేసినట్లు ఆయన వివరించారు. ఈ సదస్సులో భాగంగా వివిధ రంగాలపై 15 సెషన్లు నిర్వహించామని, వంద మందికి పైగా వక్తలు ప్రసంగించి తమ అమూల్యమైన సలహాలను ఇచ్చారని ఆయన ≫2



శనివారం మీడియాతో మాట్లాడుతున్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

## అరకు, లంబసింగికి రూ. 75 కోట్లు

### కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వెల్లడి

**విశాఖపట్నం, మార్చి 4,ప్రభాతవార్త:** భారత్ దర్శన్ పథకంలో భాగంగా అరుకు, లంబసింగిలకు 75 కోట్ల మంజూరు అన్నవరం, శ్రీశైలం అమరావతి ఆలయాలను అభివృద్ధి చేస్తున్నామని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మీడియా సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్‌లో కూడా అల్లూరి 125వ జయంత్యుత్సవాలు ఘనంగా చేస్తాం. రాజమండ్రిలో సంగీత నాటక అకాడెమీ ఏర్పాటు విశాఖ లాంటి ఒక నగరంలో ప్రజల తలలో నాలుకలా ఉండే వ్యక్తిని ఎన్నుకోవాలి అని అన్నారు. గత ఆరేళ్లలో మాధవ్ ఉత్తరాంధ్రకే పరిమితం కాలేదు ఎపి సమస్యలన్నింటి మీదా గళమెత్తారు ఆయన సమర్థుడు, అర్హుడు ఈనెల 13వ మరోసారి ఎన్నికలు ≫2

## వలంటీర్లు ఎన్నికల విధులకు రాకూడదు - ఇసి ఆదేశం

**విజయవాడ,మార్చి4,ప్రభాతవార్త ప్రతినిధి:** గ్రామ, వార్డు సచివాలయాల వాలంటీర్లను ఎన్నికలకు సంబంధించిన అన్ని రకాల కార్యకలపాలు,విధులకు వినియోగించకుండా చర్యలు తీసుకోవాలని కేంద్ర ఎన్నికల కమీషన్ ఆదేశించింది.వారిపై వచ్చే ఫిర్యాదులపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లుకు ఆదేశాలను జారీ చేసింది. రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైఎస్సార్సీ ప్రభుత్వం వాలంటీర్ల వ్యవస్థను దుర్వినియోగం చేస్తోందని ఎన్నికల కమీషన్‌కు కొందరు ఫిర్యాదులు చేసింది. అధికార పార్టీకి అనుకూల రీతిలో ఎన్నికలకు సంబంధించిన అన్ని రకాల కార్యకలాపాల్లో వారు పాల్గొంటున్నారని ఫిర్యాదుదారులు ఆక్షేపించారు.ఈ నేపథ్యంలో ఈ అంశాన్ని తీవ్రంగా తీసుకోవాలని రాష్ట్రంలోని ఎన్నికల కమీషనర్‌కు ఆదేశించింది.దీంతో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్‌కుమార్ మీనా తాజా ఆదేశాలు జారీ చేసారు.ఇంతకు ముందే 2021 ఏప్రిల్13న,2021 సెప్టెంబరు30న, 2022 జూన్2న ఇదే తరహా ఆదేశాలు జారీ చేసామని గుర్తు చేసారు.ఎన్నికల సందర్భంలో స్లిప్పులు ఇంటింటికి ఇవ్వడం వంటి పనులు చేయడం కుడా తీవ్రంగానే పరిగణిస్తామని ఎన్నికల కమీషన్ స్పష్టం చేసింది.గ్రామ వాలంటీర్లు పూర్తిగా ఎన్నికల డ్యూటీకి తప్పనిసరిగ్గా ఉండాల్సి ఉంది.

# సహకార వ్యవస్థ పటిష్టం

నష్టాల్లో ఉన్న బ్యాంకులకు ఆసరా

వాణిజ్య బ్యాంకులకు దీటుగా సహకార బ్యాంకులు

అగ్రివ్యవస్థలో మల్టీపర్పస్ కేంద్రాలకు రూ.12 వేలకోట్లు: సిఎం జగన్

**విజయవాడ.మార్చి4,ప్రభాతవార్తప్రతినిధి:** గ్రామీణ సహకార సంఘాల్లో అత్యాధునిక మార్పులు ఎపి ప్రభుత్వం అందుబాటులోకి తీసుకుని వస్తోంది. ఇదే సందర్భంలో నష్టాల్లో ఉన్న సహకార బ్యాంకులకు ప్రభుత్వం ఊతం అందిస్తుంది. ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల నుంచి కోఆపరేటివ్ బ్యాంకింగ్ వ్యవస్థ వరకు కంప్యూటీకరణ, డిజిటలైజేషన్ అందుబాటులోకి తీసుకుని వస్తోంది. ఆప్కాబ్, డిసిసిబి లనుంచి పిఎసిఎస్‌ల వరకు కంప్యూటీకరణ చేయడం వలన రైతులు పరపతి,ముదుపు తదితర అంశాల్లోసేవలు సులభతరం అవుతాయి.ఆ దిశలో సహకార వ్యవస్థ బలోపేతం కావాలని సీఎం జగన్ అధికారిక ఆదేశాలు జారీ చేసారు.సందర్భోచితంగా వారికి మార్గదర్శనం చేస్తున్నారు. రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ ద్వారా లభించిన సమాచారాన్ని అనసరించి సీఎం జగన్మోహనరెడ్డి అధికారులకు జారీ చేసిన మార్గదర్శకాలను అనుసరించి పంట రుణాలకు మాత్రమే పరిమితయ్యే స్థితి నుంచి అన్ని రకాల అడ్వాన్సులు ఇచ్చే దిశకు తీసుకుని రావాలన్నారు. సహకార వ్యవస్థ పటిష్టంగా ఉంటే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పరిపుష్టం ఉంటుందన్నారు.ఆ దిశలో ఆయన అధికారులకు కీలకాదేశాలు ఇచ్చారు. కోపరేటివ్ వ్యవస్థలో చోటు చేసుకున్న అవినీతి,అలసత్వం వంటి పరిస్థితుల్లో పూర్తి మార్పును తీసుకుని వచ్చే దిశలో ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు.గత ప్రభుత్వాలు తమ ప్రయోజనాల కోసం సహకార వ్యవస్థను బలహీన పర్చిందన్నారు.మన ప్రభుత్వం ఈ వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకుని వస్తోంది.ఆప్కాబ్‌ను రైతులకు అత్యంత ప్రయోజనం కలిగించే దిశలో పటిష్టం చేయాలన్నారు. లాభాలల్లో ఉన్న జిల్లా సహకార బ్యాంకులు అనుసరిస్తున్న విధానాలపై నష్టాల్లోవున్న డిసిసిబిలకు అవగాహన కలిగించాలన్నారు.రాష్ట్రంలోడిసిసిబి (జిల్లా కేంద్ర సహకారబ్యాంకుల) సమర్థత పెరగాలన్నారు. మంచి యాజమాన్య పద్ధతులు రావాలన్నారు. పీఏసీఎస్‌లలో నిర్దిష్ట సమయంలోగా కంప్యూటరీకరణ చేయాలన్నారు.ఇందుకు వీలుగాదాకంప్యూటీకరణకు ప్రణాళికను రూపొందించాలన్నారు.
వచ్చే ఆర్థిక సంవత్సరంలోగా స్థిరీకరణ చేయాలన్నారు. చక్కెర కర్మగారాల్లో ఇథనాల్ ఉత్పత్తిపై దృష్టి సారించాలన్నారు. బ్యాంకింగ్ రంగంలో వాణిజ్య బ్యాంకుల పోటీని తట్టుకునే స్థితిలో జిల్లా కేంద్ర సహకార బ్యాంకులు, సహకార సంఘాలుండాలన్నారు. నాణ్యమైన రుణ సదుపాయం ఉంటే బ్యాంకులు బాగా వృద్ధి చెందుతాయన్నారు.మంచి ఎస్‌ఓపీలను పాటించే విధంగా చూడాలన్నారు.డిసిసిబిలు ఆర్థిక పరిపుష్టంగా ఉండటంతోపాటుగా తగిన రీతిలో అడ్వాన్సులు ఇచ్చి, రాబట్టుకునే దిశలో చర్యలు ఉండాలన్నారు.డిసిసిబిలు పటిష్టంగా ఉంటే, రైతులు మేలు పొందుతున్నారన్నారు. రుణాలపై కచ్చితమైన భద్రత ఉన్నందున మంచి మేలు జరుగుతుందన్నారు.డిసిసిబిలు లాభాల బాట పట్టేలా చూడాలన్నారు.
బంగారంపై రుణాలపై కచ్చితంగా సహకార బ్యాంకులో భద్రత ఉంటుందనే నమ్మకం రైతుల్లో ఉండాలన్నారు. రైతులు, సహకార బ్యాంకులు పరస్పరం సమన్వయంతో వ్యవహరించాలన్నారు.రైతులు సహకార బ్యాంకులను ఓన్‌చేసుకుంటే అవి లాభాలు సాధిస్తాయన్నారు,రైతులకు మంచి అండగా ఉంటాయన్నారు.బంగారం రుణాలకు కీలకంగా వ్యవసాయ అవసరాలకు తీసుకునే లోన్లుకు సహకార బ్యాంకులు ఇవ్వాలన్నారు.తక్కువ వడ్డీకి బంగారు రుణాలు,గ్యారంటీ ఇస్తే రైతులు తమ ఇళ్లకు అందుబాటులో ఉండే సహకార బ్యాంకులనే వినియోగించుకుంటారన్నారు. వ్యవసాయ రంగంలో మనం విప్లవాత్మక మార్పులు తీసుకుని వచ్చామన్నారు. వీటి ద్వారా రైతులకు గతంలో ఎన్నడులేని రీతిలో ≫2



శనివారం మీడియాతో మాట్లాడుతున్న మంత్రి గుడివాడ అమర్నాథ్

# సమ్మిట్ గొప్ప సక్సెస్

### రాష్ట్ర పారిశ్రామిక ప్రగతికి దేశ విదేశాలనుంచి మద్దతు

### మన పారిశ్రామిక విధానం బాగుందన్న పారిశ్రామిక వర్గాలు

### రాష్ట్ర పరిశ్రమల మంత్రి గుడివాడ అమర్నాథ్

**విశాఖపట్నం, మార్చి 4, ప్రభాతవార్త :** రెండు రోజుల పాటు విశాఖలో నిర్వహించిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ విజయవంతమైందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమన్నాథ్ వెల్లడించారు. సమ్మిట్ ముగిసిన తర్వాత ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర మంత్రులు నితిన్‌గడ్కరి, సర్వానంత సోనోవాల్, కిషన్‌రెడ్డి, దేశ విదేశాల నుంచి ప్రముఖ పారి శ్రామికవేత్తలు, ప్రతినిధులు పెద్దఎత్తున హాజరై సద స్సును విజయవంతం చేశారనిచెప్పారు. సద స్సులో మాట్లాడిన పారిశ్రామికవేత్తలు రాష్ట్రంలోని పారి శ్రామిక విధానం ప్రభుత్వం పరిశ్రమలకు ఇస్తున్న సహకారాన్ని గురించి ఎంత బాగా వివరిం చారో తెలుగు ప్రజలంతా చూశారని అన్నారు. అంబానీ ఆదాని, మిట్టల్, జిందాల్ వంటి పారిశ్రా మిక దిగ్గజాలు రాష్ట్రంలో వారు పెట్టనున్న పెట్టు బడుల గురించి ప్రభుత్వానిక, పారిశ్రా మిక ప్రగతికి సిఎం జగన్మోహన్‌రెడ్డి గడ ≫11



జైలు నుంచి విడుదలైన పట్టాభి

## సెంట్రల్ జైలునుంచి పట్టాభి విడుదల

**రాజమహేంద్రవరం బ్యూరో మార్చి 4 ప్రభాతవార్త:** అధికార వైఎస్సార్సీ ప్రభుత్వంపై పోరాటం కొనసాగిస్తానని టిడిపి అధికార ప్రతినిది కోమ్మారెడ్డి పట్టాబిరామ్ తెలిపారు. శనివారం రాజమహేంద్రవరం సెంట్రల్ జైలు నుంచివిడుదలైనారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అక్రమంగా తనను కేసుల్లో ఇరికించారని, బిసి వర్గాలకు తానువ్యక్తిగతంగా మద్దతు తెలిపేందుకు గన్నవరం వెళ్లగా పోలీసులు తనను అరెస్టు చేసి అక్రమ కేసుల్లో ఇరికించారని అన్నారు. తోటవల్లూరు పోలీస్ ష్టేషన్‌లో కరెంట్ తీసివేసి తనను కోట్టారని ఇప్పటికి నాలుగు సార్లు తనపై దాడిచేసారని అనునప్పటికీ ప్రభుత్వంపై తనకు న్యాయం జరిగేవరకూ రాజీలేని పోరాటం చేస్తానని అన్నారు. ప్రభుత్వం పెట్టే తప్పుడు కేసులకు లోంగేదిలేదని పట్టిబి స్పష్టంచేసారు. కష్ట సమయంలో తనకు తన ≫2

## ప్రభుత్వ వ్యతిరేక ఉద్యమం కాదు.. హక్కుల కోసం చేస్తున్న న్యాయ పోరాటం

### ఎపి జెఎసి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు



**రాయచోటి, మార్చి04 ప్రభాతవార్త:** తాము చేస్తోంది ప్రభుత్వ వ్యతిరేక ఉద్యమం కాదని హక్కుల కోసం చేస్తున్న న్యాయపోరాటమని ఏపి జెఎసి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గంలోని శ్రీసాయి ఇంజనీరింగ్ కళాశాల ఆవరణంలో శనివారం ఏర్పాటు చేసిన ఉద్యోగ సంఘాల నాయకులు సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ఉద్యమానికి అనవసర అపవాదులు అంటించవద్దని కోరారు. ప్రభుత్వంలోని కుటుంబ సభ్యులైన ఉద్యోగులు సంతోషంగా ఉంటేనే, ప్రభుత్వం సంక్షేమ పథకాలును అమలు చేస్తారని అన్నారు. తమ వెనుక ఏ శక్తులు ఉండి నడిపించడం లేదని, ప్రభుత్వ భాద్యతలను గుర్తు చేసేందుకు ఈ ఉద్యమం చేపడుతున్నామని స్పష్టం చేశారు. ఈ ఉద్యమంలోకి రావాలని ఏపి ఎన్జీవోతో జేఏసి ఆరు నెలలుగా ప్రయత్నంచేశామని, సమావేశం ఏర్పాటు చేసుకుని వస్తామని చెప్పారని వెల్లడించారు. 10 నుంచి 5వరకు పని చేస్తామని, ఇందుకు అధికారులు సహకరించాలని కోరామని తెలిపారు. జెఎసిలో 94సంఘాలకుగాను 4 టీమ్‌లుగా ఏర్పడి ఇప్పటికి 20 జిల్లాలు సమావేశాలు పూర్తి చేశామని ఏ సమావేశాలలో ఉద్యోగులను ఉత్తేజపరిచి ఉద్యమాన్ని ముందుకు తీసుకెళుతున్నట్లు ఆయన తెలిపారు. గత సంవత్సరం ఉద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ≫2



## వసంత, జోగి మధ్య కొత్త చిచ్చు!

ఎమ్మెల్యే, మంత్రి మధ్య ప్రచ్ఛన్న యుద్ధం

మైలవరంలో ఆసక్తిగా మారిన రాజకీయాలు

**విజయవాడ,మార్చి4, ప్రభాతవార్త ప్రతినిధి:** మైలవరం నియోజకవర్గంలో అధికార పార్టీలో వర్గ రాజకీయాలకు తెరపడటం లేదు.ఇక్కడ సీటింగ్ ఎంఎల్ఎ వసంత కృష్ణప్రసాద్,ఇక్కడికి స్థానికుడైన పెడన నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న జోగి రమేష్ వర్గాల నడుమ పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటుంది. ఈ వర్గాల క్యాడర్ మధ్య నియోజకవర్గంలో తీవ్ర మనస్పర్ధలున్నాయి. పైకి నవ్వుతూ మాట్లాడుకున్నా మంత్రి జోగిరమేష్‌కు,స్థానిక ఎంఎల్ఎ వసంత కృష్ణప్రసాద్‌కు మధ్య ప్రచ్ఛన్న యుద్ధం సాగుతుంది. వివిధ సంక్షేమ కార్యక్రమాల అమలు విషయంలోగాని, స్థానిక పార్టీ క్యాడరును వినియోగించు కునే విషయంలో వసంత కృష్ణ ప్రసాద్ ఆసక్తి చూపడంలేదని జోగి రమేష్ వర్గీయులు ఆరోపిస్తున్నారు. నందిగామ నియోజకవర్గం అయితవరంలోని తన స్వగ్రామంలోనే ఎక్కువగా మకాం చేసే కృష్ణ ప్రసాద్ పార్టీకి స్థానికంగా ఎంతగానో సేవలందించిన క్యాడర్‌ను పట్టించుకోవడం లేదనే అభియోగాలున్నాయి. ఆయన చుట్టూ నందిగామ నేతలే ఉంటున్నారని వారి ఆరోపణ,ఇసుక ఇతర కాంట్రాక్టులకు సంబంధించి స్థానికులకు ప్రాధాన్యతను ఇవ్వడం లేదని, నందిగామ నేతలే తమప ప్రచారం చేస్తున్నారనే అభియోగం, వారంతా సహజంగానే స్థానికుడైనప్పటికి పెడన నియోజకవర్గానికి చెందిన మంత్రి జోగి రమేష్‌కు అనుకూల రీతిలో ఉంటున్నారు. స్థానికంగా జరిగే కార్యక్రమాల్లో ప్లెక్సీలు, ఇతర ప్రచారంశాల్లో జోగి రమైష్‌ను హైలెట్ చేస్తున్నారు.వసంతతో సంబంధంలేకుండానే కొందరు స్థానిక సంస్థ నాయకులు ప్రభుత్వ కార్యక్రమాలు చేస్తున్నారు. ఈ పరిస్థితులపై ≫2

కేన్సర్ నుంచి కోలుకున్న అమెరికా అధ్యక్షుడు బైడెన్ 9లో



శనివారం గ్లోబల్ సమ్మిట్‌లో సిఎం జగన్‌తో కలిసి పాల్గొన్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

# రూ. 75 కోట్లు

>> జరుగుతున్నాయి. అందరూ ఆశీస్సులు మద్దతు ఇచ్చి గెలిపించాలి బాల్యం నుంచీ జన జీవితంలో వున్న వ్యక్తి మాధవ్ ఆయన తండ్రి చలపతిరావు దేశభక్తికి నిజాయితీకి, సేవా అంకిత భావాలకు ప్రతీక అని ఆయన ఆడుగుజాడల్లో నడుస్తున్నారు ఇక్కడ ఏ సమస్య వచ్చినా మాధవ్ ముందుకు వచ్చి పరిష్కారానికి కృషి చేస్తారు. కేంద్ర రాష్ట్రప్రభుత్వాలతో పరిచయాలు పలుకుబడి ఉన్న వారు అని అన్నారు. ఏపీలో కుటుంబ రాజకీయాలు ప్రజలకు నష్టం చేస్తున్నాయి. రాజకీయాల్లో నాయకులు అభివృద్ధి సంక్షేమ లక్ష్యంగా సాగాలికానీ కక్ష సాధింపులు ప్రతీకారాలతో పొద్దు పుచ్చరాదు అని హితవు పలికారు. ఈ ప్రాంతంలో నేడు ఏ సమస్య వచ్చినా అందుబాటులో ఉంటాం అని హామీ ఇచ్చారు కేంద్రం ఇచ్చే ప్రాజెక్టులు, సంస్థలూ ఉత్తరాంధ్రకు వచ్చేలా మాధవ్ సమన్వయంగా చేస్తారు. సబ్‌కా సాథ్ సబ్‌కా వికాష్ నినాదానికి కేంద్ర కట్టుబడవి ఉంది పర్యాటకశాఖ నుంచి ఈ ప్రాంతానికి భారీ పథకాలు ఇస్తాం అని అన్నారు. రానున్న ఎన్నికలలో పోటీ చేస్తున్న నాకు వివిధ వర్గాల మద్దతు ఇస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఉత్తరాంధ్రకు కేంద్రం ఎన్నో ప్రాజెక్టులు వచ్చాయి. అన్ని రంగాలలో అభివృద్ధి సాగుతోంది అనేక విద్యాసంస్థలు ప్రారంభమయ్యాయి. వాటికి భవనాలు నిర్మాణం సాగుతోంది. విప్లవ వీరుడు అల్లూరి పేరిట జిల్లా పెట్టుకున్నాం, భీమవరంలో విగ్రహావిష్కరణకు ప్రధాని మోడీ వచ్చారు. కేంద్రం సమన్వయంతో మరింత అభివృద్ధి సాధించడానికి మరోసార ఎన్నుకోవాలని కోరారు. కార్యదర్శి సత్యకుమార్ మోదీజీ పాలనలో దేశం అభివృద్ధి ప్రధాన దూసుకుపోతోంది మౌలిక వసతుల కల్పన నుంచి సుస్థిరాభివృద్ధికి అవసరమైన రెన్యూవబుల్ ఎనర్జీ వరకూ అన్ని రంగాల్లో పెద్దఎత్తున పెట్టుబడులు పెడుతున్నారు. ఉత్తరాంధ్ర వెనుకబాటు తనాన్ని దృష్టిలో ఉంచుకుని ఇక్కడ మరింత అభివృద్ధికి కృషి చేస్తున్నారు. గత ఆరేళ్ళలో మాధవ్ కేంద్ర సమన్వయంతో సేవలు అందించారన్నారు. ఆయన్ను మళ్లీ ఎన్నుకుని ఈ అభివృద్ధి నిరాటంకంగా కొనసాగేలా చూడాలి అని పిలుపు నిచ్చారు. విశాఖ పెట్టుబడుల సదస్సు విజయవంతం కావడం సంతోషదాయకం, కేంద్రం తీసుకుంటున్న విధాన నిర్ణయాలు పారి శ్రామికవేత్తలకు ఉత్తేజాన్నిస్తున్నాయి.

## విశాఖ సమ్మిట్‌లో
# పలు ఒప్పందాలు

**విశాఖపట్నం, మార్చి 4, ప్రభాతవార్త న్యూస్ నెట్‌వర్క్** : ఏపిలో పెట్టుబడుల ఆకర్షణ కోసం విశాఖ వేదికగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ 2023 విజయవంతం అయ్యింది. సదస్సులో రెండవ రోజైన శనివారం ప్రభుత్వంతో అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. పలు ప్రతిష్టాత్మక సంస్థలు దాదాపు 1.15 లక్షలకోట్ల రూపాయల విలువైన 248 ఒప్పందాలు చేసుకున్నాయి. వీటిలో రియలన్స్ కంపెనీ 50 వేలకోట్ల రూపాయల పెట్టుబడితో అగ్రగామిగా ఉంది. శుక్రవారం కూడా పెద్ద సంఖ్యలో సంస్థలు ఒప్పందాలు కుదుర్చుకున్న విషయం తెలిసిందే.

రియలన్స్-50 వేల కోట్లు, హెచ్‌పిసిఎల్ ఎనర్జీ- 14,320 కోట్లు, టివిఎస్ ఐఎల్‌పి - 1,500 కోట్లు, ఎకో స్టీల్ - 894 కోట్లు, బ్లూస్టార్ - 890 కోట్లు, ఎస్2పి సోలార్ సిస్టమ్స్- 850 కోట్లు, గ్రీన్‌లామ్ సౌత్ లిమిటెడ్ - 800 కోట్లు, ఎక్స్‌ప్రెస్ వెల్ రిసోర్సెస్ - 800 కోట్లు, రామ్‌కో - 750 కోట్లు, క్రిబ్‌కో గ్రీన్ - 725 కోట్లు, ప్రకాశ్ ఫెరోస్ - 723 కోట్లు, ప్రతిష్ట బిజినెస్ - 700 కోట్లు, తాజ్ గ్రూప్ - 700 కోట్లు, కింబర్లీక్లార్క్ - 700 కోట్లు, అలీఎన్ టైర్స్ - 679 కోట్లు, దాల్మియా - 650 కోట్లు, ఆనావోలియో - 650 కోట్లు, డిఎక్స్ఎన్ - 600 కోట్లు, ఈ ప్యాక్ డ్యూరబుల్ - 550 కోట్లు, నాట్ సొల్యూషన్ - 500 కోట్లు, అకౌంటిఫై ఇంక్ - 488 కోట్లు, కాంటినెంటల్ ఫుడ్ - 400 కోట్లు, నార్త్ ఈస్ట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ - 400 కోట్లు, ఆటం స్టేట్ టెక్నాలజీస్ - 350 కోట్లు, క్లేరియన్ సర్వీసెస్ - 350 కోట్లు, ఛాంపియన్ లగ్జరీ రిసార్ట్స్ - 350, విఆర్ఎం గ్రూప్ - 342 కోట్లు, రివర్ బే గ్రూప్ - 300 కోట్లు, హావెల్స్ ఇండియా - 300కోట్లు, సూట్స్‌కేర్ ఇండియా - 300 కోట్లు, పోలో టవర్స్- 300 కోట్లు, ఇండియా అసెస్ట్ ఇన్‌సైట్స్ - 300 కోట్లు, స్పార్క్ - 300 కోట్లు, టెక్‌విజన్ సాఫ్ట్‌వేర్ - 300 కోట్లు, మిస్టిక్ పంప్స్ - 300 కోట్లు, నియోలింక్ గ్రూప్ - 300 కోట్లు, ఎండానా ఎనర్జీ - 285 కోట్లు, అబ్సింకా హోటల్స్ - 260 కోట్లు, సర్‌రే విలేజ్ రిసార్ట్స్ - 250 కోట్లు, హ్యాపీ వండర్ లాండ్ రిసార్ట్స్- 250 కోట్లు, ఛాంపియన్ యాచ్ క్లబ్ - 250 కోట్లు, టెక్నోజెన్ - 250 కోట్లు, పార్లె ఆగ్రో - 250 కోట్లు, ఎకో అజైల్ రిసార్ట్స్- 243 కోట్లు, ఎల్‌జి పాలిమర్స్ - 240 కోట్లు, హైథిపియన్ హ్యూయన్ - 230 కోట్లు, గోకుల్ ఆగ్రో - 230 కోట్లు, ఎస్‌పిఎస్ ఇన్‌ఫ్రా - 225 కోట్లు, డివివి బయో ఫ్యూయల్స్- 223 కోట్లు, దాల్వా కోట్ బయో ఫ్యూయల్స్ - 200 కోట్లు, ఆమ్ కన్‌స్ట్రక్షన్స్- 200 కోట్లు, క్యాపిటల్ బిజినెస్ పార్క్ - 184 కోట్లు, చాంయిన్ యాచ్ - 190 కోట్లు, ఎన్‌జిసీ ట్రాన్స్‌మిషన్ - 185 కోట్లు, ఎక్స్‌లెన్స్ ఫార్మా సైన్స్ - 181 కోట్లు, విన్‌విన్ స్పెషాలిటీ - 174 కోట్లు, ట్రాన్సెండ్ రియాలిటీ - 165 కోట్లు, ఛాంపియన్, ఇన్‌ఫ్రాటెక్ - 150 కోట్లు, స్విచ్‌గేర్ - 150 కోట్లు, అంబర్ ఎంటర్‌ప్రైజ్ - 150 కోట్లు, ది రిప్పుల్స్ - 150 కోట్లు.



శ్రీ రాఘవేంద్రస్వామి దర్శనార్థమై విచ్చేసిన హైకోర్టు జడ్జి వెంకటేశ్వర్‌రెడ్డి

## శ్రీ రాఘవేంద్రస్వామి సన్నిధిలో తెలంగాణ హైకోర్టు జడ్జి

**మంత్రాలయం,మార్చి 4,ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి దర్శనార్థమై తెలంగాణ హైకోర్టు జడ్జి వెంకటేశ్వర్‌రెడ్డి శనివారం మంత్రాలయం విచ్చేశారు. వీరికి శ్రీమఠం అధికారులు సాంప్రదాయ బద్ధంగా స్వాగతం పలికారు. శ్రీమఠం ఆనవాయితీ ప్రకారం ముందుగా గ్రామదేవత మంచాలమ్మను దర్శించుకొని మంగళ హారతులిచ్చారు. అనంతరం శ్రీ రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. శ్రీమఠం ప్రాకారంలో తిరుగుతూ మొక్కులు తీర్చుకున్నారు. వీరికి శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్ర తీర్థులు శ్రీ రాఘవేంద్రస్వామి మొమెంటో, పట్టు వస్త్రాలు, పరిమళ ప్రసాదం, ఫల, పుష్ప, మంత్రాక్షితలతో ఆశీర్వదించారు. వీరివెంట మేనేజర్ ఎస్‌కె శ్రీనివాసరావు, అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహమూర్తి, ఎస్ఐ వేణుగోపాల్‌రాజు తదితరులు ఉన్నారు.

# సమ్మిట్‌కు అద్భుత స్పందన



శనివారం రెండోరోజు సమ్మిట్‌కు హాజరైన పలువురు పారిశ్రామిక వేత్తలు

>> చెప్పారు. ఆటోమొబైల్, ఈవీ సెక్టార్, హెల్త్‌కేర్, మెడికల్ ఎక్విప్‌మెంట్, రెన్యువబుల్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియా, అగ్రి ప్రొసెసింగ్, టూరిజం తదితర రంగాలు ఈ సదస్సులో కీలకంగా ఉన్నాయని ఆయన వివరించారు. రాష్ట్రంతో సహకారం కోసం మరిన్ని అవకాశాలు అన్వేషించేందుకు యూఏఈ, నెదర్లాండ్స్, వియత్నాం, వెస్టన్ ఆస్ట్రేలియాలతో మరో నాలుగు సెషన్లుకూడా నిర్వహించినట్లు ఆయన చెప్పారు. ఒక జిల్లా - ఒక ఉత్పత్తి విధానం ఆధారంగా 137 స్టాల్స్‌ను ఎగ్జిబిషన్‌లో ఏర్పాటుచేసినట్లు ఆయన పేర్కొన్నారు. సదస్సు సందర్భంగా రెండు రోజుల పాటు మంత్రులు, విదేశీ ప్రతినిధులు, దౌత్య వేత్తలు, రాయబారులు, దేశీయ, అంతర్జాతీయ పారిశ్రామికవేత్తలతో ముఖాముఖి చర్చలు జరిపి రాష్ట్ర ఆర్థిక అభ్యున్నతికి బాటలు వేసినట్లు ఆయన వివరించారు.

13 లక్షల 41 కోట్ల రూపాయలతో 378 సంస్థలతో ఒప్పందాలు చేసుకోవడం ద్వారా సుమారు ఆరు లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చెప్పారు. ఎనర్జీ రంగంలోనే 8లక్షల 84వేల, 823 కోట్లకు సంబంధించి 40 అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు చెప్పారు. దీనివల్ల సుమారు రెండు లక్షల మందికి ఉద్యోగాలు లభిస్తాయని ఆయన వివరించారు. ఐటీ రంగంలోను, ఐటీఈ రంగానికి సంబంధించి 56 ఒప్పందాలు చేసుకున్నామని, వీటి విలువ సుమారు 26కోట్ల రూపాయలు ఉంటుందని ఆయన అన్నారు. ఈ రంగంలో ముప్పయ్ వేల మందికిపైగా ఉద్యోగాలు లభిస్తాయని ఆయన వివరించారు. గణనీయమైన పెట్టుబడులకు అవకాశాలు ఉన్న రంగాల్లో ఒకటి రెన్యువబుల్ ఎనర్జీని, పునరుత్పాదక ఇందన ఉత్పత్తి, పంప్డ్ స్టోరేజీ, గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తికి సంబంధించి వస్తున్న పెట్టుబడులు పునరుత్పాదక శక్తికి సంబంధించి క్లిష్టతలను పూర్తిగా తగ్గిసాయని ఆయన భరోసా వ్యక్తంచేశారు. ఈ సదస్సు వేదికగా శనివారం ఒక్కరోజే 3,841 కోట్ల రూపాయల విలువైన 14 యూనిట్లు ప్రారంభించినట్లు ఆయన చెప్పారు. దీనివల్ల 9,108 మందికి ఉద్యోగాలు వస్తున్నాయని, కింబర్లే క్లార్క్, బ్లూస్టార్, క్లైమాటిక్ లారస్ ల్యాబ్, హెవెల్స్ ఇండియా, శారదా మెటల్స్, అల్లాయిస్ తదితర కంపెనీలు ఈ పెట్టుబడులను పెట్టడానికి ముందుకు వచ్చాయని అన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులను సాకారం చేయడం, పెట్టుబడులు పెట్టేవారికి సహకారం అందించడంలో తమ ప్రభుత్వం ఆలోచన దృక్పదానికి ఈరోజు శ్రీకారం చుడుతున్న యూనిట్లు ప్రతిబింభంగా నిలుస్తాయన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

పెట్టుబడిదారులకు ఆహ్వానం పలకడమే కాదు వారికి మార్గ నిర్దేశం చేయడంలో మౌలిక సదుపాయాలను ఏర్పాటుచేసుకోవడంలో నైపుణ్యం ఉన్న మానవ వనరులను అందించే చక్కటి వాతావరణం ఇక్కడ లభిస్తుందని అన్నారు. వ్యాపారాల్లో ఉండే నష్టతరమైన క్లిష్టతను తగ్గించడంలోను, పెట్టుబడులు సమర్థవంతంగా అమలుచేయడంలో ఇది తోడ్పడుతుందని ఆయన వివరించారు. దీనివల్ల పారిశ్రామిక వేత్తలకే కాకుండా రాష్ట్రానికి కూడా ప్రయోజనకరంగా ఉంటుందని సిఎం అన్నారు.

# పట్టాభి విడుదల

>> కుటుంబ సభ్యులకు అండగానిలిచిన టిడిపి తదినేత చంద్రబాబు నాయుడుతోపాటు ఇతర నేతలకు దన్యవాదాలు తెలిపారు. గోరంట్ల బుచ్చియ్య చౌదరి మాట్లాడుతూ పట్టాభిని హత్య చేసేందుకు ప్రయత్నించారని అన్నారు. పట్టాభితో పాటు మరో పదకోండు మంది నేతలకు శుక్రవారం సాయంత్రం షరతులతో కూడిన బెయిలు మంజూరు చేసింది. గన్నవరం కేసులో గతనెల 22వ తేదీన రిమాండ్ విదించగా పోలీసులు రాజమహేంద్రవరం సెంట్రల్ జైలుకు పట్టాబితో పాటు మరో పదకోండు మందిని రాజమండ్రి తరలించగా నేడు వారికి షరతులతో కూడిన బైలు మంజూరు అయ్యింది.

# న్యాయ పోరాటం

>> మేము దాచుకున్న డబ్బులు కూడా దారిమళ్లించడంతో ఉద్యమానికి వెళుతున్నట్లు తెలిపారు. 11వ పిఆర్‌సి చర్చలో బకాయిలు వెంటనే చెల్లిస్తామని చెప్పి ఇప్పటికి అమలు కాలేదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తాము అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లో సిపిఎస్ రద్దు చేస్తామన్నారు. ఇప్పటికి ప్రభుత్వం ఆ విషయంలో మేనమేశాలు లెక్కిస్తుందన్నారు. ముందుగా ప్రకటించిన మేరకు ఉద్యమ కార్యాచరణ ఉంటుందని క్లారిటీ ఇచ్చారు. అప్పటికి దిగిరాకపోతే ఏప్రిల్ 5న మలిదశ ఉద్యమంపై ఆలోచిస్తామన్నారు.

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:04/03/23

DAY - SINGAM SERIES Dr No:176
1st Prize Rs.100000/- 924958
2nd Prize Rs.7000/- 95681
3rd Prize Rs.3500/-
29184 32106 32374 39156 41705
47727 54149 54823 63618 66483
4th Prize Rs.200/-
1283 1492 3094 3275 4068 4387 4413
4770 6517 9680
5th Prize Rs.100/-
1786 2456 2642 3905 4041 4355 4921
5571 6833 8835
6th Prize Rs.50/-
0030 1304 2606 4777 6774 8312 9330
0116 1322 2684 4788 6917 8467 9400
0208 1396 2817 4809 6919 8579 9437
0220 1399 2842 5208 6972 8597 9450
0225 1808 2918 5279 7089 8636 9599
0329 2108 3226 5513 7115 8648 9691
0344 2135 3241 5742 7148 8721 9735
0527 2178 3249 5976 7193 8745 9757
0586 2211 3310 6133 7215 8795 9943
0645 2400 3330 6141 7295 8806 9960
0782 2436 3339 6306 7315 8833
0907 2479 3636 6321 7783 8939
0969 2510 3785 6449 7917 8947
0978 2542 4349 6543 8192 8985
1220 2585 4642 6626 8304 9164

DAY - KUIL SERIES Dr No:176
1st Prize Rs.100000/- 344527
2nd Prize Rs.7000/- 66932
3rd Prize Rs.3500/-
01996 19602 20136 23069 50404
52422 62344 66086 84290 96434
4th Prize Rs.200/-
3518 4633 6646 6930 7648 8031 8653
8735 9382 9478
5th Prize Rs.100/-
0923 1457 1781 2842 2898 4379 4865
7190 7384 8054
6th Prize Rs.50/-
0016 1479 2624 3345 5062 6708 8618
0101 1581 2634 3368 5082 6861 8804
0223 1592 2835 3482 5160 7076 8896
0275 1602 2959 3591 5217 7233 9090
0306 1670 2990 3605 5249 7380 9114
0377 1740 3081 3877 5496 7383 9339
0408 1756 3089 3903 5537 7412 9406
0566 2029 3111 4107 5789 7443 9492
0642 2080 3124 4164 5791 7465 9507
1146 2254 3146 4328 5969 7647 9823
1217 2262 3160 4365 6230 7652
1218 2264 3208 4382 6239 7942
1224 2286 3217 4549 6265 8283
1337 2392 3292 4869 6462 8285
1468 2540 3304 4926 6705 8489

ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:04/03/23

DAY - ROSA SERIES Dr No:176
1st Prize Rs.100000/- 936172
2nd Prize Rs.7000/- 65921
3rd Prize Rs.3500/-
00617 03099 19775 37997 39962
40262 56399 58282 66632 77668
4th Prize Rs.200/-
0879 1770 1792 1856 2466 2708 3593
4734 5693 8953
5th Prize Rs.100/-
0138 1566 1936 2925 2973 3477 6703
7057 8455 9440
6th Prize Rs.50/-
0235 2509 3522 5338 6486 7737 9153
0257 2550 3582 5351 6510 7858 9233
0560 2583 3584 5386 6605 7879 9275
0593 2637 3847 5409 6606 8064 9359
0857 2717 3908 5412 6756 8188 9402
0997 2736 4204 5637 6891 8207 9524
1076 2740 4421 5735 6974 8245 9745
1173 2755 4434 5790 7179 8287 9790
1201 2813 4809 5792 7329 8313 9816
1290 2922 4882 5968 7366 8661 9916
2162 3126 4892 6068 7412 8805
2268 3200 4932 6157 7430 8841
2356 3205 5019 6239 7587 8904
2374 3283 5313 6323 7652 8943
2461 3357 5315 6354 7677 9023

DAY - DEAR SERIES Dr No:176
1st Prize Rs.100000/- 152835
2nd Prize Rs.7000/- 92317
3rd Prize Rs.3500/-
02898 10687 13655 26046 27685
32122 35939 45437 60386 80929
4th Prize Rs.200/-
0744 0812 1718 4345 4842 5337 5551
7164 7574 7955
5th Prize Rs.100/-
2700 3576 3955 4018 4511 8395 9580
9639 9762 9849
6th Prize Rs.50/-
0251 1835 3971 5412 6739 8123 9163
0382 1886 3979 5674 6887 8158 9182
0665 1954 3992 5683 6969 8189 9414
0675 2037 4002 5751 6993 8232 9435
0693 2580 4032 5828 7007 8450 9509
0811 2585 4264 5916 7060 8459 9571
0863 2689 4399 5955 7212 8485 9631
0963 3212 4413 6327 7241 8491 9859
1116 3265 4820 6334 7453 8626 9892
1169 3290 4880 6476 7527 8723 9971
1318 3295 4974 6505 7702 8929
1377 3542 5155 6511 7969 9087
1378 3668 5190 6530 7974 9102
1532 3778 5220 6606 7975 9152
1643 3831 5283 6668 8032 9155

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:04/03/23

DAY - THANGAM SERIES Dr No:176
1st Prize Rs.100000/- 432689
2nd Prize Rs.7000/- 78206
3rd Prize Rs.3500/-
08202 18371 20156 45632 47200
57703 65093 85421 91338 93941
4th Prize Rs.200/-
1126 2755 3061 3416 3443 4451 6692
7298 7676 8120
5th Prize Rs.100/-
0106 0404 2223 2360 3400 3561 3685
4757 4913 8217
6th Prize Rs.50/-
0080 0999 3040 5148 6363 7603 9090
0104 1103 3159 5179 6364 7714 9099
0110 1275 3362 5243 6403 7886 9185
0433 1465 3444 5413 6533 7887 9381
0434 1712 3576 5495 6542 8106 9466
0501 1846 3583 5518 6628 8140 9686
0563 2048 3642 5525 6672 8207 9741
0645 2487 3650 5555 6838 8208 9803
0660 2609 3746 5573 7010 8290 9977
0691 2649 3841 5630 7023 8369 9985
0783 2659 4037 5790 7084 8415
0806 2788 4202 5871 7118 8447
0863 2886 4231 5885 7159 8753
0898 2969 4308 6087 7270 8905
0916 3027 4372 6314 7593 8931

DAY - VAIRAM SERIES Dr No:35
1st Prize Rs.50000/- 558241
2nd Prize Rs.7000/- 42406
3rd Prize Rs.3500/-
03061 36555 39033 45946 55911
64000 67423 92220 93197 98294
4th Prize Rs.200/-
0868 2337 3045 5572 6455 7081 8573
9560 9779 9936
5th Prize Rs.100/-
0479 3790 5485 5894 6289 7407 7830
7955 8190 8580
6th Prize Rs.50/-
0096 1415 2880 4173 5330 6811 8826
0210 1470 2923 4331 5486 6886 9109
0525 1569 2926 4352 5808 7127 9150
0644 1602 3239 4409 5847 7190 9260
0674 1695 3245 4447 5936 7408 9576
0775 1842 3247 4492 5967 7450 9594
0860 2169 3256 4520 6157 7480 9856
0967 2332 3301 4550 6180 7640 9860
1071 2543 3601 4674 6276 7785 9952
1109 2550 3641 4754 6316 7814 9975
1184 2617 3710 4805 6494 7972
1262 2653 3805 5106 6499 8129
1282 2699 3886 5133 6530 8268
1291 2727 3898 5217 6722 8332
1370 2804 3920 5240 6744 8648

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:04/03/23

DAY - NALLANERAM SERIES Dr No:176
1st Prize Rs.50000/- 762737
2nd Prize Rs.7000/- 64859
3rd Prize Rs.3500/-
02140 21132 28165 41867 45475
46944 76773 79610 86118 89872
4th Prize Rs.200/-
2594 2840 4242 4922 6157 6651 7073
7422 7825 8862
5th Prize Rs.100/-
0631 2011 2436 3267 5639 7803 7805
8877 9013 9337
6th Prize Rs.50/-
0162 1675 3415 4503 5721 7357 8949
0229 1816 3563 4552 5739 7406 8986
0309 1968 3584 4600 5782 7492 9009
0368 2164 3634 4624 5936 7651 9116
0442 2451 3681 4633 5943 7675 9156
0684 2492 3725 4677 6012 7718 9244
0783 2504 3737 4766 6132 7974 9544
0786 2577 3806 4861 6279 8143 9557
1178 2598 3933 4868 6342 8188 9757
1188 2637 4055 4887 6371 8242 9784
1282 2650 4060 4924 6712 8259
1315 2684 4070 5103 6904 8274
1390 2721 4314 5407 6922 8348
1478 3062 4364 5514 7221 8736
1595 3192 4401 5571 7251 8853

DAY - MANI SERIES Dr No:35
1st Prize Rs.50000/- 497891
2nd Prize Rs.7000/- 81513
3rd Prize Rs.3500/-
10607 16022 17754 21998 22392
25866 45320 49099 51421 87616
4th Prize Rs.200/-
0759 1371 1488 3320 6235 7802 8632
8741 9531 9962
5th Prize Rs.100/-
4395 4681 5020 5463 6956 7035 7106
8072 8364 8509
6th Prize Rs.50/-
0191 2350 4118 5454 6507 7445 9493
0203 2398 4303 5459 6579 7829 9526
0318 2406 4345 5467 6691 7865 9529
0409 2588 4383 5743 6705 7969 9535
0502 2598 4467 5763 6786 8294 9649
0576 2624 4813 5838 6791 8342 9709
0582 3008 4825 5918 7047 8372 9777
0692 3020 4857 5970 7051 8406 9823
1024 3169 4865 6049 7104 8420 9837
1039 3316 5025 6098 7221 8427 9844
1105 3662 5120 6108 7235 8555
1423 3694 5270 6138 7246 8863
2130 3710 5285 6223 7313 9150
2218 3896 5316 6327 7357 9160
2239 4071 5338 6402 7369 9474

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:04/03/23

DAY - KUMARAN SERIES Dr No:176
1st Prize Rs.50000/- 925923
2nd Prize Rs.7000/- 37122
3rd Prize Rs.3500/-
18436 32288 39090 48891 52218
54535 73166 73263 85762 96763
4th Prize Rs.200/-
1168 3479 4146 5130 6074 6258 7565
9340 9422 9452
5th Prize Rs.100/-
0024 0485 0548 1674 2230 4506 5844
6606 7441 7930
6th Prize Rs.50/-
0153 1561 3150 4907 6264 7289 9057
0239 1598 3172 5032 6300 7342 9249
0329 1913 3234 5091 6385 7546 9302
0345 1927 3557 5105 6386 7663 9399
0379 1948 3754 5134 6395 7720 9489
0621 2023 3958 5195 6546 8010 9550
0640 2181 4076 5314 6612 8106 9615
0694 2287 4115 5351 6673 8297 9664
0811 2432 4224 5377 6764 8398 9909
0912 2497 4357 5454 6799 8478 9943
1121 2522 4385 5497 6848 8587
1222 2916 4426 5743 6852 8661
1250 2955 4520 5840 7095 8743
1403 3035 4802 6071 7136 8880
1556 3051 4875 6084 7263 8910

DAY - VISHNU SERIES Dr No:176
1st Prize Rs.50000/- 234437
2nd Prize Rs.7000/- 72740
3rd Prize Rs.3500/-
12021 20277 21670 36893 43118
50200 53081 68346 73150 95617
4th Prize Rs.200/-
0668 0695 0990 1092 1719 2176 4001
5532 8666 9014
5th Prize Rs.100/-
1420 3231 3465 3639 4692 5356 6181
6451 8196 9058
6th Prize Rs.50/-
0228 1841 3203 4528 5527 7100 8800
0300 1854 3223 4643 5547 7204 9026
0338 1936 3426 4742 5568 7264 9229
0382 2164 3474 4786 5690 7400 9315
0450 2520 3590 4805 5822 7652 9458
0499 2783 3629 4815 5888 7685 9516
0515 2890 3757 4826 5968 7917 9811
0591 2999 3892 4866 6097 7955 9854
0748 3014 3968 4887 6351 8134 9857
0954 3042 4076 4944 6633 8201 9983
1173 3045 4085 5182 6824 8360
1189 3105 4127 5279 6832 8488
1589 3134 4141 5317 6909 8525
1666 3144 4213 5405 6958 8679
1671 3156 4512 5453 7058 8762

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:04/03/23

SWARNALAXMI SERIES Dr No:176
1st Prize Rs.50000/- 351328
2nd Prize Rs.7000/- 62407
3rd Prize Rs.3500/-
16544 27112 38245 38730 49646
51444 62993 73188 84329 95325
4th Prize Rs.200/-
0141 0324 1464 2962 3588 5343 7479
7889 8320 8732
5th Prize Rs.100/-
0161 2336 3070 3577 4424 4999 5368
7219 9022 9957
6th Prize Rs.50/-
0228 1407 3005 4305 6628 7816 9256
0246 1620 3023 4415 6842 7831 9257
0279 1824 3190 4449 6858 7924 9394
0386 1840 3226 4797 6863 8117 9737
0423 1890 3314 4927 6875 8337 9869
0561 2087 3321 5210 6885 8459 9873
0667 2246 3322 5234 7304 8794 9893
0979 2373 3371 5347 7357 8861 9977
1100 2471 3430 5696 7358 8862 9991
1154 2529 3458 5771 7365 8918 9997
1242 2683 3459 6053 7382 8964
1357 2744 3904 6090 7591 9033
1365 2867 3918 6092 7674 9135
1374 2869 4083 6515 7750 9180
1391 2984 4221 6518 7754 9250

DAY - LION SERIES Dr No:35
1st Prize Rs.50000/- 859915
2nd Prize Rs.7000/- 94851
3rd Prize Rs.3500/-
15240 15861 26293 26965 37321
37868 48579 59277 61165 83378
4th Prize Rs.200/-
2677 2681 3349 4540 4902 5774 6276
7032 7595 8345
5th Prize Rs.100/-
0002 2998 3485 4531 4762 4961 5725
6145 7337 9546
6th Prize Rs.50/-
0078 2237 3490 4503 5883 7403 8496
0304 2314 3506 4630 5890 7405 8588
0324 2482 3511 4693 5910 7458 8680
0368 2494 3515 4771 6023 7657 8857
0481 2531 3533 4806 6083 7717 9015
0671 2547 3658 4821 6098 7795 9236
0970 2699 3671 4826 6220 7970 9279
1078 2749 3733 4994 6446 7971 9452
1129 2812 3799 5112 6520 8093 9456
1146 2888 3859 5219 6583 8132 9484
1414 2926 4035 5298 6619 8295
1720 2984 4153 5353 6906 8331
1874 3074 4168 5385 7079 8363
2169 3234 4304 5574 7294 8430
2177 3433 4379 5869 7381 8470

# వసంత, జోగి మధ్య కొత్త చిచ్చు!

>> కినుక వహించిన వసంత కృష్ణప్రసాద్ ప్రత్యక్షంగాను,పరోక్షంగాను తన ప్రత్యర్ధి వర్గాలపై ఆరోపణలకు దిగారు. ఆయన గడప.గడపకు కార్యక్రమాన్ని సైతం పక్కన పెట్టి స్థానికంగా అభివృద్ధి కార్యక్రమాలను పక్కనపెట్టి హైదారాబాద్‌కు,నందిగామకు పరిమితమయ్యారు.ఈ పరిణామాల నడుమ జోగి,వసంత వర్గాల నడుమ పలు ఆరోపణలు, ప్రత్యారోపణలు జరిగాయి.ఈ దశలో వసంత కృష్ణప్రసాద్‌ను ముఖ్యమంత్రి జగన్ పిలిపించి మాట్లాడారు.తాను సిఎం జగన్‌కు విదేయుడినని ఆయన మాటలు,ఇచ్చిన వాగ్దానం మేరకు తన పని చేసుకుని పోతానని వెల్లడించారు. గడప,గడపకు కార్యక్రమాన్ని ఆయన నిర్వహిస్తున్నారు.ఈ క్రమంలో తనకు జోగి వర్గ్గయులు ఇబ్బందులకు కలిగిస్తున్నారనే అసంతృప్తి ఆయన వ్యక్తం చేస్తూ వచ్చారు.ఈ ఆరోపణలపై జోగి రమేష్ నేరుగా స్పందించకున్నా ఆయన వర్గీయులు మాత్రం మాటకు ప్రతి మాట మాట్లాడుతున్నారు.ఈ క్రమంలో గడప.గడపకు కార్యక్రమంలో వసంత కృష్ణ ప్రసాద్ అమరావతి రాజధానిగానే ఉండాలనే డిమాండ్‌పై తనకు వ్యక్తిగతంగా వ్యతిరేకత లేదన్నారు.అయితే పార్టీ నిర్ణయాన్ని అనుసరించి తాను నడుచుకుంటానని స్పష్టం చేసారు.తనకు రాజకీయ భవిష్యత్తును ఇచ్చింది వైఎస్ రాజశేఖరరెడ్డి అని,తనపై మైలవరంలో టిక్కెట్టు ఇచ్చింది జగన్ అని వసంత తెలిపారు.తాను ఈ విషయంలో ఆ కుటుంబానికి రుణపడి ఉంటానన్నారు.ఎట్టి పరిస్దితుల్లో వైకాంగ్రెస్‌లో ఉంటానన్నారు. టిడిపిలోకి ఒక సారి వెళ్లి తప్పు చేసానని,మళ్లీ ఆ దిశలో ఆలోచన లేదన్నారు.పార్టీలో అంతర్గత సమస్యలు సిఎం జగనే పరిష్కరిస్తారన్నారు. ఈ నేపథ్యంలో వసంతకు.జోగి వర్గీయులకు సామాజిక మాధ్యమాల పరంగా మళ్లీ ప్రచ్ఛన్న యుద్ధం జరుగుతుంది.

# సహకార వ్యవస్థ పటిష్టం

>>ప్రయోజనం జరుగుతుందన్నారు.ఈ కేంద్రాలతో సహకార వాణిజ్యం,అనుసంధానం కావాలన్నారు. అవినీతికి,సిఫార్సులకు ఆస్కారం లేకుండా కేంద్ర సహకార బ్యాంకుల కార్యకలపాలు జరగాలన్నారు.ఈ బ్యాంకులు నిబంధనలు పాటిస్తున్నారా?,లేదా? అన్నది చాలా ముఖ్యమన్నారు. పాలనలో సమర్ధతతో పాటుగా.అవినీతి లేకుండా ఉంటేనే,నాణ్యమైన సేవలు అందాలని పునరుద్ఘాటించారు.అలా చేయడం వలన రైతులకు,ఖాతాదారులకు మంచి జరుగుతుందన్నారు.వారికి సహకార బ్యాంకింగ్‌పై నమ్మకం పెరుగుతుందన్నారు.గత ప్రభుత్వాలు సహకార బ్యాంకింగ్ వ్యవస్థను నిర్వీర్యం చేసారన్నారు.మన ప్రభుత్వం ఆ పరిస్థితుల్లో మార్పులు తీసుకుని వచ్చిందన్నారు.పీఏసీఎస్‌లను మ్యాపింగ్ చేసి ఆ పపరిధిలోకి వచ్చే రైతు భరోసా కేంద్రాలను నిర్ణయించాలన్నారు.రైతు భరోసా కేంద్రాల్లో బ్యాంకింగ్ కార్యకలాపాలను ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలతో నిర్వహించాలన్నారు.

సమగ్రమైన బ్యాంకు సేవల కోసం ఆప్కాబ్, డిసిసిబిలనుంచి పీఏసీఎస్‌ల వరకు కంప్యూటీకరణ చేయాలన్నారు. మల్టీ పర్పస్ కేంద్రాల్లో నిర్దేశిత సేవల కోసం రూ.12వేలకోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు.సహకార రంగం పునర్ వ్యవస్థీకరణపైన,పాలవెల్లువ,రైతుభరోసా కేంద్రాల పరిధిలో మల్టీపర్పస్ కేంద్రాలపై సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులకు కీలక ఆదేశాలు ఇచ్చారు. నిర్వీర్యదశలో కడప, కర్నూలు,అనంతపురం, ఏలూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకుల వ్యవహారంలో గతంలో లైసెన్స్‌లు కుడా రద్దయ్యే అవకాశం ఉందని అధికారులు ఇచ్చిన సమాచారాన్ని అనుగుణంగా వాటి పూర్వ అభివృద్ధి జరుగుతున్న కృషిని గురించి సీఎం జగన్ అధికారులను ఆరా తీసారు.గతంలో సహకార వ్యవస్థపై సీఎం జగన్ సంబంధిత అధికారులతో నిర్వహించిన సమావేశంలో 45శాతం పీఏసీఎస్‌లు పూర్తిగా నష్టాల్లో ఉన్నాయని సీఎం జగన్‌కు వారు వివరించారు..49శాతం మండలాలకు డిసిసిబి బ్రాంచ్ నెట్‌వర్క్ అనుసంధానం లేకుండా పోయిందని స్పష్టం చేసారు.తక్కువగా రుణాలు ఇవ్వడంతో పాటు మోసాలు అధికంగా జరుగుతున్నాయని అధికారులు సీఎం జగన్‌కు ఆ సందర్భంగా వివరించారు.సహకార బ్యాంకులు కేవలం పంట రుణాలకే వెల్లడవుతున్నట్లు చెప్పారు.సాంకేతిక పరిజ్ఞానాన్ని సైతం వినియోగించుకోవడం లేదని స్పష్టం చేసారు.ఈ దశలో సీఎం జగన్మోహనరెడ్డి జోక్యం చేసుకుని గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో అత్యంత కీలకమైన సహకార రంగ వ్యవస్థ ఇంత దారుణమైన స్దితిలో ఉండటం సరికాదన్నారు,.ఈ వ్యవస్థను పరిపుష్టం చేసి,సహకార వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకుని వచ్చే దిశలో ప్రభుత్వం అడుగులు వేసో_ందన్నారు.ఇందుకు వీలుగా పీఏసీఎస్‌ల్లో క్రెడిట్ సేవలతో పాటుగా నాన్ క్రెడిట్ సేవలుకుడా విస్తరించాలన్నారు. పీఏసీఎస్ నెట్ వర్కును మరింతగా విస్తరించాలన్నారు. ఇందుకు అనుగుణంగా మార్గాన్వేషణ జరగాల్సివుందన్నారు.ఆప్కాబ్, జిల్లా కేంద్ర సహకార బ్యాంకుల బోర్డుల్లో నిపుణులైన వారిని నియమించాలన్నారు. ఇందుకు అనుగుణంగా ప్రతిపాదనలు చేయాలన్నారు.

## వారం - వర్జ్యం

**5-3-2023 ఆదివారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం
ఫాల్గుణ మాసం, శుక్ల పక్షం, కార్తి శతభిషం
త్రయోదశి మ.01-55; ఆశ్లేష రా.09-29
వర్జ్యం ఉ.09-03 ల 10-49
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** ఆర్థిక ఇబ్బందులుంటాయి. రుణాలు చేయాల్సి వస్తుంది.

**వృషభం:** వృత్తి రంగాల్లో వున్నవారికి ఖర్చులుంటాయి.

**మిథునం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. ధన లాభ సూచన.

**కర్కాటకం:** దేశాంతర ప్రయాణ సూచన. బంధువులను కలుస్తారు.

**సింహం:** మానసిక భయం ఉంటుంది. ఆరోగ్య సలహాలు పాటించండి.

**కన్య:** గృహ లాభం. ఆర్థికంగా బాగుంటుంది.

**తుల:** ప్రతికూలతలుంటాయి. సామాన్య ధన లాభం. కుటుంబ సౌఖ్యం.

**వృశ్చికం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. ఆరోగ్య సమస్యలుంటాయి.

**ధనుస్సు:** స్త్రీల వల్ల సమస్యలు వచ్చే ఆస్కారం. చోర భోయం పొంచి వుంది.

**మకరం:** భాగస్వామ్య వ్యాపారులకు సమస్యలుంటాయి.

**కుంభం:** ప్రశాంతంగా గడుస్తుంది. వ్యాపారులకు లాభదాయకం.

**మీనం:** ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది. అనుకున్న పనులు పూర్తవుతాయి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# తిరుమలలో ఆర్టీసీకి బస్టాండు సమస్య!

## రాంభగీచా బస్టాండుకు బయటే ఆగిపోతున్న బస్సులు



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** తిరుమల-తిరుపతి మధ్య డీజిల్‌తో నడిచే బస్సులు 352వరకు, గత ఏడునెలల క్రిందట నుంచి విద్యుత్‌తో నడిచే బస్సులు 50వరకు చేరినా ప్రస్తుతం 40వరకు ప్రతిరోజూ రాకపోకలు సాగిస్తున్నాయి. రోజుకు లక్షమంది వరకు భక్తులు తిరుమలకు వస్తుంటే ఇందులో అత్యధిక శాతం 60వేలమంది వరకు యాత్రికులు, టిటిడి ఉద్యోగులు, స్థానికులు ఆర్టీసి బస్సుల్లోనే ప్రయాణిస్తున్నట్లు ఆర్టీసి వర్గాల అంచనా. ఈ నేపథ్యంలో గత ఏడాది మార్చి నెలనుంచి తిరుమలకు దేశం నలుమూలల నుంచి శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం వస్తున్న భక్తుల రద్దీ విపరీతంగా పెరిగిపోతుండటం... అందుకు అనుగుణంగా కీలక రవాణాసౌకర్యం కల్పిస్తున్న ఆర్టీసి బస్సుల సంఖ్య ఎక్కువవడంతో తిరుమలలో బస్సులకు బస్టాండు సమస్య ఎదురవుతోంది. ప్రతి నిమిషానికి ఒ బస్సు కొండపైకి వస్తుండటంతో భక్తులను బస్టాండుకు చేర్చడంలో కొన్ని సందర్భాల్లో వంద,రెండవందల అడుగుల దూరంలోనే బస్సులు ఆగిపోతున్నాయి. భక్తుల సంఖ్య అనూహ్యంగా పెరగడంతో తిరుమలలో యాత్రికుల సౌలభ్యంకోసం అంజనాద్రి నగర్ ప్రాంతంలో ప్రధాన బాలాజీబస్టాండు ,అదనంగా వెంకన్న ఆలయానికి సమీపంలో రాంభగీచా బస్టాండు ఉన్నాయి. తిరుమల డిపోతోబాటు చిత్తూరు జిల్లాలోని పుత్తూరు, పుంగనూరు, చిత్తూరు, మదనపల్లి, కుప్పం, శ్రీకాళహస్తి, సత్యవేడు డిపోలకు చెందిన బస్సులు తిరుమల ప్రధాన బాలాజీబస్టాండుకు చేరుతున్నాయి. ఈ బస్టాండు కొన్ని దశాబ్దాల క్రిందట అప్పటి భక్తుల రద్దీకి తగ్గట్లు నిర్మించారు.

ఇక్కడ దిగిన భక్తులు తమకు గదుల కేటాయింపుకు సిఆర్ఓ వద్దకు కాలినడకన వెళుతుంటారు. మరీ సిఫార్సు లేఖలతో వస్తున్నభక్తులు పద్మావతి విచారణ కార్యాలయం వద్దకు కిలోమీటరుదూరం వరకు నడిచి వెళ్లడమో, ట్యాక్సీలపై ఆధారపడాల్సి వస్తోంది. మిగిలిన తిరుపతి డిపోతోబాటు అలిపిరి, మంగళం డిపోలకు చెందిన ఆర్టీసిబస్సులు, ఎలక్ట్రిక్ బస్సులు గోవిందుని ఆలయానికి సమీపంలోని రాంభగీచా బస్టాండు వరకు వస్తుంటాయి. దీంతో ఆర్టీసి బస్టాండు,రైల్వేస్టేషన్,అలిపిరి వద్ద నుంచి భక్తులు ఈబస్సుల్లో ప్రయాణిస్తున్నారు. మొత్తం మీద రోజువారీగా 50వేలమంది వరకు భక్తులు ఆర్టీసి బస్సుల్లోనే ప్రయాణం చేస్తున్నారనేది సమాచారం.

**పెరిగిన బస్సులతో ఇరుకుగా రాంభగీచా బస్టాండు:** తిరుమలలో దాదాపు మూడు దశాబ్దాల క్రిందట భక్తుల సౌకర్యార్థం ఏర్పాటైన ఆలయానికి సమీపంలోని రాంభగీచా బస్టాండు నేడు పెరిగిన బస్సుల సంఖ్యతో ఇరుకుగా తయారైంది. దీనికి తగ్గట్లు ఎలక్ట్రిక్ బస్సులు 40వరకు చేరడంతో ఈ బస్సులు ఐదారు కొండపైకి బస్టాండుకు వస్తేనే సగం స్థలం ఆక్రమించేస్తున్నాయి. ఈ బస్సులకు పక్కన డీజిల్ బస్సులు కదలడం కష్టంగా మారింది.

ఇక పదివరకు ఎలక్ట్రిక్ బస్సులు బస్టాండుకు చేరితే.డీజిల్‌తో నడిచే బస్సులు మరో పదిఆగితే స్థలం సరిపోక ఇరుకుగా మారుతోంది. దీంతో ఈ బస్సులు భక్తులతో నిండిన తరువాతే తిరుపతికి కదులుతాయి. లేకుంటే తిరుపతి నుంచి కొండకు చేరిన ఈ బస్సులన్నీ కౌస్తుభం దాటిన తరువాత స్కాట్‌గైడ్స్ నిలయం వరకే రోడ్డుపై ఆపివేయాల్సి వస్తోంది. తిరుమలలో ప్రతి స్థలం,అడుగు కూడా టిటిడికి చెందినదే.

ఇప్పుడు రాంభగీచా బస్టాండు విస్తరణ చేయాలన్నా టిటిడి అధికారుల అనుమతి, దయాదాక్షిణ్యాలపై ఆధారపడిన విషయం. ఈ బస్టాండును మరో చోటుకు మార్పుచేయాలన్నా భక్తులకు అనుకూలంగా, ఆలయం వెలుపలకు వచ్చిన భక్తులు సులభంగా తిరుపతికి దిగేలా పిఎసి 3బస్టాండు ఉంది. అయితే ప్రస్తుతం భక్తుల అవసరాలను పరిగణనలోకి తీసుకుని ఈ బస్టాండును విస్తరించ డానికే ఆర్టీసి అధికారులు చొరవతీసుకోవాల్సి ఉందని భక్తులు కోరుతున్నారు.



## విశాఖ శారదాపీఠానికి లక్షచండీయాగం నిర్వహణ

### శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి

**తిరుమల, మార్చి 4ప్రభాతవార్తప్రతినిధి:** హరియాణా కురుక్షేత్ర మహాక్షేత్రంలో 16రోజుల పాటు లక్షచండీయాగం చక్కగా నిర్వహించామని, యావత్తు భారతదేశంలో ఇప్పటివరకు ఏ పీఠానికి దక్కని మహా అవకాశం విశాఖ శారదాపీఠానికి లభించిందని పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి స్వామి తెలిపారు. అద్భుతమైన లక్షచండీ యాగం పూర్తిచేసుకుని రుషికేశ్,గంగ దర్శనం తరువాత తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి రావడం జరిగిందన్నారు. విశాఖ శారదాపీఠం రాజశ్యామల అమ్మవారి శక్తి,శ్రీవేంకటేశ్వరస్వామి కృపతో లక్షచండీయాగం నిర్వహించే భాగ్యం కలిగిందని కృతజ్ఞతాపూర్వకంగా దర్శనంచేసుకున్నామన్నారు. టిటిడి అధికారులు చక్కటి దర్శన ఏర్పాట్లు చేశారని కొనియాడారు. శనివారం ఉదయం విశాఖ శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి స్వామి, ఉత్తరాధికారి స్వాత్మానందేంద్రస్వామి తిరుమలకు చేరుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనం సమయంలో ఆలయం వద్దకు రాగానే టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ అర్చకులు మర్యాద పూర్వకంగా స్వాగతం పలికారు. స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ డిప్యూటీ ఇఒ రమేష్‌బాబు, విజిఒ బాలిరెడ్డి, పేష్కార్ శ్రీహరి పాల్గొన్నారు.



## శ్రీవారి ఆశీస్సులతో ప్రజలు సంతోషంగా ఉండాలి

### - గజల్ శ్రీనివాస్

**తిరుమల,మార్చి 4ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలు సంతోషంగా ఉండాలని ప్రార్థించినట్లు గాయకుడు గజల్ శ్రీనివాస్ తెలిపారు. శనివారం ఉదయం ఆయన తిరుమలకు చేరుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనం సమయంలో వెంకన్నను దర్శించుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# కొండపల్లి శాంతినగర్‌లో రేవ్‌పార్టీ

## పోలీసుల డాడిలో పట్టుబడిన 10మంది యువకులు,ముగ్గురు యువతులు, కెజి గంజాయి స్వాధీనం

**విజయవాడ,మార్చి4,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్టీఆర్ విజయవాడ జిల్లాలోని కొండపల్లి శాంతినగర్‌లో రేవ్‌పార్టీని కొంతమంది విద్యార్థులు నిర్వహించారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఆ పార్టీపై దాడి చేసి 10మంది యువకులు,ముగ్గురు యువతులను అదవులోకి తీసుకున్నారు.వారి నుంచి సుమారు ఒక కేజీ గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.ఈ దాడిలో పట్టుబడిన విద్యా ర్థులంతా 17-18 ఏళ్లలోపు వారే. ఈ విద్యార్థులంతా ఇంటర్ చదువుతున్నట్లు సమాచారం.పట్టణానికి చెందిన ఇక ఇంటర్ విద్యార్థి సందీప్ పుట్టిన రోజు సందర్భంగా శుక్రవారం రాత్రి సహచర విద్యార్థులకు రేవ్ పార్టీ ఇస్తానని తెలిపాడు. పార్టీని శాంతినగర్‌లో ఏర్పాటు చేసారు.ఆ పార్టీ గందరగోళం, చిందులాటలు లాంటివి చోటు చేసుకోవడంతో సమీప ప్రజలు గత అర్ధరాత్రి దాటిన తరువాత పోలీసులకు సమాచారం అందించారు.దాంతో పోలీసులు హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు.పోలీసులను చూసి కొంత మంది యువతీ,యువకులు పారిపోయారు.10మంది యువకులు,ముగ్గురు యువతులు పట్టుపడ్డారు.వారి దగ్గర సెల్‌ఫోన్లులు, సుమారు కిలో గంజాయి, మద్యం స్వాధీనం చేసుకున్నారు.వారి నుంచి రేవ్‌పార్టీకి ఎంత మంది హాజర య్యారు? ఎవ్వరెవ్వరనే అంశాలను పోలీసులు ఆరా తీస్తున్నారు.పట్టుబడిన యువతులను వారి నుంచి తగిన పూచికత్తు తీసుకుని, కౌన్సిలింగ్ తరువాత ఇంటికి పంపించినట్లు సమాచారం. ఆ యువతులు పార్టీ సందర్భంగా వంట చేయడానికి వచ్చినట్లు పోలీసులు గుర్తించినట్లు చెబుతున్నారు.యువకుల దగ్గర పట్టుబడ్డ కాల్‌డేటా ఆధారంగా వారి,వారి పాత్రపై పోలీసులు ఆరా తీస్తున్నారు.రేవ్ పార్టీలో గంజాయి పట్టుబడిన అంశాన్ని పోలీసులు తీవ్రంగా పరిగణిస్తున్నారు.కేజీ మొత్తంలో గంజాయి లభించడాన్ని బట్టి రేవ్ పార్టీకి అసాంఘిక శక్తుల సహకారం ఉందా? అనే దిశలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. నిబంధనలను అనుసరించి కేసు దర్యాప్తు పూర్తయ్యే వరకు యువకుల పేర్లను బయటకు వెల్లడించలేమని పోలీసులు తెలిపారు. పార్టీ ప్రదేశంలో స్వాధీనం చేసుకున్న గంజాయి విజయవాడకు చెందిన కిశోర్ అనే యువకుడిదిగా గుర్తించినట్లు ఎసిపి హనుమంతరావు తెలిపారు.దాదాపు విజయవాడ నగరంలో అంతర్భాగంగా ఉంటున్న కొండపల్లి-ఇబ్రహింపట్టణం మున్సిపాలిటీ పరిధిలో రేవ్‌పార్టీలు,ఇతర పార్టీలు అధికంగానే జరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు.

# ప్రత్యేక హోదా ఆంధ్ర రాష్ట్ర హక్కు

## ఆమ్ ఆద్మీ రాష్ట్ర నాయకుడు ఫణిరాజ్



**విజయవాడ, మార్చి 4, ప్రభాతవార్త :** రాష్ట్రానికి ప్రత్యేక హోదా కోసం ఆమ్ ఆద్మీ పార్టీతో మరికొన్ని పార్టీలను కలుపుకుని జాయింటు యాక్షన్ కమిటీని నియమించామని ఆమ్‌ఆద్మీ పార్టీ, ఇండియా జైహింద్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ప్రెస్‌క్లబ్‌లో అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి జిల్లాలో కమిటీలో ఏర్పాటుచేసి రాష్ట్ర వ్యాప్తంగా విస్తరిస్తామని, ప్రత్యేక హోదా కోసం ఈ జెఎసి ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి పోరాడతామన్నారు. అనంతరం అఖిలపక్ష నేతలు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి విభజన అనంతరం కేంద్ర ఆర్థిక సహాయ నిమిత్తం ప్రత్యేక హోదా అన్ని జిల్లాలకు కల్పిస్తామని హామి ఇచ్చి విస్మరించారన్నారు. ప్రత్యేక హోదాపై ఏ ఒక్క రాజకీయ పార్టీ నోరు మెదపడం లేదని, ప్రత్యేక హోదా కోసం ఎందుకు పోరాడుతున్నామో ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందన్నారు.

ఆ సమయంలో ఆమ్ ఆద్మీ పార్టీతో పాటు కొన్ని పార్టీలు ముందుకు వచ్చి పోరాడతామని జాయింట్ యాక్షన్ కమిటీగా ఏర్పడ్డాయన్నారు. జిల్లాలో కమిటీలు ఏర్పాటు చేసి అందర్నీ ఒకే తాటి మీదకు తీసుకొస్తామని తెలిపారు. కార్యక్రమంలో బిసి జాతీయ సంఘం నగర మహిళా అధ్యక్షురాలు ఎం.జ్యోతి, బిఆర్ఎస్ నాయకులు కొణిజేటి ఆదినారాయణ, అఖిలపక్షం చైర్మన్ చింతా రాజశేఖర్, బేతు రామమోహన్, దశరథ రామిరెడ్డి, రాజు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎపిఎన్ఆర్టీ సిఇఒగా హేమలతా రాణి

**విజయవాడ, మార్చి4,ప్రభాతవార్తప్రతినిధి:** గిరిజన సంక్షేమ శాఖ సంయుక్త సంచాలకురాలి (జాయింట్ డైరెక్టర్)గా హేమలతారాణి నియమితులయ్యారు.ఆ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గిరిజన సంక్షేమం వారిలో సామాజిక వికాసం, విద్యా సదుపాయాల కల్పన అమలులో ప్రభుత్వం చేపట్టిన వివిధ కార్యక్రమాలకు సంబంధించి హేమలతారాణి క్రియాశీలకగా వ్యవహరిస్తారు. ఆమె ఆంధ్రప్రదేశ్ ప్రవాసాంధ్ర తెలుగుసొసైటీ (ఎపిఎన్ఆర్‌టీ) సిఇఒగాను వ్యవహరిస్తోంది. ఆమె మూడేళ్లు ఆ పదవిలో కొనసాగుతారు.ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.రాష్ట్రంలోను, ప్రవాసాంధ్రంలోను ఎపి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుంది.వారికి విద్యా, వైద్య వసతులతో పాటు,వారి మహిళలకు పౌష్టికాహారం అందిస్తోంది. గిరిజనుత్పత్తులుకు మార్కెటింగ్ కల్పిస్తోంది. గిరిజనులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తోంది. వారి సంక్షేమానికి వివిధ సంస్థల ద్వారా సంక్షేమ కార్యక్రమాలను అందిస్తోంది,గిరిజన ప్రాంతాలకు మౌలిక వసతులు అందిస్తోంది, ఆ క్రమంలోనే గిరిజనాభివృద్ధి సంస్థల్లో ఖాళీగా ఉద్యోగాల భర్తీకి చర్యలు తీసుకుం టుంది. ఆయా సంస్థలకు బాధ్యులను నియమిస్తుంది.

# కళ్యాణదుర్గం నియోజకవర్గానికి మహర్దశ



ఎంఒయు కుదుర్చుకున్న పత్రాలను చూపుత్ను దృశ్యం

### ఫలిస్తున్న జికె కృష్ణమూర్తి పరిశ్రమల పోరాటం

### యేడాది పూర్తి కాకుండానే ఇచ్చిన మాట నిలబెట్టుకున్న జికె

### ఈ పరిశ్రమలతో నిరుద్యోగులకు ఉపాధి, రైతులకు సౌకర్యం

**అనంతపురం, మార్చి 4 ప్రభాతవార్త బ్యూరో :** కళ్యాణదుర్గం నియోజకవర్గంలో పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం రెండో రోజు విశాఖపట్నం జరిగిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో అంగీకారం తెలిపింది. రెండో రోజు శనివారం పోస్‌పోల్ కంపెనీ రూ.275 కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు ఎంఓయూ కుదుర్చుకున్నారు. పోస్‌పోల్ కంపెనీ సిఈఓ కిరణ్, డైరెక్టర్ శశిధర్, ఎస్ఎస్ఆర్ఈపిఎల్ మేనేజింగ్ డైరెక్టర్ బెస్తరపల్లి కృష్ణమూర్తిలు విశాఖలో జరిగిన సమ్మిట్‌లో అధికారులతో ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ సందర్భంగా జికె కృష్ణమూర్తి మాట్లాడుతూ.. పరిశ్రమల స్థాపనకు నేను 2022 జనవరిలో నియోజకవర్గం నిరుద్యోగులకు మాట ఇచ్చా అని ఏడాది తిరగకుండానే పరిశ్రమల స్థాపనకు అటు పెట్టుబడిదారులు, ఇటు ప్రభుత్వం ఒకే సారి తీసుకొచ్చేందుకు అవకావం దొరికిందన్నారు. ఈ పరిశ్రమల ద్వారా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలతోపాటు ఇక్కడ తయారయ్యే ఏయ అగ్రికల్చర్ ప్రొడక్ట్స్ రైతులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. నా కల నిజమైందన్నారు. ఎన్నో ఏళ్లుగా ఇక్కడ పరిశ్రమలు తీసుకు రావాలని అనుకునేవాన్ని శ్రీశ్రీశ్రీ అక్కమ్మ అమ్మవారి ఆశీస్సులతో ఆ కల నెరవేరిందన్నారు. ముందుగామొదటి దశలో రూ.275 కోట్లతో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిన ప్రతినిధులకు నియోజకవర్గంలో అధికారులు, యువత సహకారం అందిస్తే త్వరలో నియోజకవర్గం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఇందులో ఫుడ్ టెక్నాలజీ, మ్యాన్ ఫ్యాక్చర్ అగ్రికల్చర్, ఫుడ్ రిలేటివ్ ప్రొడక్ట్ పరిశ్రమల స్థాపనకు సహకరించిన ప్రభుత్వానికి, పెట్టుబడులు పెట్టేందుకువచ్చిన పోస్‌పోల్ కంపెనీ ప్రతినిధులకు ధన్యవాదాలు తెలియజేశారు.

# బిఆర్ఎస్ పార్టీకి బొంద పెట్టేవరకు పోరాటం!



### తిరుమలలో బిజెపినేత రాజగోపాల్‌రెడ్డి

**తిరుమల,మార్చి 4ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం లేదని, నియంతపాలన, కుటుంబపాలన సాగుతోందని,బిఆర్ఎస్ పార్టీకి బొంద పెట్టేవరకు పోరాటం కొనసాగుతుందని బిజెపి నేత కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఉద్ఘాటించారు. మునుగోడు ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ గెలిచినా ఆ పార్టీలో సంతోషం లేదని, వేలకోట్ల రూపాయలు ఖర్చుపెట్టి గెలిచారని ఆయన ఆరోపించారు. టిఆర్ఎస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని, ప్రజల విశ్వాసం కోల్పోయారని, అందుకే నమ్మించడానికి బిఆర్ఎస్ అంటూ కొత్తడ్రామాకు కెసిఆర్ తెరలేపాడని విమర్శించారు. తెలంగాణాలో ప్రజాస్వామ్య రక్షణ మోడీ నాయకత్వంలోని బిజెపితోనే సాధ్యమవుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణాలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటవుతుందని, అన్నివర్గాల ప్రజల సంతోషం, సంక్షేమం ఉంటుందన్నారు. ఢిల్లీ మద్యం కుంభకోణంలో భారీగా నగదు చేతులు మారాయని,మద్యం దుకాణాల కేటాయింపులో తెలంగాణ సిఎం కెసిఆర్ కుమార్తె, ఎంఎల్‌సి కవిత రేపోమాపో జైలుకు పోతుందని సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్‌పార్టీని వీడి బిజెపిలో చేరడం తెలంగాణ ప్రజల రక్షణకోసమే నన్నారు.

రాజగోపాల్‌రెడ్డి డబ్బుకు అమ్ముడుపోయాడని కెటిఆర్, రేవంత్‌రెడ్డి ఆరోపణలను ఈ సందర్భంగా గుర్తుచేసి, ఏ దేవుని వద్ద అయినాప్రమాణానికి సిద్దమా?అని సవాల్‌విసిరారు. శ్రీవేంకటేశ్వరస్వామి సాక్షిగా 55ఏళ్ళ రాజకీయ జీవితంలో రాజకీయాల్లో తాను అమ్ముడుపోయే వ్యక్తిని కాదని అన్నారు. కెసిఆర్‌కు వ్యతిరేకంగా ఉద్యమం చేశానని, మునుగోడు ఎన్నికల్లో కెసిఆర్ వేలకోట్లు ఖర్చుపెట్టి అక్రమాలకు తెరలేపాడన్నారు. నియంతపాలన పోవాలని, కెసిఆర్‌ను ఇంటికి పంపేవరకు, బిఆర్ఎస్‌కు బొందపెట్టే వరకు తన పోరాటం సాగుతుందని ఆయన స్పష్టంచేశారు.

# వీధికుక్కల దాడిలో మరణించిన బాలుని కుటుంబానికి ఎఎన్‌యు ఆర్థిక సాయం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మార్చి 4,ప్రభాతవార్త :** హైదరాబాద్‌లోని అంబర్‌పేట 6వ నెంబర్ చౌరాస్తా వద్ద కొద్దిరోజులక్రితం జరిగిన వీధి కుక్కల దాడిలో నాలుగేళ్ళ చిన్నారి ప్రదీప్ ప్రాణాలు కోల్పోయిన ఘటన అందర్ని కంటతడి పెట్టిస్తుంది.బాలుడి తండ్రి బతుకుదెరువుకు నాలుగేళ్ళ క్రితం నిజామాబాద్ జిల్లానుండి హైదరాబాద్ వచ్చి వాచ్‌మెన్‌గా విధులు నిర్వర్తిసు_నాడు.ఈ ఘటనపై దర్శకులు రామ్‌గోపాల్‌వర్మ స్పందించిన తీరుతో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని కొందరు ఆచార్యులు మేము సైతం అంటూ బాలుడి కుటుంబానికి శనివారం రూ.1.10లక్షల ఆర్థిక సాయాన్ని ఉపకులపతి చేతుల మీదుగా బాలుడి కుటుంబ బ్యాంకు ఖాతాకు నగదు జమ చేశారు. విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య రాజశేఖర్ పట్టేటి మాట్లాడుతూ ప్రతి మనిషి మానవత్వాన్ని కలిగి ఉండాలన్నారు.ఆచార్యులు రాజశేఖర్, మధుబాబు, నాగరాజు, ఉదయ్‌కుమార్‌లు ఒక్కొక్కరూ రూ.10వేలు, ఆచార్యులు వరప్రసాద్ మూర్తి, సునతీ, హరిబాబు, సంధ్య, చెన్నారెడ్డి, సిద్దయ్య, ప్రమీలారాణి, నాగరాజు,ప్రకాశరావు, నరసారెడ్డి సోమశేఖర్ అబ్రహం లింకన్, శ్రీనివాసరెడ్డి, నాగకిషోర్‌రెడ్డి,ఒక్కొక్కరు రూ.5వేలు చొప్పున నగదుని మొత్తంగా రూ.1.10 లక్షలను ప్రదీప్‌కుటుంబానికి ఆర్థికసాయాన్ని అందించారు.రామ్‌గోపాల్ వర్మ ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం చేసిన ఈ కార్యక్రమాన్ని సోషల్ మీడియాలో తన ట్విట్టర్ ద్వారా తెలిపి అభినందించారు.

# రుక్మిణీసమేత శ్రీకృష్ణస్వామి అలంకారంలో దర్శనం

**తిరుమల, మార్చి 4 ప్రభాతవార్త ప్రతినిధి:** అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడు..... కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి సాలకట్ల తెప్పోత్సవాల్లో రెండవరోజు శనివారం రాత్రి రుక్మిణీసమేత శ్రీకృష్ణుని అలంకారంలో తెప్పపై విహరించి భక్తులను కటాక్షించారు. నందనందనా.....మాదవా...మధుసూదనా అంటూ భక్తులు రెండు చేతులా నమస్కరించి స్వామివారి తెప్పలను వీక్షించారు.

సాయంత్రం 6గంటలకు ఉత్సవ మూర్తులు ఆలయం వద్దనుంచి మాఢవీధుల్లో మంగళవాయిద్యాల నడుమ,ఛత్రచామరలతో పుష్కరిణి వద్దకు చేరుకున్నారు.

రాత్రి 7గంటలకు తెప్పపై ఆశీనులైన ఉత్సవ మూర్తికి ఆలయ అర్చకుల వేదమంత్రోచ్చరణల నడుమ కర్పూర హారతులు అందుకున్నారు. మూడుప్రదక్షిణలు పుష్కరిణిలో విహరించారు.ఈ తెప్పోత్సవంలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్ స్వామి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, టిటిడి చైర్మన్ సతీమణి స్వర్ణలతరెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ రమేష్‌బాబు, ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, విజిఒ గిరిధర్, బాలిరెడ్డి, గృహస్థభక్తులు పాల్గొన్నారు.



## ఎస్వీ ఆయుర్వేద విద్యార్థినికి ఉత్తమ శోధపత్రం పురస్కారం

**తిరుమల,మార్చి 4ప్రభాతవార్తప్రతినిధి:** రాజస్థాన్ రాష్ట్రం జైపూర్‌లోని రాష్ట్రీయ ఆయుర్వేద సంస్థాన్ మానిత విశ్వవిద్యాలయంలో ఫిబ్రవరి 23నుంచి 25వరకు జరిగిన ఆయుర్వేద ఔషధోత్పత్తి శాస్త్రానికి సంబంధించి అంతర్జాతీయ సదస్సు జరిగింది. ఈ సదస్సులో తిరుపతి ఎస్వీ ఆయుర్వేద కళాశాల విద్యార్థిని డాక్టర్ టి.సిరిగీతకు ఉత్తమశోధపత్రం పురస్కారంలభించింది ఆయుర్వేద కళాశాలలోని రసశాస్త్ర భైషజ్యకల్పన విభాగానికి చెందిన పిజిరెండో సంవత్సరం విద్యార్థిని డాక్టర్ టి,సిరిగీత ఈ సదస్సులో పాలొన్నారు. "కోవిడ్ 19 మహమ్మారి నివారణకు ఆయుర్వేద ఔషధాలు" అనే అంశంపై పరిశోధన పత్రం సమర్పించారు.ఇందులో ఆయుర్వేద ఔషధ తయారీ రంగానికి ఉజ్జ్వలమైన భవిష్యత్తు ఉందని తెలియజేశారు. ఆయుర్వేద నిష్ణాతుల చేతుల మీదుగా ఈ పురస్కారం అందుకున్నారు.

# ముక్కంటీశుని ఆలయం శివనామస్మరణతో పునీతం



### రికార్డు స్థాయిలో రాహుకేతుదోష నివారణ పూజలు

**శ్రీకాళహస్తి, మార్చి 4 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయం శనివారం భక్తులతో కిట కిట లాడింది. ఉదయం నుంచి ఆలయంలో ఎటు చూసినా భక్తుల శివనామస్మరణతో పునీతమైంది. అంతేకాక శనిత్రయోదశిసందర్భంగా శనీశ్వరుని ఆలయం వద్ద భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. వేదపండితులు,అర్చకులు స్వామి సన్నిధిలో వేద మంత్రాలను పఠిస్తూ షోడషాభిషేకాలు జరిపారు. ఇక రాహుకేతుదోష నివారణ పూజలు కూడా రికార్డు స్థాయిలో జరిగాయి. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల తరువాత శ్రీకాళహస్తీశ్వరాలయం లో భక్తుల రద్దీ పెరిగింది. ముఖ్యంగా రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకుంటున్న వారి సంఖ్య గణనీయంగా పెరిగింది.శనివారం ఒ వైపు సామాన్యభక్తుల తాకిడి మరోవైపు అతిధులతో కళ కళ లాడింది.

**అనూహ్యంగా పెరిగిన రద్దీ:**

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ముగిసాక ఒక్క సారిగా శనివారం ఆలయానికి భక్తుల తాకిడి పెరిగింది. దేవస్థానం అందించిన సమాచారం మేరకు సుమారు 30వేల మంది శనివారం స్వామి అమ్మవార్లను దర్శనం చేసుకున్నారని ఆలయాధికారులు చెబుతున్నారు. రికార్డు స్థాయిలో రాహుకేతుదోష నివారణ పూజలు జరిగినట్లు వివరించారు.

**శివానందైక నిలయం జనంతో కిట కిట:**

దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శివానందైక నిలయం శనివారం భక్తులతో కిటకిట లాడింది. ఓ వైపు సామాన్యభక్తుల తాకిడి మరో వైపు అతిధుల తాకిడితో ఆలయం కిటకిట లాడింది. అయితే వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఆలయ ఇఒ వికె సాగర్‌బాబు ఆదేశాలతో వారి సిబ్బంది పరుగులు తీసారు. రెండు రోజులుగా శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల రద్దీ అధికమైంది. సోమవారం సుమారు 30 వేల మంది భక్తులు దర్శనం చేసుకొని ఉండవచ్చునని అంచనా. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఎలాంటి ఇబ్బంది లేకుండా సిబ్బంది ఆలయ ఎఇఒ సతీష్‌మాలిక్, టెంపుల్ ఇన్స్‌పెక్టర్లు హరియాదవ్, సుదర్శనం, వెంకటముని వారి సహచరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

**నిబంధనలతో చిక్కులు:**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తులు ఆలయంలో రోజుకొక నిబంధనలతో సతమతమౌతున్నారు.ఈ నేపథ్యంలో శనివారం గతంలోకన్నా కొత్త నిబంధనలు రూపుదిద్దుకున్నాయి. ముఖ్యంగా అంతరాలయ దర్శనానికి ఆంక్షలు. సెల్‌ఫోన్లు తీసుకురాకూడదనే నిబంధనలతో ఇక్కట్లు పడ్డారు. ఇక పిఆర్ఓ కార్యాలయం నుంచి కొందరు విఐపిల ముసుగులో అంతరాలయ దర్శనానికి తీసుకెళ్లటంతో భక్తుల్లో అసహనం చోటు చేసుకుంది.

# ఎపికి సిఎం జగనే బ్రాండ్ అంబాసిడర్

## వైఎస్సార్సీ రాష్ట్ర ఎస్టి సెల్ అధ్యక్షుడు మేరాజోత్ హనుమంతు నాయక్

**సచివాయలయం, మార్చి4, ప్రభాతవార్త:** ఎపి ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి.. ఈ రాష్ట్రానికి బ్రాండ్ అంబాసిడర్ అని వైఎస్సార్సీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు, శ్రీశైలం దేవస్థానం బోర్డు సభ్యుడు మేరాజోత్ హనుమంతు నాయక్ అభివర్ణించారు. విశాఖ గ్లోబల్ ఇన్వెస్టర్ల సమ్మిట్ ద్వారా రాష్ట్రానికి వెల్లువెత్తిన పెట్టుబడులను ఉద్దేశించి హనుమంతు నాయక్ శనివారం అమరావతి సచివాలయం వద్ద మాట్లాడారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎపికి బ్రాండ్ అంబాసిడర్.. ఈ భారీ పెట్టుబడులు ఆయన ఛరిష్మాతోనే వచ్చాయన్నారు. త్వరలో రాష్ట్ర ముఖచిత్రం మారబోతుందన్నారు. రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతికి ఇంత పెద్ద ఎత్తున పెట్టుబడులు గతంలో వచ్చిన దాఖలాలు లేవన్నారు. దీని ద్వారా కొత్త పరి శ్రమలు ఏర్పాటై యువతకు ఉపాధి అవకాశాలు మెరుగవుతాయన్నారు. అంబానీ, అదాని, జిందాల్, ఒబెరాయ్, జీఎంఆర్, వంటి పారిశ్రామిక ప్రముఖులు చూపుతున్న శ్రద్ధ, అందిస్తున్న సహ కారంపై ప్రశంసలు కురిపించడాన్ని తెలుగు ప్రజలంతా చూశారన్నారు. ఇంత పెద్ద ఎత్తున సదస్సు విజయవంతంగా జరిగినా టిడిపి విమర్శలు చేస్తుందని.. విశాఖ సదస్సుకు వచ్చిన పారిశ్రామిక ప్రముఖులను ఎప్పుడైనా చూశారా అని ఎద్దేవా చేశారు. సిఎం జగన్ నాయకత్వాన్ని పారిశ్రామికవేత్తలు విశ్వసిస్తున్నారని అందుకే పెట్టుబడులవరద వచ్చిందన్నారు.



# ఇంకా జలం కోసం జనం పరుగులు

రాష్ట్రంలో 146 గ్రామాల్లో బోర్లు వేయవద్దని హెచ్చరిందింది. బోర్లు వేసేందుకు నిషేదాజ్ఞలు అమలు చేయాలని కేంద్ర నీటి వనరుల విభాగం రాష్ట్రాన్ని ఆదేశించి. 10-02-2023న జి.ఓ.ఎం.హెచ్. 7 ప్రకారం రాష్ట్రంలోనిఅనంతపురం జిల్లాలో12 గ్రామాలు, చిత్తూరు జిల్లాలో 6 గ్రామాలు, శ్రీ సత్యసాయి జిల్లాలో 46 గ్రామాలు, ప్రకాశం జిల్లాలో 53, కడప జిల్లాలో 15 గ్రామాలు, పల్నాడులో 14 గ్రామాలు చేర్చారు. ఈ గ్రామాలో నీటి వనరులు భారీగా తోడేయడంతో ఈ పరిస్థితి తలె త్తింది.ఇకపోతే గ్రామీణ నీటిసరఫరా వ్యవస్థ ను పటిష్టం చేయాల్సి న అవసరం ఎంతైనాఉంది.నిధుల కొరత సమస్య ఉత్పన్నం కాకుండా చక్కదిద్దాల్సి న అవసరం ఎంతైనా ఉంది.గత ఏడాది జూన్‌నుంచి రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ నీటి సరఫరా పనులకు బిల్లులు



నిలిపివేశారు. నీటి పథకాల నిర్వహణకు నిధులు విడుదల చేయని పరిస్థితి ఫలితంగా గుత్తేదారులు పనులను నిలిపివేశారు.పథకాల నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది.దీంతో పల్లెగొంతు ఎండిపోయే పరి స్థితి ఏర్పడింది. దీనివల్ల గత నెలలో ప్రభుత్వం వేసవిలో నీటిసమస్య తలెత్తకుండా ప్రజలు ఇబ్బందులు పడకుండా చర్యలు చేపట్టేందుకు కార్యాచరణ సిద్ధం చేసింది. జిల్లాల నుంచి ప్రతిపాదనలను తెప్పించుకోంది. అయినా వందల నివాస ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాల్సి వచ్చిం ది. వేలకోట్ల నిధులు బడ్జెట్‌లో కెటాయింపులుంటే ప్రయోజనం ఏముంది.నిధులు విడుదల చేయకపోతే ఎన్నివేలకోట్ల్లుకేటాయింపుతో ఒరిగేదేముంది.అందుకే గ్రామీణ నీటిసరఫరాకు అత్యవసర నిధిని కేటాయించాల్సి న పరిస్థితి ఉంది.

ఎప్పుడో దశాబ్దానికి ఒక్క సారి భారీ వర్షాలు కురిసిన రోజుల్లో మినహాయిస్తే మిగిలిన కాలమంతా మంచి నీటి కోసం రాయలసీమ వాసులకు భగీరథ ప్రయత్నం తప్పడం లేదు. నీటి సమస్య శాశ్వత పరిష్కారానికి మోక్షం ఎప్పుడు లభిస్తోందనని పల్లె వాసులు ఎంతో ఆశతో ఎదురు చూస్తున్నారు. రతనాల సీమలోని ఉమ్మడి కడప, కర్నూలు, అనంతపురం, చిత్తూరు జిల్లాలు నిత్యం క్షామం, నీటి సమస్యతో సతమతమవుతున్న సంగతి తెలిసిందే. ముఖ్యంగా కడప, అనంతపురం జిల్లాల్లో కరవు ఛాయలు ఎక్కువగా కనిపిస్తాయి. గత ఏడాది కురిసిన భారీ వర్షాల కారణంగా భూగర్భజలాలు కొంత మేరకు పెరగడంతో నీటి సమస్య కొంత మేరకు తగ్గింది. గతంలో వేసవి సమయం ఆసన్నమైందంటే గ్రామీణ ప్రాంత ప్రజలు బాగా ఇబ్బంది పడేవారు. అనేక పల్లెలకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేసేవారు. రెండేళ్లుగా ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా పెద్దగా అవసరం రాలేదు. అయితే బోర్లు వేయాలంటే కనీసం 800 నుండి 1200 అడుగుల మేరకు డ్రిల్ చేయాల్సి ఉంది. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న పులివెందులలో 1800 వందల అడుగుల మేరకు గతంలో బోర్లు వేయాల్సి వచ్చేది. ఇదే నియోజకవర్గంలోని చక్రాయపేట మండలంలో నేటికి 1400 అడుగులు పైబడి డ్రిల్ చేస్తే తప్పా నీరు పడడంలేదు. ముఖ్యంగా వ్యవసాయ రంగానికి సంబంధించి ఒక బోరు, మోటర్‌కు రూ.5 లక్షల మేరకు ఖర్చు చేయాల్సి వస్తోంది. రాయలసీమ ప్రాంతంలో నిర్మించిన హంద్రీ నీవా, గాలేరి నగరి, తెలుగు గంగ వంటి ప్రాజెక్టుల వల్ల నీటి లభ్యత గతం కంటే సమృద్ధిగా ఉంది. హంద్రీనీవా ప్రాజెక్టుల పనులుమాత్రం ఇప్పటికీ జరుగుతూనే ఉన్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామీణ నీటి సరఫరా కోసం వేల కోట్ల రూపాయల నిధులు, కేటాయింపులు చేస్తున్నాయి. బడ్జెట్‌లో ప్రజలకు ఇంటింటికి నీరు అందించేందుకు బడ్జెట్‌లో కేటాయింపులు ఘనంగా కనిపిస్తున్నాయి. మరోవైపు గ్రామాల్లో నీటి పథకాల నిర్వహణ అస్తవ్యస్తంగా మారి మరమ్మతులకు వేచి చూడాల్సి న దయనీయ పరిస్థితి ఇంకా కొనసాగుతూనే ఉంది. ప్రధానంగా గత మూడేళ్లలో బడ్జెట్

**మంజుల రఘునాథ**

గణాంకాలను పరిశీలిస్తే ఇంకా గ్రామాల్లో నీటి సమస్య ఉందా అన్న అనుమానులు వ్యక్తం చేసే పరిస్థితి ఉంది. అయితే వాస్తవంగా ఖర్చు చేస్తున్న నిధులను పరిశీలిస్తే దారుణంగా ఉంది. ఒక వైపు కేటాయింపులు, మరోవైపు నిధులు విడుదల కాని పరిస్థితులను, క్షేత్ర స్థాయిలో పనిచేస్తున్న అధికారులను ఇబ్బందులను పెడుతున్నాయి. రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం



జల జీవన్ మిషన్ ద్వారా భారీగా నిధులు కేటాయిస్తోంది. కేంద్రం కేటాయించే నిధులకు మ్యాచింగ్ గ్రాంట్‌గా రాష్ట్ర ప్రభుత్వం 50 శాతం నిధులను ఖర్చు చేయాల్సి ఉంది. ప్రస్తుతం కేంద్రం జల జీవన్ మిషన్, నాబార్డు, ఫైనాన్స్ కమిషన్ నిధులను మంజూరు చేస్తోంది. ఇవి కాక ప్రపంచ బ్యాంకు నిధులు కూడా మంజూరు అవుతున్నాయి. స్టేట్ ప్లాన్ క్రింద రాష్ట్రప్రభుత్వం ప్రత్యేక కేటాయింపులు చేస్తోంది. 2019-20 సంవత్సరానికి గ్రామీణ నీటిసరఫరాకు 982.36 కోట్లు 2020-21లో 1194 కోట్లు, 2021-22లో 2690 కోట్లు గ్రామీణ నీటి సరఫరాకు బడ్జెట్‌లో కేటాయింపులు చేశారు. 2021-22లో జల జీవన్ మిషన్ పథకం కింద 3122 కోట్లు నిధులు కేటాయించారు. ఈ గణాంకాలను పరిశీలిస్తే పల్లెలో బ్రహ్మండంగా నీటి సరఫరా చేయవచ్చునను కుంటారు. అయితే నీటికి గ్రామీణ ప్రాంతాల్లో ఆయా జిల్లాల పరిధిలోని నదుల్లో బృహత్తర నీటి పథకాలను ఏర్పాటు చేసి నీటి సరఫరా చేస్తున్నారు. కడప జిల్లాలో పెన్నా, చిత్రావతి, బాహూదా నది జలాలను వందలాది గ్రామాలకు నీటి సరఫరా చేస్తున్నారు. అనంతపురం జిల్లాలో శ్రీ సత్యసాయి, జెసి నాగిరెడ్డి, శ్రీరామరెడ్డి నీటి పథకాలను చిత్రావతి, గండికోట రిజర్వాయర్ నుంచి నీటిని సరఫరా చేస్తున్నారు. ఇవి కాకుండా భూగర్భ జలాల ఆధారంగా బోర్లు వేసి నీటి సరఫరా చేస్తున్నారు. అయితే బోర్లద్వారా కాని నదీ జలాలను కాని ప్రజలకు అవసరమైన మేరకు నీటిని సరఫరా చేయలేని పరిస్థితి నెలకోంది. పంచాయితీల్లోను, మున్సిపాల్టీల్లోను మూడు, నాలుగు గంటలు కూడా నీటిని సరఫరా చేయలేకున్నారు. ఫలితంగా ప్రజలు సొంతంగా బోర్లు వేసుకొని అవసరం తీర్చుకోవాల్సి న పరిస్థితి ఏర్పడింది. నదీ జలాలను ప్రజలకు అవసరమైన మేర అందిస్తే బోర్ల మీద ఆధారపడాల్సి న అవసరం ఉండదు. ఈ పరిస్థితి లేకపోవడం వల్లె తాగునీరు, అటు వ్యవసాయం కోసం ఇష్టారాజ్యంగా సబ్‌మెర్సిబుల్ బోర్లు వేయడం వల్ల భూగర్భ జలాలను అమాంతంగా వాడేస్తున్నారు.ఫలితంగా భూగర్భ జలాలు అడుగంటిపోయి ప్రమాదఘంటికలను మోగిస్తున్నాయి. ఉదారహణకు ఉమ్మడి కడప జిల్లాలోని రాజంపేట, పెనగలూరు మండలాల్లో 800 నుంచి 1200 అడుగుల లోతున బోర్లు వేస్తేగాని నీరు పడే పరిస్థితిలేదు.అంటే గంగ పాతాళంచేరింది. పైకితీసుకురావడం భారంగా మారిపోయింది. ఈ పరిస్థితులను పరిశీలించిన కేంద్రంరాష్ట్రంలో 146 గ్రామాల్లో బోర్లు వేయవద్దని హెచ్చరిందింది. బోర్లు వేసేందుకు నిషేదాజ్ఞలు అమలు చేయాలని కేంద్ర నీటి వనరుల విభాగంరాష్ట్రాన్ని ఆదేశించి. 10-02-2023న జి.ఓ.ఎం.హెచ్. 7 ప్రకారం రాష్ట్రంలోని అనంతపురం జిల్లాలో12 గ్రామాలు, చిత్తూరు జిల్లాలో 6 గ్రామాలు, శ్రీ సత్యసాయిజిల్లాలో 46గ్రామాలు, ప్రకాశం జిల్లాలో53,కడప జిల్లాలో 15 గ్రామాలు, పల్నాడులో 14 గ్రామాలు చేర్చారు. ఈ గ్రామాలో నీటివనరులు భారీగా తోడేయడంతో ఈ పరిస్థితి తలెత్తింది.ఇకపోతే గ్రామీణ నీటిసరఫరా వ్యవస్థను పటిష్టం చేయాల్సి న అవసం ఎంతైనాఉంది. నిధుల కొరత సమస్య ఉత్పన్నం కాకుండా చక్కదిద్దాల్సి న అవసరం ఎంతైనా ఉంది. గత ఏడాది జూన్ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ నీటి సరఫరా పనులకు బిల్లులు నిలిపివేశారు. నీటి పథకాల నిర్వహణకు నిధులు విడుదల చేయని పరిస్థితి ఫలితంగా గుత్తేదారులు పనులను నిలిపివేశారు.పథకాల నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. దీంతో పల్లెగొంతు ఎండిపోయే పరిస్థితి ఏర్పడింది. దీనివల్ల గతనెలలో ప్రభుత్వం వేసవిలో నీటి సమస్య తలెత్తకుండా ప్రజలు ఇబ్బందులు పడకుండా చర్యలు చేపట్టేందుకు కార్యాచరణ సిద్ధంచేసింది.జిల్లాల నుంచి ప్రతిపాదనలను తెప్పించుకోంది.అయినా వందల నివాస ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాల్సి వచ్చిం ది. వేలకోట్ల నిధులు బడ్జెట్‌లో కెటాయింపులుంటే ప్రయోజ నం ఏముంది. నిధులు విడుదల చేయకపోతే ఎన్ని వేలకోట్ల్లుకేటాయింపుతో ఒరిగేదిముంది.అందుకే గ్రామీణ నీటి సరఫరాకు అత్యవసర నిధిని కేటాయించాల్సి న పరిస్థితి ఉంది. ●

---

విశ్లేషణ

మేఘాలయ

# ఓడినా.. గెలుపేనా!

ఈశాన్య ఫలితాలు బిజెపికి శుభసూచకంగానే ఉన్నాయని చెప్పవచ్చు. త్రిపుర, మేఘాలయ, నాగాలాండ్ చిన్నరాష్ట్రాలే అయినా, అసెంబ్లీ సీట్లు తక్కువగా ఉన్నవే అయినా బిజెపికిమాత్రం పెద్ద ఆశలే కలిగించాయి. అదే సమయంలో ప్రభుత్వ వ్యతిరేకతను ఉపయోగించుకోనడంలో కాంగ్రెస్ వైఫల్యం కూడామరోసారి బహిర్గతమైంది. కాంగ్రెస్ ఆ వైఫల్యమే బిజెపి ఫలితాలను మెరుగుపరచడానికి చాలావరకు కారణమవుతున్నదని కూడా చెప్పవచ్చు. త్రిపురలో బిజెపి సాధించిన ఘన విజయం ఊహించినదేకానీ, మిగిలిన రెండు రాష్ట్రాలలోను గట్టెక్కగలిగినా సొంతబలం తగినంతగా పెరగకపోవడం ఆ పార్టీ నేతలను ఆలోచింపచేస్తోంది. గతంలో ఈశాన్యరాష్ట్రాలు కాంగ్రెస్‌కు కంచుకోటగా ఉండేవి. అయితే మిగిలిన కాంగ్రెస్ కంచుకోటల్లో వచ్చిన మార్పే ఈశాన్యంలోను కనిపిస్తోంది. గిరిజన జనాభా,క్రైస్తవులు ఎక్కువగాఉండే ఈశాన్యరాష్ట్రాలలో కాంగ్రెస్‌కు తగినంత ఊతం లభించడానికి ఏదైతే వ్యూహం అనుసరించిందో, అదేబాటలో బిజెపి కూడా సాగడం మొదలుపెట్టింది. మిగిలిన రాష్ట్రాలలో అనుసరించే విధానం కంటె భిన్నమైన విధానం ఈశాన్య రాష్ట్రాలలో అనుసరిస్తూ మొత్తానికి ఓట్లబలం,తద్వారా సీట్ల బలం బాగా పెంచుకొని అక్కడా ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తోంది. త్రిపురలో స్థానిక 'పీపుల్స్ ఫ్రంట్ ఆఫ్ త్రిపుర' (ఐపిఎఫ్‌టి) తో కూటమిగా ఏర్పడి బిజెపి వరుసగా రెండోసారి అధికారాన్ని చేజిక్కించుకొంది. మొత్తం 60 సీట్లుండగా, గురువారం (2,మార్చి) ప్రకటించిన ఫలితాలలో 33సీట్లు సాధించి త్రిపురలో తిరుగులేదని నిరూపించింది. ప్రద్యోత్ కిశోర్ దేవ్‌వర్మ నేతృత్వంలోని తిప్రామోథాపార్టీ (టిఎంపి) 13స్థానాలు గెలుచుకొంది. వామపక్షాలు కాంగ్రెస్ కూటమికి 14 స్థానాలు లభించాయి. జాతీయ పార్టీగా ఎదుగుతున్నానంటూ 28సీట్లలో పోటీచేసిన మమతాబెనర్జీ తృణమూల్ కాంగ్రెస్‌కు ఒక్కసీటు కూడా లభించకపోవడం ఒక విశేషమైతే, తిప్రామోథా పార్టీ ఈఎన్నికల్లో గణనీయంగా పుంజుకోవడం మరోవిశేషం.పలుఆరోపణల కారణంగా ఎన్నికలకు కొన్ని నెలల ముందు ముఖ్యమంత్రిగాఉన్న విప్లవ్‌దేవ్ వర్మను తొలగించి,ఆ స్థానంలో వివాదరహితుడైన మాణిక్ సాహాను నియమించింది. సాహాకూడా బిజెపి విజయానికి చాలా శ్రమించినా, అత్తెసరు సీట్లు మాత్రమే సాధించగలిగారు.

**ఎ.వి.వి ప్రసాద్**

మిత్రపక్షమైన ఐపిఎఫ్‌టితో కలిసి గత ఎన్నికల్లో 43 స్థానాలు సాధించిన బిజెపి ఈ ఎన్నికల్లో పదిసీట్లను కోల్పోయింది. గత ఎన్నికల్లో 59 సీట్లలో పోటీ చేసి ఒక్క సీటును కూడా సాధించలేకపోయిన కాంగ్రెస్ ఈసారి మూడుసీట్లను సాధించడం కొంతలో కొంత ఆపార్టీకి ఊరటకలిగించింది. 2018 ఎన్నికల్లో సొంతంగా 36 సీట్లను సాధించి అధికారంలోకి వచ్చిన బిజెపి ఈసారి కూడా అదే ఫలితాన్ని సాధిస్తామని చెప్పింది కానీ,మిత్రపక్షంసాయంతో మాత్రమే అధికారం చేపట్టగలిగింది. ఈసారి మొత్తం 55 స్థానాలకు పోటీ చేయగా, వాటిలో 32 సీట్లు మాత్రమే బిజెపికి లభించాయి. ఒక్కసీటు ఐఎఫ్‌టిపికి లభించింది. మిత్రపక్షం అండలేకపోయినా అధికారంలోకి రాగల సీట్లు వచ్చినా అవి గతంలోకంటె తగ్గడం గమనించవలసిన అంశం.బిజెపి కూటమికి41.2శాతం ఓట్లు రాగా, కాంగ్రెస్ ప్లస్ లెఫ్ట్ కూటమికి 36.3 శాతం ఓట్లు లభించాయి. గట్టిపోటీ ఇచ్చిన టిఎంపికి ఓట్లశాతం 20దాటడం గమనించవలసిన అంశం. మొత్తం మీద బిజెపికి అధికారం మళ్లీ లభించినా, అసెంబ్లీలో దాదాపు పదిసీట్ల బలం తగ్గిపోవడం ఆ పార్టీనేతలలో ఆందోళన కలిగిస్తున్న విషయం. ఇక మేఘాలయలో పరిస్థితి ఇందుకు పూర్తిభిన్నంగా కనిపిస్తుంది.అక్కడి ఓటర్లు ఏపార్టీకి స్పష్టమైన మెజారిటీ ఇవ్వకుండా హంగ్ అసెంబ్లీని సృష్టించారు. అయితే కూటమి ఏర్పడి బిజెపికి అనుకూల ఫలితం లభించే సూచనలే కనిపిస్తున్నాయి. ఒంటరిగా పోటీ చేసిన బిజెపికి లభించిన సీట్లు రెండుమాత్రమే. అసెంబ్లీలోని 60 సీట్లలో 59 సీట్లకు ఎన్నికలు జరుగగా, అధికార నేషనల్ పీపుల్స్ పార్టీ (ఎన్‌పిపి)కి 26సీట్లు లభించాయి. గాని అధికారానికి ఆమడదూరంలోనే ఉండిపోయింది.అయితే గతఎన్నికలకంటె ఎన్‌పిసికి ఆరుసీట్లు ఎక్కువగా లభించడం గమనించవలసిన అంశం.సీట్లు పెంచుకోగలిగింది కానీ సొంతంగా అధికారంలోకివచ్చే అవకాశం పొందలేకపోయింది.ఇక్కడ ఎన్‌పిసికి బిజెపి మద్దతు లభించే అవకాశంఉంది.మరికొన్ని చిన్నపార్టీల మద్దతుతో తిరిగి సంగ్మాయే ముఖ్యమంత్రి కూడా కావచ్చు.కేంద్రహోంమంత్రి అమిత్‌షా ఎన్నికలఫలితాల అనంతరం చేసిన ప్రకటనను చూస్తే, ఎన్‌పిపి, బిజెపి కూటమి ప్రభుత్వం అధికారంలోకివస్తుందనే విషయం స్పష్టమవుతుంది.ఎన్నికలు జరిగిన మూడు రాష్ట్రాలలో ఎక్కువ నష్టం బిజెపికి మేఘాలయలోనే జరిగినట్లు కూడా స్పష్టమవుతుంది. అయితే సంకీర్ణంలో చోటు సాధించి అధికారయోగం దక్కించుకొంటోంది. త్రిపురలో పూర్తి మెజారిటీతో అధికారంలోకి వచ్చిన బిజెపి నాగాలాండ్‌లో కూడా మళ్లీ అధికారం చేజిక్కించుకొంటోంది. ఎన్‌డిపిపితో కలిసి 2018లో ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లుగానే, ఈసారి కూడా అధికారంలోకి వస్తోంది. రాష్ట్రంలోని మొత్తం 60సీట్లలో బిజెపికి 12 మాత్రమే వచ్చినా, మిత్రపక్షమైన ఎన్‌డిపిపికి 25 సీట్లు రావడంతో మొత్తం 37 సీట్లతో కూటమి ప్రభుత్వం ఏర్పాటవుతోంది. అయితే కాంగ్రెస్‌కు గత ఎన్నికల్లో ఏమీ లభించనట్లే, ఈ ఎన్నికల్లో కూడా ఒక్కసీటయినా లభించకపోవడం గమనించవలసిన అంశం. ఏదిఏమైనా కొత్త సంవత్సరంలో తొలుత జరిగిన మూడు రాష్ట్రాల ఎన్నికల్లో ఒక్క త్రిపుర బిజెపికి ఘనవిజయం సాధించినా, మిగిలిన రెండు రాష్ట్రాలు గట్టి దెబ్బకొట్టాయి. అయితే అధికార యోగం మాత్రం బిజెపికే లభించడం ఆపార్టీకి శుభసూచకం. రానున్న లోక్‌సభ ఎన్నికలకు ఒక మంచి శకునం అని చెప్పవచ్చు. ●

కమలం

---

విశ్లేషణ

ఎల్‌సాల్వాడార్

# ఈ జైలుకు వెళ్లిన ఖైదీలకు నరకమే!

యుద్ధనేరాలకు పాల్పడిన ఖైదీలు, విద్రోహ చర్యలకు పాల్పడుతున్న ఖైదీలపై పాలక ప్రభుత్వాలు ఉక్కుపాదం మోపడం సహజం. హిట్లర్, స్టాలిన్‌ల కాలంలోనే కాదు అంతకు ముందునుంచి కూడా వారిని అత్యంత క్రూరంగా హింసించి మరీ జైళ్లకు తరలించేవారు. దేశవిద్రోహక చర్యలకు పాల్పడేవారిని గ్వాటెమలా జైలుకు తరలిస్తారని అప్పట్లో ప్రముఖంగా చెపుతుంటే వింతగా అనిపించేది. అదే భారత్‌లో అయితే అండమాన్ జైలుకు పంపించాల్సిందే అని ఇప్పటికీ చెపుతుంటారు. వీటన్నింటికంటే కొత్త తరహాలో ఇపుడు మధ్య అమెరికాలోని ఒక అతిచిన్నదేశం ఎల్‌సాల్వడార్‌లో ప్రారంభించిన జైలు విధివిధానాలు అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తున్నాయి. అనుమానితులుగా భావించిన వారందరినీ, ప్రభుత్వంపై కుట్రలు చేసి తిరుగుబాటుకు యత్నించేవారు, ఉగ్రకార్యకలాపాలకు పాల్పడుతున్నారన్న అభియోగాలున్న వారందరినీ అరెస్టు చేస్తారు. వారికి గుండుగీసి పచ్చబొట్టు వేసి, కాళ్లు,చేతులకు గొలుసులువేసి మరీ ఈ కొత్త జైలుకు తరలిస్తున్నారు. కొత్తగా నిర్మించిన ఈ జైలులో 40వేల మందికిపైగా ఖైదీలను తరలించవచ్చని ఆ దేశం చెపుతోంది, ఇటీవలే ఈ కొత్త జైలుకు రెండు వేలమంది ఖైదీలను తరలించారు. హత్యలు, ఇతర నేరాలు పెరిగిపోవడంతో అత్యవసర పరిస్థితిని విధించిన దేశ అధ్యక్షుడు నేరముఠాలతో సంబంధం ఉన్న వేలాదిమందిని చుట్టుముట్టి అరెస్టులు చేసి ఈ కొత్త జైలుకు తరలిస్తున్నారు. వేలాదిమంది చెప్పుల్లేకుండా కాళ్లకు చేతులకు గొలుసులతో ఒంటిపై పచ్చబొట్లతో నడుస్తున్న ఫోటోలు ఇపుడు సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఎల్‌సాల్వాడార్ రాజధాని సాన్‌సల్వాడార్‌కు ఆగ్నేయంగా 74 కిలోమీటర్ల దూరంలో ఉన్న టెకోలుకాలో ఈ జైలును నిర్మించారు. నేరాలను అరికట్టి, స్వేచ్ఛాయుత జీవనం కోసమే తమ కృషి అని చెపుతున్న సాల్వాడార్ పాలకులు భారీఎత్తున ఎనిమిది అతిపెద్ద భవంతులను నిర్మించారు. ఒక్కొక్క భవనంలోను 32 పెద్ద గదులు ఏర్పాటు చేసారు. ఒక్కోగది వందచదరపు మీటర్ల వైశాల్యంతో ఉంటూ

**గన్ని మోహన్**

కనీసం వందమందిని ఈ గదిలో నిర్బంధించే వీలుంటుంది. ఖైదీలకు శిక్ష విలువ తెలియాలనో ఏమోకానీ ఒక్కోగదికి కేవలం రెండు టాయిలెట్లు, రెండుసింకులు మాత్రమే ఏర్పాటుచేసారు. అధ్యక్షుడు నాయిబ్ బుకేలే మాట్లాడుతూ ఈ జైలే వారికి కొత్తఇల్లు అని దశాబ్దాల పాటు ఇక ఇక్కడే వారుంటారని, ఇకపై వారు ఎక్కడా నేరాలు చేయలేరని వెల్లడించడంచూస్తే దేశంలో పెచ్చుమీరిపోయిన శాంతిభద్రతల కట్టడికి ఇంతకంటే మంచి మార్గం మరోటి ఉండదనే భావించినట్లు తెలుస్తోంది. ఏడుమధ్య అమెరికా దేశాల్లో అతిచిన్న దేశంగా భావిస్తున్న ఎల్ సాల్వాడార్ వాస్తవానికి వ్యవసాయాధారిత దేశం, కాఫీ ఎగుమతులు ఎక్కువ జరుగుతాయి. రానురాను సేవలరంగం కూడా వృద్ధి చెందిన ఆర్థికవృద్ధిని పెంచుతూవస్తోంది. 1990 నుంచి ఎల్‌సాల్వాడార్‌లో బయటి శక్తుల ప్రవేశం పెరిగి అంతర్యుద్ధానికి దారితీసింది. మిలిటరీ రాజకీయం కంటే పైచేయి సాధించింది. అమెరికా ఆధీనంలోని సాల్వాడార్ సాయుధ శక్తులు దశాబ్దాలపాటు అణిచి వేత పాలననే కొనసాగించాయి. ఐక్యరాజ్యసమితి 1992లో చొరవచూపించిన శాంతి ఒప్పందంతో ఎల్‌సాల్వాడార్ తిరిగిఅంతర్జాతీయ దృష్టిలో పడింది. మిలిటరీని రాజకీయ వ్యవహారాల నుంచి దూరం పెట్టడంతోనే సమస్యలు మొత్తం పరిష్కారం అయ్యాయని చెపుతుంటారు.1998లో మిట్చ్ ఉప్పెన, 2001లో భారీ భూకంపం రావడంతో జీవనభృతి కొరవడి నేరాలు పెరిగిపోయాయి. సామాజిక అసమానతలు పెరిగాయి.దీనితో హత్యలు, నేరాలు ఘోరాలు మితిమీరాయి. వీటన్నింటినీ కట్టడిచేసేందుకే ఇపుడు ఈకొత్తజైలు నిర్మించి నేరస్తులందరినీ ఈ జైలుకు తరలిస్తున్నారు. ఉత్తరం,తూర్పు హోండురాస్, దక్షిణంవైపున పసిఫిక్ మహాసముద్రం, వాయవ్యం వైపున గ్వాటెమాలా ప్రాంతాలు హద్దులుగా ఉన్న ఈ దేశంలో స్పానిష్ అధికారభాషగా కొనసాగుతోంది. సగానికిపైగా జనాభా రోమన్‌క్యాథలిక్కులే. అయితే బయటిశక్తుల ప్రమేయంలో విచ్ఛిన్నకర శక్తులు పెరిగిపోయి దేశంలో అంతర్గత సమస్యలను పెంచేసారు. దీనితో ఇక విధిలేకనే ఈ కొత్తతరహా వ్యూహంతో దేశ అధ్యక్షుడు బుకేలే ఈ జైలుకు తరలిస్తున్నట్లు తెలుస్తోంది. దేశంలో పెరిగిపోతున్న అరాచక శక్తులపై గత ఏడాది మార్చిలోనే అధ్యక్షుడు యుద్ధం ప్రకటించారు. ముఠాలు,కిరాయి హంతకులు, ఉగ్రనేరాలపై ఉక్కుపాదం మోపారు. వీటిలోభాగంగా అధికారులు, పోలీసులకుఅత్యవసర అధికారాలు దఖలుపరిచారు.భద్రతా బలగాలకు అనుమానం వస్తే చాలు ఈ అధికారాలతో ఎవరినైనా ఎలాంటి వారంట్‌లేకుండా అరెస్టుచేస్తారు. గత ఏడాది ప్రకటించినప్పటినుంచి ఇప్పటివరకూ 64 వేలమందిని అరెస్టుచేసినట్లు తెలుస్తోంది. ఎంఎస్13, బారియో 18 వంటి నేరముఠాలు ఈ దేశంలో వేలాది హత్యలు, దోపిడీలు, డ్రగ్స్‌సరఫరా వంటి నేరాలకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. గ్యాంగ్‌లను పూర్తిగా లేకుండాచేయడంకోసమే ఎల్‌సాల్వాడార్ ప్రభుత్వం ఈ ప్రత్యేక డ్రైవ్ చేపట్టిందని తెలుస్తోంది. అయితే బుకేలే ప్రభుత్వం అమలుచేస్తున్న ఈ అణచివేత వ్యవస్థలో అమాయకులు కూడా అరెస్టు అవుతున్నట్లు మానవ హక్కుల సంస్థలు ఆరోపిస్తున్నాయి.ఎంతోమందిని క్రూరంగా, అమానుషంగా, అవమానకరంగా హింసించారని సంఘాలు ధ్వజమెత్తుతున్నాయి. అయితే ఎల్ సాల్వాడార్ దేశంలోప్రజలనుంచి మాత్రం అధ్యక్షుడు బుకేలేకు మంచి ఆదరణలభిస్తోంది. దశాబ్దాల తరబడి నలిగిపోయిన వ్యవస్థనుంచి తమను కాపాడేందుకు వచ్చిన కొత్త కార్యాచరణగా వారుపేర్కొంటున్నారు. మొత్తంగా చూస్తే ప్రపంచంలోనే ఎక్కడా లేని విధంగా ఆనాటి బ్రిటిష్ కాలంనాటి నిరంకుశ శిక్షా విధానాలు మళ్లీ ఇపుడు ఈ చిన్నదేశాల్లో అమలుకు వచ్చాయనడంలో ఎలాంటి సందేహంలేదు. ●



ఖైదీలు

---

# విద్యార్థుల ఊపిరితీస్తున్న ర్యాగింగ్?

ఓ ఇరవైముప్పయి ఏళ్ల క్రితం కూడా ఇంటర్మీడియేట్ స్థాయి నుండి డిగ్రీ, ప్రొఫెషనల్ డిగ్రీలైన మెడికల్, ఇంజినీరింగ్ కళాశాలలతోపాటు విశ్వవిద్యాలయాలలో నూతన విద్యార్థులను ఆహ్వానిస్తూ ఫ్రెషర్స్ పార్టీలు జరిగేవి. సదరు పార్టీలు కొత్త విద్యార్థులకు విద్యాసంస్థను దాని గొప్పతనాన్ని,ఫ్యాకల్టీ ప్రత్యేక విద్యార్హతలనూ,విశేష అనుభవాన్ని, సామర్థ్యాలను, సీనియర్లు సాధించిన విజయాలను, జూనియర్లకు తెలియచేయడం ద్వారా వారిలో ఓ ఉత్తేజాన్ని ప్రేరణగా అందించేవి. తద్వారా కొత్త విద్యాసంస్థల్లో, కొత్త వాతావరణంలో సీనియర్ విద్యార్థుల మధ్య ఎలాంటి బెరుకు లేకుండా తమ విద్యాభ్యాసాన్ని కొనసాగిస్తూ విజయతీరాలకు చేరేవారు. కాలం మారింది. కార్పొరేట్ విద్యాసంస్థలు పట్టుగొడుగుల్లా పుట్టుకు రావడంతోపాటు పాశ్చాత్య నాగరికత తాలూకు విషసంస్కృతి జడలు విప్పుతూ విద్యాసంస్థల్లో ఫ్రెషర్స్ పార్టీల పేరుతో ర్యాగింగ్ ముసుగులో అత్యంత హేయమైన వికృత చేష్టలతో నూతన విద్యార్థులను శారీరకంగా, మానసికంగా చిత్రహింసలకు గురిచేస్తున్న నేపథ్యంలో సున్నితమైన మనస్తత్వం గల విద్యార్థులు ఆ అవమానాలను భరించలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్న వైనం ఆందోళన కలిగిస్తోంది. దేశంలోని వివిధ మెడికల్, ఇంజినీరింగ్, ఇతర ఉన్నత వృత్తివిద్యాసంస్థలు, విశ్వవిద్యాలయాలలో పుంఖానుపుంఖాలుగా ర్యాగింగ్ సంఘటనలు జరిగి విద్యార్థుల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్న దురదృష్టకరమైన పరిణామాన్ని పరిగణనలోకి తీసుకున్న మావన వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ సుప్రీంకోర్టు ఆదేశాలను అనుసరించి 2009వ సంవత్సరంలోనే విద్యాసంస్థలలో ర్యాగింగ్‌ని ఓ అమానవీయవికృత చర్యగా గుర్తించి దానిని నిషేధిస్తూ చట్టాన్ని జారీ చేయడం గమనార్హం. సదరు చట్టాన్ని మరింత పదునుపెడుతూ 2011, 2016, 2021లలో అదనపు సవరణలను చేర్చడంబహిరంగ రహస్యమే. ఈ చట్టం ప్రకారం యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ ప్రత్యేక నిబంధనావళిని రూపొందించింది. దాని ప్రకారం అన్ని ఉన్నత విద్యాసంస్థల్లో యాంటీ ర్యాగింగ్ కమిటీ ఏర్పాటు తప్పనిసరిగా చేయాల్సిందే. కళాశాల ప్రిన్సిపాల్ నేతృత్వంలో ఏర్పాటు చేసే ఈ కమిటీలో సీనియర్, జూనియర్ విద్యార్థి ప్రతినిధులతోపాటు స్థానిక పోలీసు అధికారి, తల్లిదండ్రుల ప్రతినిధులతోపాటు యన్.జి.ఓ ప్రతినిధి, స్థానిక మీడియా ప్రతినిధి, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది ప్రతినిధులు సభ్యులుగా కొనసాగుతారు. విద్యాసంస్థల్లో అందరికీ కనపడే విధంగా ఈ కమిటీ సభ్యుల వివరాలు ప్రకటించాల్సి ఉంటుంది. ర్యాగింగ్ బాధితుల సౌకర్యార్థం యూ.జి.సి ఇరవైనాలుగు గంటలూ అందుబాటులో ఉండే టోల్‌ఫ్రీ హెల్ప్‌లైన్‌తోపాటు ఈమెయిల్‌ని సమకూర్చడం గమనార్హం.వాటితోపాటు ర్యాగింగ్‌కు పాల్పడే విద్యార్థులపై చట్టరీత్యా తీసుకునే చర్యల వివరాలను సైతం బహిరంగ నోటీస్ ద్వారా విద్యార్థులకు తెలియచేయాల్సి ఉంటుంది. ముఖ్యంగా అడ్మిషన్ల సమయంలో నూతన విద్యార్థులు విద్యాసంస్థల్లోకి ప్రవేశించేటప్పుడు ఈ కమిటీ పీరియాడికల్‌గా సమావేశాలు జరుపుతూ ర్యాగింగ్ జరగకుండా విద్యార్థులకు కౌన్సిలింగ్ రూపంలో తగు చర్యలు తీసుకోవాలి. కాని ఆచరణలో ఈ చట్టస్ఫూర్తికి తిలోదకాలిస్తూ యాంటీ ర్యాగింగ్ కమిటీలు కళాశాలల్లో రికార్డులకు, గోడలకు పోస్టర్లకే పరిమితమవుతున్నాయి. అడ్మిషన్ల సమయంలో నేను ర్యాగింగ్‌కి పాల్పడను అని విద్యార్థులు ఇచ్చిన ప్రమాణపత్రాలు కాగితాలుగానే మిగిలిపోతున్నాయి. మరోవైపు ఈ విషసంస్కృతి అనునిత్యం అనేక విద్యాసంస్థల్లో విలయతాండవం చేస్తున్నా సదరు సంఘటనల్లో నేరస్తులను గుర్తించి చట్టపరంగా ఉన్నత విద్యాశాఖ అధికారులకు, పోలీసుల దృష్టికి తీసుకురావాల్సి న బాధ్యతను విద్యాసంస్థల యాజమాన్యాలు, నిర్వాహకులు చేపట్టడం లేదు. మరోవైపు బాసర ఐఐటి లాంటి శాస్త్ర సాంకేతిక విజ్ఞాన సంస్థలో అసలు పోలీసులు క్యాంపస్‌లో ప్రవేశించడానికే వీల్లేదనే విద్యార్థుల వైఖరి కూడా ర్యాగింగ్ ఉధృతిని పెంచుతుందనే సత్యాన్ని విస్మరించరాదు. ఇలాంటి ధోరణుల ఫలితంగా దేశవ్యాప్తంగా వేలాదివిద్యాసంస్థలలో పెద్ద సంఖ్యలో ర్యాగింగ్ జరుగుతున్నా కేవలం వందల సంఖ్యలో నేరాల రిపోర్టు జరుగుతుండడం ఒక ఎత్తైతే నమోదైన కేసులు సైతం చార్జ్‌షీట్ వరకు వెళ్లకుండా రాజకీయ ఒత్తిళ్లతో, ఉన్నత విద్యాశాఖ అధికారుల ఉదాసీనతతో సాధారణ హెచ్చరికలతో రాజీవైపు మళ్లిస్తున్న వైనం ఈ సమస్యకు ఆజ్యంపోస్తోంది.

**నీలం సంపత్**



అత్యున్నత నైతిక విలువలతో,ఉక్కు క్రమశిక్షణతో విద్యాభ్యాసాన్ని కొనసాగిస్తూ తమ తల్లిదండ్రుల కలలను నిజం చేసే క్రమంలో తాము ఎంపిక చేసుకున్న రంగంలో తమను తాము విజేతలుగా ఆవిష్కరించుకోవాల్సి న యువత చెడుసావాసంతో ర్యాగింగ్ పేరుతో వికృతచేష్టలకు పాల్పడుతూ తోటి విద్యార్థుల బలవన్మరణాలకు కారణంగా మారడానికి కారకులెవరు? తోటి విద్యార్థులను ప్రేమించే తత్వాన్ని అలవరచలేని విద్యాప్రణాళికవైఫల్యమా? విద్యాసంస్థల యాజమాన్యాలు,నిర్వాహకుల పర్యవేక్షణలోపమా? ప్రభుత్వాల నిర్లక్ష్యమా? వినోదం పేరుతో ర్యాగింగ్ సంఘటనలను తమచిత్రాల్లో నింపి విద్యార్థుల బుర్రలను విషతుల్యం చేస్తూ వారిని సదరు దురదృష్టకరమైన చర్యల పట్ల ఆకర్షితులయ్యేలా చేస్తున్న సినిమాలదా? సీరియళ్లదా? అశ్లీలాన్ని హింసను యువతకు అలవాటు చేస్తున్న దృశ్య,శ్రవణ మాధ్యమాలదా? సాంఘిక పర్యావరణానిదా? రాజకీయ అధికారంతో,డబ్బు అహంకారంతో ర్యాగింగ్ క్రీడకు పాల్పడుతున్న తమ పిల్లలను కట్టడి చేయలేని కొంత మంది సంపన్న వర్గాల తల్లిదండ్రులదా? ఇలా ఎందుకు జరుగుతోందనే ప్రశ్న జవాబులేని ప్రశ్నగా మిగిలిపోతున్న వైనం ఆందోళన కలిగిస్తోంది. సహనానికి, సహకారానికి, సంఘజీవనానికి, త్యాగానికీ, శాశ్వత చిరునామాగా నిలిచే యువతలో రాక్షసస్వభావాన్ని నింపుతున్న శక్తులెవరు?ర్యాగింగ్ సంఘటనలు జరిగినప్పుడు బాధితుల తల్లిదండ్రులు ఏడ్వడం సమాజం వారికి సానుభూతిని ప్రకటించినంత మాత్రాన ఈ సమస్య ఎలా పరిష్కారమవుతుంది? కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న తల్లిదండ్రుల, కుటుంబ సభ్యుల ఇంటర్వ్యూలతో బ్రేకింగ్ న్యూస్ ప్రసారంతో ఈ సమస్య ఎలా పరిష్కారమవుతుందో బోధపడడం లేదు. పదిహేనేళ్లుగా ర్యాగింగ్ కొనసాగుతూనే ఉంది. ఎయిమ్స్ లాంటి మెడికల్, నిట్, జేయన్‌టియు,ఐఐటి లాంటి ఇంజినీరింగ్, ఐఐయమ్ లాంటి మేనేజ్‌మెంట్ ఉన్నత వృత్తి విద్యాసంస్థల్లో సైతం ర్యాగింగ్ సంఘటనలు రిపీటెడ్‌గా కొనసాగుతున్నా వాటిని గుర్తించి రికార్డు చేసి చర్యల కోసం పైఅధికారులకు పంపకపోవడానికి ప్రధాన కారణం తమ విద్యాసంస్థల ఇమేజ్‌తగ్గి అడ్మిషన్లు రావనే భయమని చెప్పక తప్పదు.ర్యాగింగ్ ఆకృత్యాలను ఉన్నత విద్యాశాఖ వెన్నుదన్నుతో విద్యాసంస్థలు కప్పిపుచ్చుకోగలగడానికి కారణం అవన్నీ డబ్బున్నవాళ్ల యాజమాన్యంలో కొనసాగడం. ప్రభుత్వాలకు,యాజమాన్యాలకు మధ్యవున్న ప్రత్యేక సంబంధం. ఈ క్రమంలో నిన్నటికి నిన్న ఓ ఇంజినీరింగ్ కళాశాలలో ఓ విద్యార్థిపై మరోవిద్యార్థి మిత్రబృందంతో అత్యంత అమానవీయంగా ర్యాగింగ్ చేసిన సంఘటన సోషల్ మీడియాలో వైరలవుతున్న తర్వాత డ్యామేజ్ కంట్రోల్ చర్యల్లో భాగంగా యాజమాన్యం సదరు విద్యార్థిపై ర్యాగింగ్ కేసు పెట్టినప్పటికీ 24 గంటలు గడవకముందే బాధిత విద్యార్థి తననెవరూ ర్యాగింగ్ చేయలేదని అదంతా ఓ స్నేహపూర్వక సంవాదంలోభాగమనే ముక్తాయింపునిచ్చే మరో వీడియో సోషల్ మీడియాలో వైరలవడాన్నిబట్టి ర్యాగింగ్ భూతం మూలాలెక్కడున్నాయో సులభంగానే ఊహించవచ్చు.ఈ దేశంలోని అత్యున్నత విద్యాసంస్థల్లో కొన్ని ఆధిపత్య భావజాల ముష్కరముఠాల నేతృత్వంలో కొనసాగుతున్న అమానవీయ ర్యాగింగ్ సంఘటనలను నిరోధించాలంటే యాంటీర్యాగింగ్ చట్టాలను అన్నివిద్యాసంస్థలు ఎలాంటి రాజకీయ,అధికార ఒత్తిళ్లకు తావులేకుండా అమలుపరచాలి.అందులో భాగంగా ర్యాగింగ్ కమిటీలు,స్క్వాడ్‌లూ, సెల్‌లూ ఏర్పాటు చేయాల్సిందే. ర్యాగింగ్ నేరాన్ని భారత శిక్షాస్మృతిలో చేర్చి నాన్ బెయిలబుల్ నేరంగా పరిగణిస్తూ నేరస్తులను కఠినంగా శిక్షించాల్సిందే. అన్ని విద్యాసంస్థలలో విద్యార్థుల కదలికలను తెలుసుకోవడానికి కళా శాలల్లో లైబ్రరీ, హాస్టళ్లు, ఇతర ముఖ్యప్రదేశాలలో సిసిటివి నిఘాని ఏర్పాటుచేయాలి. ర్యాగింగ్‌కు పాల్పడే వారిపై చర్యలు, శిక్షల వివరాలతో విస్తృతంగా ప్రచారం చేయాలి. విద్యాసంస్థలో జరిగే ప్రతి ర్యాగింగ్ సంఘటన యాంటీ ర్యాగింగ్ కమిటీ నోటీసులోకి తీసుకురావాల్సి న బాధ్యతను విద్యాసంస్థల నిర్వాహకులు తు.చ తప్పకుండా తీసుకురావడం ద్వారా దానిపై సమగ్రవిచారణ జరిపి నేరస్తులను శిక్షించే బాధ్యతను పోలీసు న్యాయశాఖకు అప్పగించాల్సిందే. ఉన్నత విద్యాసంస్థలు ర్యాగింగ్‌తో తమ ఇమేజ్ పాడైపోతుందనే స్వార్థంతో,ఫలితంగా అడ్మిషన్లు తగ్గిపోతాయనే భయంతో, మరోవైపు తమసంస్థ అవసరాలకోసం రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గుతూ స్వల్ప కాలిక సస్పెన్షన్లూ,హెచ్చరికలూ,రాజీ బేరాలతో పొద్దుగడిపితే ఈ ర్యాగింగ్ రావణకాష్టం మండుతూనే ఉంటుంది. ఆ మంటల్లో ఉన్నత విద్యాభ్యాసంతో మహోన్నతమైన భవిష్యత్తును నిర్మించు కుంటామని కలలగంటూ క్యాంపస్‌లోకి వచ్చిన విద్యార్థులు మాడిమసైపోకతప్పదు. ఆ మారణహోమాన్ని ఆపడానికి ప్రభుత్వాలు, ఉన్నత విద్యాశాఖ, న్యాయవ్యవస్థ, పోలీసులు సమీకృత న్యాయాత్మక చర్యలు తీసుకోవాలి. ●

# మూడు ఈశాన్య రాష్ట్రాల ఫలితాలు ప్రతిపక్షాలకు ఆత్మశోధన అవకాశం

**గుంటూరు కల్చరల్, మార్చి 4,ప్రభాతవార్త :** ఈశాన్య రాష్ట్రాల ఎన్నికలను బిజేపితో పోలిస్తే కాంగ్రెస్ తదితర ప్రతిపక్షాలు సీరియస్‌గా తీసుకోలేదని,ప్రధాని మోదీ,కేంద్రహోమంత్రి అమిత్‌షాలు ఒక దీర్ఘకాలిక వ్యూహంతో పట్టుదలతో పనిచేసి విజయం సాధించారని చెప్పవచ్చని అవగాహన సంస్థ ఆధ్వర్యంలో మూడు ఈశాన్య రాష్ట్రాల ఎ న్నికల ఫలితాలపై జరిగిన విశ్లేషణ కార్యక్రమంలో పాల్గొన్న మేధావులు,విశ్లేషకులు అభిప్రాయపడ్డారు.న్యాయవాది అవధానుల శ్రీహరి మాట్లాడుతూ ఒకరకంగా ఈ ఫలితాలుప్రతిపక్షాలకు ఆత్మశోదన అవకాశమని ప్రత్యర్థి బలవంతుడైనప్పుడు ప్రత్యామ్నాయ వ్యూహాలు, అజెండాలు లేకుండా సవాలు చేస్తే శృంగభంగం తప్పదని అర్థం చేసుకోవాలన్నారు.విశ్లేషణ కార్యక్రమంలో విద్యావేత్త ఆర్.వి.సింగరయ్య,అనంతరామయ్య,మూర్తి,వెంకటరత్నం ప్రసంగించారు.

గుంటూరు వార్త











శనివారం విశాఖపట్నంలో 'గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్-2023 రెండవ రోజు చిత్రమాలిక (గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి)

# అరకొర నిధులతో ముస్లిం బరేట్ గ్రౌండ్స్

:మొహమ్మద్ నశీర్ విమర్శ

**గుంటూరు, మార్చి 4, ప్రభాతవార్త ప్రతినిధి:** ముస్లీం పెద్దలపండుగ ఈనెల 7న 'షబేబరాత్' సందర్భంగా సిటీలోని గుంటూరు బస్టాండ్ వెనుక ఉన్న పాత గుంటూరు కబ్రిస్టాన్, సంగడిగుంట



పెద్ద కబ్రిస్తాన్ ముస్లిం మతపెద్దలు , తెదేపా నేతలతోకలిసి గుంటూరు తూర్పు నియోజకవర్గ తెదేపా ఇన్‌చార్జి, పార్టీ జాతీయ అధికార ప్రతినిధి మొహమ్మద్ నశీర్ సందర్శించారు. ఈసందర్భంగా నశీర్ మాట్లాడారు. ముస్లీంకుల సంబంధించిన కబురస్థానులకు అరకొర నిధులు మంజూరుచేసి కంటి తుడుపు చర్యగా తూతూ మంత్రంగా పనులు ప్రభుత్వం యంత్రాంగం ముందుకు సాగిస్తునటుటవంటి పరిస్థితి ఏర్పడిందనాన్రు. ఒక ప్రణాళికా బద్ధమైన నిధులు గానీ, అభివృద్ధి కానీ కానరాని దుస్థితి ఉందన్నారు. అయితే నశీర్‌కు ఫోన్‌లో కాంట్రాక్టర్లు అధికారులతో మాట్లాడుతూ, గుంతలు సక్రమంగా సరిచేసి అదనంగా అమర్చాలని , పెయింట్ పనులు త్వరిత గతిన పూర్తిచేయాలని హెచ్చరించారు. కార్యక్రమంలోపట్టణ ముస్లీంమత పెద్దలు, స్థానికులు తదితరులు మాట్లాడారు.

# విఐటి-ఏపీ విశ్వ విద్యాలయంలో ఘనంగా ప్రారంభమైన విటోపియా-2023

**తుళ్ళూరు, మార్చి4, ప్రభాతవార్త:** విటోపియా 2023 వార్షిక క్రీడల, సాంస్కృతిక ఉత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం 9 గంటలకు వసుదైకం అనే వివిధ రాష్ట్రాల సంస్కృతిని ప్రతిబింబించే సాంప్రదాయ ర్యాలీతో ప్రారంభమైంది. అనంతరం అంతర్జాతీయ పారా ఒలింపిక్స్‌కు



వాలీబాల్ జట్టు పోటీ నిర్వహించారు. ఈ పోటీలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు ఒక జట్టుగా ప్రపంచ పారా వాలీబాల్‌లో ఇండియా తరఫున ఆడనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పారా ఒలింపిక్స్ ఇండియా, వాలీబాల్ ఫెడరేషన్ అధ్యక్షులు చంద్రశేఖర్ హాజరయ్యారు. ఆయనతో పాటు అర్జున అవార్డు గ్రహీత పద్మశ్రీ గిరిషా, ధ్యాన్‌చంద్ అవార్డు గ్రహీత సుక్వీర్ సింగ్‌లు వచ్చారు. ఈ సందర్భంగా ప్రపంచ పారా వాలీబాల్‌కు జట్టును ఎంపిక చేశారు. అనంతరం జరిగిన స్టాండప్ కమెడియన్స్ రాజశేఖర్ మామిడన్నా, ఆకాష్ గుప్తా కార్యక్రమం అందరిని అలరించింది. ఈ కార్యక్రమంలో విఐటి ఏపీ వైస్ ఛాన్సలర్ కోటారెడ్డి, రిజిస్ట్రార్ జగదీష్ చంద్ర, విటోపియా కన్వెనర్ సుధాకర్, స్టూడెంట్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ అనుపమ పాల్గొన్నారు.

# యువగళం పాదయాత్రలో నారా లోకేష్‌ను కలిసిన తోకల రాజవర్ధన్

**తుళ్ళూరు, మార్చి4, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర శనివారం 34వ రోజు పుంగనూరు నియోజకవర్గం కొక్కువారిపల్లెలో ప్రారంభమవ్వగా నారా లోకేష్‌ను తాడికొండ నియోజకవర్గ టీడీపీ నేత తోకల రాజవర్ధన్ కలిశారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న తోకల



రాజవర్ధన్‌ను నారా లోకేష్ శాలువాతో సత్కరించారు. పార్టీ అభివృద్ధికి ఇదే విధంగా కృషి చేయాలని నారా లోకేష్ అభినందించారు. అనంతరం లోకేష్‌తో కలిసిపాదయాత్రలో అడుగులు వేశారు. ఈ కార్యక్రమంలో తోకల రాజవర్ధన్ వెంట టీడీపీ సీనియర్ నేత రాయపాటి శ్రీనివాసరావు ఉన్నారు.

# దుర్గి శిల్పం అద్భుతం

: కేంద్రమంత్రి నితిన్ గడ్కరి

**దుర్గి, మార్చి4, ప్రభాతవార్త :**

దుర్గి శిల్పులు తయారు చేసిన శిల్పం అద్భుతంగా ఉందని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి అన్నారు. విశాఖ పట్నంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పెట్టుబడి శిఖరాగ్ర సమావేశ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన దుర్గి శిల్పకళ స్టాల్‌ను కేం ద్ర మంత్రి నితిన్‌గడ్కరి, రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి సందర్శించారు. అక క్కడున్న శిల్పాలను చూసి ఎంతో అద్భుతంగా ఉన్నాయని వీటిని తయారు చేసిన శిల్పులను అభినందించారు. ఆంధ్రుల



శిల్పకళ అనగానే దుర్గి గుర్తుకొచ్చేలా శ్రీనివాసాచారి అద్భుత శిల్పాలను సృష్టిస్తున్నారని కొనియాడారు. ప్రపంచ దేశాల నుంచి వచ్చిన అనేకమంది ప్రతినిధులు శిల్ప స్టాల్‌ను సందర్శించి పల్నాటి శిల్పకళ నైపుణ్యం పట్ల ముగ్ధులయ్యారు. దుర్గి శిలా ్పలను విదేశాలలో మార్కెటింగ్ చేసే అవకాశాలను పరిశీలిస్తామన్నారు.

# లారీ - కారు ఢీ కొని ఇద్దరు మృతి

**సత్తెనపల్లి, మార్చి 4 ప్రభాతవార్త :** మండలంలోని రామకృష్ణాపురం సమీపంలో నందిగామ వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఇరువురు మృతిచెందారు. గ్రామీణ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతుల వివరాలు సేకరించారు. సత్తెనపల్లికి చెందిన రాజ్యలక్ష్మి, సురేష్‌గా వారిని గుర్తించారు. సత్తెనపల్లి వైపు నుండి గుంటూరు వైపు కారులో వెళ్తుండగా నందిగామ వద్ద ఆటోనగర్ వస్తున్న లారీ కారును ఢీకొంది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న రాజ్యలక్ష్మితో



పాటు ఆమె మేనల్లుడు సురేష్ కారులో ఇరుక్కుపోయి మృతిచెందారు. ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. రాజ్యలక్ష్మి కొమెరపూడి జెడ్పీ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పని చేస్తున్నారు. హైస్కూల్ వదిలిపెట్టిన తర్వాత ఆమె మేనల్లుడు రోజూ కారులో ఆమెను తీసుకువస్తుంటాడు.

## జిజిహెచ్ వద్ద పేదలకు భారీ అన్నదానం

గుంటూరు, మార్చి 04,ప్రభాతవార్త : గుంటూరు ప్రభుత్వ సమగ్రాసుపత్రి వద్ద రోగుల బంధువులకు భారీ అన్నదాన కార్యక్రమం జరిగింది. ముప్పా సీతార ప్రథమ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని చిన్నారి తల్లిదండ్రులు స్థానిక బ్రాడీపేట షిర్డిసాయి అంధుల పాఠశాల్లో అంధ విద్యార్థులకు భోజన సదుపాయం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు చేవ ఉమా మాట్లాడుతూ సమాజం పంత తమవంతు బాధ్యత రానున్న కాలంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో రేజేటి రామకృష్ణ(అర్‌ఆర్‌కె క్యాటరింగ్) తిరుమలశెట్టి శ్రీను, తులసీ, రమణ, కొమాండూరి నరేంద్ర, రేజేటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఫార్మసీ కళాశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మార్చి 4,ప్రభాతవార్త :** ఫార్మసీ కళాశాలలో పూర్వవిద్యార్థుల సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.రాజశేఖర్ పాల్గొని ప్రసంగిస్తూ విద్యార్థి దశ నుండి మిత్రులతో తత్సంబంధాలు ఏర్పరచుకోవడం అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. జీవితంలో ధన సంపాదనే ముఖ్యంకాదని, మానసిక ఆరోగ్యానికి మంచి కుటుంబ వ్యవస్థ ఏర్పరచుకోవడం అవసరం అన్నారు. విశిష్ట అతిథిగా రిజిస్ట్రార్ ఆచార్య వి.కరుణ ప్రసంగిస్తూ సీనియర్ విద్యార్థుల జీవితంలో మంచి స్థానాన్ని సంపాదించి జూనియర్ విద్యార్థులకు చేయూత నివ్వాలని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ప్రమీలారాణి మాట్లాడుతూ ఇటువంటి సమ్మేళనాలు యూనివర్సిటీ ఉన్నతికి దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో సిడిసి డీన్ కె.మధుబాబు, పూర్వవిద్యార్థుల సంఘం కో-ఆర్డినేటర్ డాక్టర్ సిహెచ్ సృజన, రవిశంకర్‌రెడ్డి, అన్నపూర్ణ, డాక్టర్ కె.సుజాత్, మస్తానమ్మ, డాక్టర్ రవి, గాయత్రి, రమ్య, విజయకిషోర్, ప్రవల్లిక పూర్వవిద్యార్థులు హెటిరోస్ డిప్యూటీ మేనేజర్ డాక్టర్ వి.ఎస్.ఎస్.మూర్తి, స్టాండర్డ్ చార్టర్డ్ బ్యాంక్, రిలేషన్‌షిప్ మేనేజర్ సాయిరామ్, బోము వ్యన్ డాక్టర్ రెడ్డిస్‌లో సైంటిస్ట్, టీకిషోర్, ఆసెంచ్యూర్, ముహూర్‌ఫైయాజ్ అహ్మద్, అల్ఫా లాబొరేటరీస్, మార్కెటింగ్ మేనేజర్ షేక్ నూరుల్లా తదితరులు పాల్గొన్నారు.





# ఆయుర్వేదం భారతీయుల జీవన నాదం

**గుంటూరు కల్చరల్, మార్చి 4,ప్రభాతవార్త :** మన సంస్కృతి సాంప్రదాయాల్లో భాగమైన ప్రాచీన ఆయుర్వేదం భారతీయుల జీవన విధానంలో భాగమైందని ఆంధ్రప్రదేశ్ పశుసంవర్ధక శాఖ



ఓఎస్డీ,డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ యుగంధర్ పేర్కొన్నారు.శనివారం స్థానిక బ్రాడీపేటలోని ఓ హోటల్లో ప్రముఖ ఆయుర్వేద వైద్య నిపుణులు డాక్టర్ బృందావనం రాధాకృష్ణమూర్తి రచించిన ఆయుర్వేద చికిత్సా కరదీపిక పుస్తకాన్ని దేవాదాయ శాఖ సహాయ కమీషనర్ మహేశ్వరరెడ్డి,యుగంధర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మహేశ్వరరెడ్డి మాట్లాడుతూ అలోపతి వైద్యం అభివృద్ధి చెందినప్పటికీ ఆయుర్వేధానికి ప్రత్యేక స్థానముందన్నారు.యుగంధర్ మాట్లాడుతూ ఆయుర్వేదం వ్యాధి మూలలపై పనిచేసి దీర్ఘకాల ఆరోగ్య సమస్యల నుండి విముక్తి కల్పిస్తుందన్నారు.డాక్టర్ బృందావన ం రాధాకృష్ణమూర్తి ఎందరో పేదలకు ఉచిత వైద్యసేవలందించి నగర ప్రజల ప్రశంసలందుకున్నారని కొనియాడారు.అనంతరం డాక్టర్ రాధాకృష్ణమూర్తి సామ్రాజ్యం దంపతుల్ని ఘనంగా సత్కరించారు.సమావేశానికి హిందూ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ దీక్షితులు అధ్యక్షత వహించారు.కార్యక్రమంలో డాక్టర్ దీవి హరిప్రసాద్,జంధ్యాల వెంకట రామలింగేశ్వర శాస్త్రి,సిరిపురపు శ్రీధర్,రొంపిచర్ల శేషాచార్యులు,డాక్టర్ బృందావనం రాజేష్,మేడూరి శ్రీనివాసమూర్తి,డాక్టర్ నారాయణ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# 11వ పీఆర్సీ కమిటీ రిపోర్ట్ లేకుండా ప్రభుత్వంతో చర్చలకు వెళ్ళిన నాయకులు ఉద్యోగలోకానికి క్షమాపణ చెప్పాలి


**గుంటూరు విద్య, మార్చి 4,ప్రభాతవార్త :** ఉద్యోగుల హక్కులు కాపాడతామని కాపలాకాస్తామని భరోసా ఇస్తామని ప్రభుత్వం దగ్గర ఓడలు పొందిన నాయకులు సాధించిందేమో చెప్పలేని పరిస్థితిలో ఉండి మరలా రాబోయే 12వ పీఆర్సీకి మేమే నాయకులమని ట్రిక్ ్స,జిమిక్స్ చేస్తున్న నాయకులు ముందుగా ఉద్యోగ లోకానికి క్షమాపణ చెప్పాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వినుకొండ రాజారావు గుంటూరులో విలేకరుల సమావేశంలో స్పష్టంచేశారు.నాయకులకు ఉద్యోగుల హక్కుల సాధన లక్ష్యంగా ఉండాలని



ప్రభుత్వంలో భాగమైనటువంటి ఉద్యోగుల హక్కులను,ఆత్మగౌరవాన్ని కాపాడాలంటే నాయకులకు ఉండాల్సింది చిత్తశుద్ధి అని అన్నారు.గతంలో నాయకులకు ఉద్యోగుల సంక్షేమమే ధ్యేయంగా ఉండేదని,11వ పీఆర్సీ లో నాయకులు ప్రభుత్వంతో చర్చలకు వెళ్ళినవారు భిన్న ధ్రువాలుగా,నాలుగు స్తంభాలాట ఆడి ఆధిపత్య పోరులో చాంపియన్‌షిప్ పొందడానికి ఆరాట పడ్డారే గానీ పోరాటం లేదని స్పష్టంచేశారు.ఉద్యోగుల హక్కులు సాధించాల్సిన నాయకులు లక్ష్యం మరిచారని,ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కావాలంటే తప్పనిసరిగా ప్రభుత్వానికి ఉద్యోగులకు సత్సంబంధాలు ఉండాలని కోరారు.అంతిమంగా చర్చల ద్వారానే సాధ్యమని,అలా కాకుండా ప్రభుత్వానికి ఉద్యోగుల దూరాన్ని పెంచే నాయకులు విధానం మారాలని పేర్కొన్నారు.రాబోయే 12వ పీఆర్సీ కైనా నాయకులందరూ ఒకతాటిపైకి వస్తారని ఆశిస్తున్న ఉద్యోగుల ఆశలు అడియాశలయ్యే విధంగా నాయకులు వ్యవహరిస్తున్నారని ఈ పరిణామం వల్ల ఉద్యోగులకు ఇబ్బందులే కానీ మేలు జరగదని ఇప్పటికైనా నాయకులు ఉద్యోగులకు మేలు చేసే ఆలోచనలను చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వినుకొండ రాజారావు కోరారు.రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ టి.శ్రీనివాసులు,జిల్లా నాయకులు కోట నారాయణ మూర్తి,వి.శ్రీనివాసరావు,నన్నపనేని భాస్కర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

**శ్రీ త్రికోటేశ్వరస్వామి వారి దేవస్థానం, కోటప్పకొండ క్షేత్రము,**

నరసరావుపేట మండలం, పల్నాడు జిల్లా.



బహిరంగ వేలం, టెండర్ మరియు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన

**మూడవ పిలుపు**

పల్నాడు జిల్లా, నరసరావుపేట మండలం, కోటప్పకొండ క్షేత్రములో వేంచేసియున్న శ్రీ త్రికోటేశ్వరస్వామి వారి దేవస్థానమునకు సంబంధించి 2023-2024 ఆర్థిక సంవత్సరమునకు వివిధ వసతులకు హక్కులు పొందుటకు గాను బహిరంగవేలం, టెండర్ మరియు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా ది.14-03-2023 మంగళవారం ఉదయం గం.10.00 లకు శ్రీ క్షేత్రము దేవస్థానం కార్యాలయం వద్ద నిర్వహించబడును.

ఇతర వివరములకు వెబ్‌సైట్‌లో WWW.apeprocurement.gov.in లాగిన్ అవ్వండి.

కోటప్పకొండ క్షేత్రము ది.03-03-2023 — కార్యనిర్వహణాధికారి

## ఘనంగా ఎట్రాక్టివ్ ఎటైర్ కార్యక్రమం



**పొన్నూరు, మార్చి 4,ప్రభాతవార్త:** స్థానిక నారాయణ ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో ఎజిఎం కె.వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో భారతదేశ వివిధ రాష్ట్రాల యొక్క సంస్కృతి సంప్రదాయాల పట్ల అవగాహన కల్పించేందుకు ఎట్రాక్టివ్ ఎటైర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు వివిధ రాష్ట్రాల వస్త్రధారణతో అలరించారు ఆయా రాష్ట్రాల సంస్కృతి, సంప్రదాయాలు, ఆహారపు అలవాట్లు, ప్రత్యేకతలను ప్రదర్శించారు.ప్రిన్సిపాల్ జి.శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ భారతదేశంలో ఏ రాష్ట్రానికి వెళ్ళిన ఆ ప్రాంత సంస్కృతి సంప్రదాయాలను తెలుసుకొని మెలిగేలా ఉండాలని మన దేశం భిన్నత్వంలో ఏకత్వపు ఔన్నత్యాన్ని గూర్చి తెలియజేశారు. కార్యక్రమంలో యస్‌యస్‌టిపి. జీవన్‌బాబు, తెజస్వి తదితరులు పాల్గొన్నారు.

## యువగళానికి తరలి వెళ్లిన టిడిపి నాయకులు

**పొన్నూరు, మార్చి 4,ప్రభాతవార్త:** టిడిపి యువ నాయకుడు నారా లోకేష్ నిర్వహిస్తున్న యువగళం పాదయాత్రకు పొన్నూరు నుంచి పెద్ద ఎత్తున టిడిపి నాయకులు తరలి వెళ్లారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ నిర్వహిస్తున్న పాదయాత్రకు మద్దతుగా వెళ్ళినట్లు నాయకుల చెప్పారు. యువగళం పాదయాత్రకు వెళ్తున్న నాయకులకు మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ మద్దుతు తెలిపారు. రానున్న ఎన్నికల్లో టిడిపి తప్పని సరిగా అధికారంలోకి వస్తుందన్నారు. నారా లోకేష్ పాదయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. ప్రజలు స్వయంగా కలుసుకొని వారి సాధక బాధలు చెప్తున్నారన్నారు. ప్రజల వినతులను నారా లోకేష్ సావధానంగా వింటూ అధికారంలోకి వస్తే చేసి చూపిస్తామని వారికి భరోసా ఇస్తున్నారన్నారు. యువగళం పాదయాత్రను ప్రభుత్వం అడ్డుకొనేందుకు వివిధ రకాలుగా ఆటంకాలు సృష్టించిందన్నారు. అయినప్పటికీ నారా లోకేష్, టిడిపి నాయకులు మొక్కవోని విశ్వాసంతో పాదయాత్రలను విజయవంతంగా నిర్వహిస్తున్నారన్నారు. నారా లోకేష్ పాదయాత్రతో వైకాపా నాయకుల్లో వణుకు పుడుతుందన్నారు. తరలి వెళ్లినవారిలో బండ్లమూడి బాబూరావు, పఠాన్ అహ్మద్‌ఖాన్, బొర్రు రామారావు, గరిగంటి సాయిబాబు, తోటకూర నరేష్, యరసాని శ్రీరామమూర్తి, పఠాన్ ఫిరోజ్‌ఖాన్ తదితరులున్నారు.

## నాణ్యమైన పెట్రోలు వినియోగదారులకు అందించాలి

**- తహశీల్దార్ ఎస్. శ్రీకాంత్ కేదార్‌నాథ్**



**పొన్నూరు, మార్చి 4,ప్రభాతవార్త:** వినియోగదారులకు నాణ్యమైన పెట్రోలును అందించాల్సిన బాధ్యత పెట్రోలు బంకుల యజమానులపై ఉందని తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్‌నాథ్ ఆదేశించారు. పట్టణంలోని పలు పెట్రోలు బంకుల్లో శనివారం జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తనిఖీలు నిర్వహించారు. నాణ్యతాలోపంతో పెట్రోలు సరఫరా, తూకాల్లో అవకతవకలు వంటి విషయాలపై పలు ఫిర్యాదులు జిల్లా ఉన్నతాధికారులకు అందడంతో ఈ తనిఖీలు చేపడుతున్నట్లు తెలిసింది. పెట్రోలు బంకుల నిర్వాహకులు నాణ్యతలేని పెట్రోలు, తూకాల్లో మోసాలు వంటి వాటికి పాల్పడితే లైసెన్సులు రద్దు చేస్తామన్నారు. పెట్రోలు బంకుల్లో వినియోగదారులకు కల్పిస్తున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకొన్నారు. ఫైర్ ఎక్విప్‌మెంట్‌లు ఉన్నాయా..?లేదా...? నిబంధనలు సక్రమంగా అమలు చేస్తున్నారా..? అనే విషయాలను పరిశీలించారు. తహశీల్దార్ వెంట మండల సర్వేయర్ అడపాల సత్యనారాయణ తదితరులున్నారు.

## సైన్స్ ప్రయోగాల ద్వారా విజ్ఞానం

**- మండల విద్యాశాఖాధికారి రుద్రపాటి శోభాచంద్**

**పొన్నూరు, మార్చి 4,ప్రభాతవార్త:**

సైన్స్ ప్రయోగాలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో విజ్ఞానాన్ని పెంపొందించవచ్చని మండల విద్యాశాఖాధికారి రుద్రపాటి శోభాచంద్ అన్నారు. స్థానిక వేద హైస్కూల్‌లో శనివారం సైన్స్ ఎక్స్‌పోను ఎంఈవో ప్రారంభించారు. ఈ సందర్భంగా శోభాచంద్ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగివున్న ప్రతిభను వెలికితీసేందుకు సైన్స్ ప్రయోగాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. పాఠశాలల్లో సైన్స్ ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేయడం ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత పెరుగుతుందన్నారు. పుస్తకాల్లో చదివిన జ్ఞానాన్ని ప్రయోగాల ద్వారా పూర్తిస్థాయిలో తెలుసుకొంటారన్నారు. సైన్స్ అభివృద్ధి చెందితే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. విద్యార్థుల అభిరుచులకు అనుగుణంగా తల్లిదండ్రులు నడవాలన్నారు. విద్యార్థులు కూడా తల్లిదండ్రుల ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. విద్యార్థులు వివిధ రకాల వేషధారణలతో ఆహుతులను మెప్పించారు. కార్యక్రమంలో వేద హైస్కూల్ డైరెక్టర్ అంబటి వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ అంబటి ఏడుకొండలు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏపి నెంబర్‌వన్‌గా ఎదగబోతోంది

**- ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య**

**పొన్నూరు, మార్చి 4,ప్రభాతవార్త:**

ప్రపంచంలోనే ఆంధ్రప్రదేశ్ నెంబర్ వన్ రాష్ట్రంగా ఎదగబోతోందని, అందుకు నిదర్శనం విశాఖలో జరిగిన గ్లోబల్ ఇన్వెస్టర్ల సమ్మిట్ అని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. స్థానిక వైకాపా కార్యాలయంలో శనివారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. పెట్టుబడులకు ఏపి అనువైన ప్రదేశం అనే ఉద్దేశంతోనో వివిధ ప్రాంతాలకు, దేశాలకు చెందిన దిగ్గజ కంపెనీలో మీట్‌లో పాల్గొన్నాయన్నారు. వీటన్నింటికి మించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అంటే ఒక నమ్మకం కూడా కారణమన్నారు. మన రాష్ట్రంలో 11.48శాతం అభివృద్ధి రేటు ఉందన్నారు. భారత దేశంలోనే ఏపి పెట్టుబడులకు అనువైన రాష్ట్రంగా వివిధ రకాల వ్యాపార



దిగ్గజాలు భావిస్తున్నాయన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతిని దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి వ్యాపార, వాణిజ్య వేత్తలకు ఆహ్వానం పలికారన్నారు. విశాఖలో జరిగిన సమ్మిట్ ద్వారా రాష్ట్రానికి రూ.13లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు, ఆరు లక్షల మందికి ఉద్యోగావకాశాలు రానున్నాయన్నారు. ఏపి వనరులను గత ప్రభుత్వాలు సమర్ధవంతంగా వినియోగించలేకపోయాయన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు రానివ్వకుండా ప్రతిపక్షాలు విశ్వ ప్రయత్నాలు చేశాయన్నారు. రానున్న రోజుల్లో ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలుస్తుందన్నారు. అమర్ రాజా బ్యాటరీలను తలదన్నే విధంగా కంపెనీలు రాష్ట్రానికి వస్తున్నాయన్నారు. రాష్ట్రంలో కంపెనీలు ఏర్పాటు చేసేవారికి అవసరమైన అన్ని అనుమతులను 21రోజుల్లో ఇచ్చే విధంగా ముఖ్యమంత్రి చర్యలు తీసుకొంటున్నారన్నారు. గత ప్రభుత్వాలు స్వార్థం కోసం పనిచేశాయన్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయడంలో చూపించిన శ్రద్ధ రాష్ట్రాభివృద్ధిలో పెట్టలేకపోయారన్నారు. చంద్రబాబునాయుడు అబద్దాలతోనే నిరంతరం ప్రజలను మోసం చేశారన్నారు. విశాఖ ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ కాబోతుందని, ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి త్వరలోనే విశాఖ నుంచి పాలన చేస్తారన్నారు. టిడిపి గతంలో చేసిన ఎంఓయూలు ప్రజలను మోసం చేసే ఎంఓయూలాన్నారు. జగన్మోహనరెడ్డి 650పైగా ఎంఓయూలు చేయడం జరిగిందన్నారు. విశాఖలో జరిగిన సమ్మిట్ విజయవంతం కావడానికి కృషి చేసిన ముఖ్యమంత్రి, ఇతర అధికారులకు ఎమ్మెల్యే కిలారి కృతజ్ఞతలు, అభినందనలు తెలిపారు. సమావేశంలో నాయకులు బొద్దులూరి రంగారావు, గేరా సంజీవ్, కొల్లేరు శ్రీనివాసరావు, కందుల వెంకట సుబ్బారావు,ఎంపిటిసి నాగరాజు, సర్పంచి నాగరాజు,నయాంబాషా, మల్లెల రాజు, షేక్ మహ్మద్(మాము),అంబటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

## వైకాపా పాలనలో జనం బ్రతికేదెట్లా

**తెలుగు మహిళల ఆగ్రహం**

**తెనాలి, మార్చి 4, ప్రభాత వార్త :** రాష్ట్ర ప్రజల జీవితాలు మారిపోతాయంటూ తన పాలన తీరును తానే ప్రశంశించుకుంటున్న ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి పాలనలో సామాన్య, మధ్య తరగతి ప్రజలు బ్రతుకుతీరు అగమ్యఘోచరంగా మారుతుందని ధరల స్థిరీకరణ విషయం ఈ పాలకులకు పట్టదా అంటూ తెలుగు మహిళలు ఆగ్రహించారు. పెరిగిన నిత్యావసర ధరలు ఒకవైపు, ప్రజలను ఒణికిస్తుంటే మరోవైపు గ్యాస్ ధరను రూ.50లు పెంచిన క్రమంలో ఆ అంశం మాది కాదంటూ రాష్ట్ర పాలకులు అనుసరించే తీరు వెగటు పుట్టిస్తుందని స్థానిక తెలుగుదేశం పార్టీ మహిళా నాయకులు శనివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో తమదైన పందాలో గళం విప్పారు. రైతులకు ప్రధాన మంత్రి నరేంద్రమోదీ పిఎం కిసాన్ సహాయాన్ని బట్టన్ నొక్కి ప్రారంభించిన తరువాత తగుదునమ్మా అంటూ తెనాలి వచ్చి అవే నిధులు విడుదలంటూ బటన్ నొక్కడం అదేదో తానిస్తున్నట్లుగా ప్రజలను మభ్యపెట్టడం తప్ప రాష్ట్ర ప్రజలకు జగన్మోహనరెడ్డి పాలనలో ఎటువంటి ప్రయోజనం లేదన్నారు. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలను స్థిరీకరించే విషయంలో పాలకులకు చిత్తశుద్ధి లేదని ఎద్దేవ చేశారు. పెట్రోల్, గ్యాస్ ధరలు కేంద్రం పెంచుతుందని చెప్పుకునే జగన్ ఈ విషయంపై కేంద్రంపై ఒత్తిడి తెచ్చి ధరల స్థిరీకరించవచ్చు కదా అని ప్రశ్నించారు. తన స్వంత ప్రయోజనాల కోసం ఢిల్లీ వరకు వెళ్ళి ప్రధానికి వంగి వంగి నమస్కారాలు చేసి తన పబ్బం గడుపుకోవడం తప్ప రాష్ట్ర ప్రజలకు చేస్తున్న మేలేమీ లేదన్నారు. 25మంది ఎంపిలను గెలిపిస్తే ప్రత్యేక హోదా తెస్తామని చెప్పి ప్రగ్భాలు పలికిన ముఖ్యమంత్రి ఆ విషయం ప్రస్తావనే లేకుండా వ్యవహరిస్తున్నారని, కనీసం ధరలు తగ్గించే విషయంలోనైనా ప్రజలకు మేలు చేసే ఈ పాలకులకు లేదని, ఇందుకు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. అధికారంలోకి వచ్చాక అన్ని పార్టీల ప్రజలకు జగనే ముఖ్యమంత్రి అన్న విషయం మరచి పార్టీల మధ్య విబేదాలతో ప్రజలను ఇబ్బందులకు గురి చేసే తీరు సమంజసం కాదన్నారు. నాడు చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా డ్వాక్రా సంఘాలను సృష్టించారని, అదే సమయంలో ప్రతి ఇంటికి కట్టెలపోయి నుండి విముక్తి కల్పించి దీపం పధకం ద్వారా గ్యాస్ పొయ్యిలు సబ్సిడీ గ్యాస్‌తో అందించిన విషయం మరువలేనిదన్నారు. రాష్ట్రంలోని మహిళలను తన అక్కా చెల్లుళ్ళుగా సంబోదించే జగన్‌కు పెరిగిన నిత్యావసర ధరలను తగ్గించే ప్రయత్నం చేయకుంటే ఆ అక్కా చెల్లెళ్ళే ఇంటికి సాగనంపుతారని గుర్తించాలన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గ టిడిపి అంగన్‌వాడీ విభాగం అధ్యక్షురాలు కొండా రమాదేవి, నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు పరుచూరి రమ్య, పట్టణ తెలుగు మహిళా అధ్యక్షురాలు దేవినేని రమాదేవి, కౌన్సిలర్ దివి అనిత, గడ్డిపాటి సీతారత్నం, దంటు కామేశ్వరి, బొలినేని జ్యోతి, మీనా, అరుణ, ఆశా తదితరులు పాల్గొన్నారు.



## షాదీ ఖానా నిర్మాణానికి మంజూరు పట్ల ముస్లిం సోదరుల హర్షం



**తెనాలి, మార్చి 4, ప్రభాత వార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి తెనాలి పర్యటనలో ముస్లిం, మైనార్టీ సోదరులకు షాదీఖానా నిర్మాణ నిమిత్తం రూ.4కోట్లు నిధులు ప్రకటించడం హర్షణీయమని మున్సిపల్ ఛైర్‌పర్సన్ సయ్యద్ ఖాలేదా నసీమ్ అన్నారు. శనివారం స్థానిక వైసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముస్లిం సోదరుల సమావేశంలో సిఎం జగన్, లోకల్ శివన్న చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. నియోజకవర్గంలో ముస్లిం మైనార్టీలకు వైఎస్ఆర్ ప్రభుత్వం అందిస్తున్న సహకారం ప్రోత్సాహం హర్షణీయమని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గోల్డ్ రహిమ, జెడి జిలాని, మస్తీ అల్లా ఉద్దీన్, ఈద్గా ప్రెసిడెంట్ గౌస్, షేక్ షబ్బీర్, డాక్టర్ మహ్మద్ రియాజ్‌ఖాన్, షేక్ మీరావలి, పెచ్చింగ్ సుభాని, తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న కాలనీల పనులను వేగ వంతం చేయాలి



**తెనాలి, మార్చి 4, ప్రభాత వార్త :** మండలంలోని పెదరావూరు, జగ్గడిగుంటపాలెం, నేలపాడు, బుర్రిపాలెం లే ఔట్లలో నిర్మాణంలో ఉన్న జగనన్న కాలనీల గృహాల పనులను అనుకున్న సమయానికి పూర్తి చేసే దిశగా పనులు వేగ వంతం చేయాలని ఎమ్మెల్యే శివకుమార్ అన్నారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులకు ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఎమ్మెల్యే శివకుమార్ ఆయా అధికారులకు పలు సూచనలు చేశారు. వివిధ విభాగాల అధికారులు ప్రస్తుం పనులు ఏ దశలో ఉన్నవి ఏఏ పనులు చేయాల్సింది వివరించారు. ఈ సమావేశంలో హౌసింగ్ అధికారులతో పాటు క్రాంటాక్టర్లు, విద్యుత్‌శాఖ అధికారులు, మున్సిపల్ కమీషనర్ ఎం.జస్వంతరావు, ఛైర్‌పర్సన్ ఖాలేదా నసీమ్ తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి జిల్లా బిసి సెల్ అధ్యక్షులు దానబోయిన వెంకటేశ్వరరావు



**తెనాలి, మార్చి 4, ప్రభాత వార్త :** వైఎస్ఆర్‌సిపి జిల్లా బిసి సెల్ అధ్యక్షులుగా నియమితులైన దానబోయిన వెంకటేశ్వరరావు శనివారం ఎమ్మెల్యే శివకుమార్ కార్యాలయానికి వెళ్ళి ఆయనను మరధ్యాపూర్వంగా కలిశారు. మంగళగిరి నియోజకవర్గం దుగ్గిరాల నియోజకవర్గం ఎంపిపి దానబోయిన రూపవాణి తదితర బిసి సంఘ నాయకులు ఈ సందర్భంగా ఎమ్మెల్యే శివకుమార్‌కు ధన్యవాదాలు తెలిపారు.

## క్లారినెట్ విధ్వాంసులు ఎం.శ్యామ్‌కుమార్‌కు ఎన్టీఆర్ పురస్కారం

**తెనాలి, మార్చి 4, ప్రభాత వార్త :** శకపురుషుని శత జయంతి ఉత్సవాల్లో భాగంగా శనివారం సాయంత్రం స్థానిక పెన్షనర్స్ అసోసియేషన్ హాలులో నిర్వహించిన ఎన్టీఆర్ జీవనశైలి ఆయన సినిమాలు, రాజకీయ జీవితం అనే అంశాలపై చర్చా కార్యక్రమాల్లో భాగంగా ఏక కాలంలో జరిగే చిత్ర నిర్మాణ షూటింగ్‌లకు ఎన్టీఆర్ అందించే సహకారం అనే అంశంపై అడపా వెంకటలక్ష్మీసంపత్‌రాయుడు, వేజండ్ల ఉమామహేశ్వరరావు వక్తలుగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రముఖ క్లారినెట్ కళాకారుడు మేడిద శ్యామ్‌కుమార్‌ను ఎన్టీఆర్ పురస్కారంతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు, దేవరపల్లి భవాని, ఎన్టీఆర్ జగన్, దేవిశెట్టి భాస్కర్, కంచర్ల ఏడుకొండలు, కొలకలూరి లక్ష్మీనారాయణ, సుబ్రమణ్యం, షేక్ కాలేషా, మాణిక్యరావు, శివయ్య, దేవరపల్లి నీలాంబ్రం తదితరులు పాల్గొన్నారు.



## క్రీస్తు కుమారి మృతదేహంతో అంగలకుదురు సెంటర్‌లో బాధితుల ఆందోళన

**తెనాలి, మార్చి 4, ప్రభాత వార్త :** గత సోమవారం వడ్లమూడి గ్రామం ఆటోలో వెళుతూ జనరేటర్ ఢీ కొన్న ప్రమాదంలో డివిసి హాస్పటల్‌లో చికిత్స పొందుతున్న దుండిపాలెం గ్రామానికి చెందిన క్రీస్తుకుమారి (45)శుక్రవారం రాత్రి మృతి చెందిడంతో పోస్టుమార్టం నిమిత్తం గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఆ మృతదేహాన్ని శనివారం బంధువులకు అప్పగించే క్రమంలో దుండిపాలెం తీసుకువచ్చారు. అయితే మృతురాలి బంధువుల తమకు జరిగిన నష్టం, కష్టం ప్రజాప్రతినిధులు ఎవరూ పట్టించుకోకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తూ దుండిపాలెం నుండి అంగలకుదురు వంతెన సెంటర్‌కు క్రీస్తు కుమారి శవాన్ని తీసుకువచ్చి తమకు న్యాయం చేయాలంటూ ఆందోళన చేపట్టారు. జనరేటర్ ప్రమాదంలో ఒకే గ్రామానికి చెందిన ముగ్గురు చనిపోతే కనీసం ఏ ఒక్కరూ వచ్చి పరామర్శించలేదని, నియోజకవర్గానికి చెందిన మంత్రి కూడా జరగిన ప్రమాదం పట్ల స్పందించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ రోజు ప్రమాదం జరగడానికి గల కారణం ఏదైనా ప్రజాప్రతినిధులుగా అధికార పార్టీకి చెందిన వారు పట్టించుకోకపోవడం పట్ల గ్రామానికి చెందిన బాధిత కుటుంబాల వారు తమ నిరసనను వ్యక్తం చేస్తూ ఆందోళన చేపట్టారు. ఈ క్రమంలో పోలీసులు ఆ ప్రాంతానికి చేరుకుని గుంటూరు తెనాలి రహదారిపై ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నారు. ప్రమాదంలో మృతి చెందిన మద్దు క్రీస్తుకుమారి బంధువులకు పోలీసులకు మధ్య కొంత వాగ్వివాదం చోటు చేసుకుంది. రెండుగటలకు పైగా నిర్వహించిన ఈ ఆందోళనలో సాధారణ ప్రజానీకానికి ట్రాఫిక్‌కు ఎటువంటి ఇబ్బంది లేకుండా పోలీసులు తగు చర్యలు చేపట్టారు. అయితే చట్ట వ్యతిరేకంగా ఎటువంటి చర్యలు జరిగినా దానిపై చట్టపరమైన చర్యలు ఖచ్చితంగా ఉంటాయని పోలీసు అధికారులు అన్నారు. బాధితులు తమకు న్యాయం జరగాలంటే సంబంధిత అధికారుల దృష్టికి సమస్యను తీసుకువెళ్ళాలని, రాస్తారోకోలు, ధర్నాలు చేయడం వల్ల సాధారణ ప్రజానీకానికి అసౌకర్యం కల్పించటమే అవుతుంది, ఇటువంటి ఈ విధానం సరైంది కాదని హితవు పలికారు.



## కన్నుల పండువగా స్వామి వారి వసంతోత్సవం..చక్రస్నానం



**కొల్లిపర,మార్చి 4 ప్రభాతవార్త:** మండల కేంద్రం కొల్లిపర శ్రీదేవి భూదేవి సమేత శ్రీజనార్ధనస్వామి దేవాలయంలో వార్షిక బ్రహ్మోత్సవములలో భాగ ంగా శనివారం స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు పరాశరం జగన్నాధాచార్యులు ప్రత్యేక పూజలు చేసారు.ఉదయం 7 గంటలకు స్వామి వార్లకు నిత్యహోమము,బలిహరణ వంటి కార్యక్రమాలు కన్నుల పండువగా నిర్వహించారు.అనంతరం స్వామి వారికి వసంతోత్సవం..చక్రస్నానం వంటి కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు.రాత్రి 7 గంటలకు పూర్ణాహుతి,ధ్వజారోహణ వంటి కార్యక్రమాలు నిర్వహించారు.భక్తులు ఈ కార్యక్రమాలు చూసేందుకు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.తరువాత భక్తులకు తీర్ధప్రసాదాలు అందజేయటం జరిగింది.భజన సమాజం వారు ఆలయంలో రాత్రి పొద్దుపోయే వరకు భజనలు చేసారు.ఆలయం విద్యుత్‌ధీపాలతో దగదగ మెరిసింది.ఆయా కార్యక్రమాలకు పెనుమర్తి వెంకటరమణశర్మ-కృష్ణవేణి దంపతులు,కొల్లి పూర్ణచంద్రారెడ్డి-అన్నపూర్ణ,చందా పిచ్చిరెడ్డి-హారిక,రమావత్ రమేష్‌నాయక్-అరుణబాయి దంపతులు కైంకర్యపరులుగా వ్యవహరించారు.కార్యక్రమంలో అర్చకులు పరాశరం రామాచార్యులు,పోగుల రామలింగేశ్వశర్మ,చిలుకూరు వెంకటేశ్వరశర్మ,కలువకొల్లు వీరభద్రయ్య,భక్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా పసుపును కొనుగోలు చేసి ఆదుకోవాలి

**ఏపి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ములకా శివసాంబిరెడ్డి**



**కొల్లిపర,మార్చి 4 ప్రభాతవార్త:** ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా పసుపును కొనుగోలు చేసి ఆదుకోవాలని ఏపి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ములకా శివసాంబిరెడ్డి అన్నారు.శనివారం మండల కేంద్రం కొల్లిపర గుదిబండి నాగిరెడ్డి స్వగృహంలో జరిగిన సమావేశంలో శివసాంబిరెడ్డి మాట్లాడుతూ గత 5 సంవత్సరాల నుండి పసుపుకు క్వింటాళుకు రూ.4,500 మించి వ్యాపారస్తులు కొనుగోలు చేయకపోవటంతో రైతులు నష్ట పోతున్నారన్నారు.పసుపుకు క్వింటాళుకు రూ.8 వేలు ధర నిర్ణయించి ప్రభుత్వం మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలన్నారు.ప్రభుత్వం పసుపుకు కనీస మద్దతు ధర క్వింటాళుకు రూ.6 వేలు 800 ప్రకటించినా ఎక్కడా కొనుగోలు చేయటం లేదన్నారు.మండలంలో 5 వేల ఎకరాల్లో పసుపును రైతులు పండిస్తున్నట్లు చెప్పారు.సమావేశంలో రైతు సంఘం మండల కార్యదర్శి కోటా చంద్రశేఖర్,నాయకులు గుదిబండి నాగిరెడ్డి,ములకా శివకుమారి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి లబ్ధిదారుడు తప్పనిసరిగా గృహ నిర్మాణాలు చేపట్టాలి



**కొల్లిపర,మార్చి 4 ప్రభాతవార్త:** ప్రభుత్వ నిభంధనలు అనుచరించి నివేశన స్థలం మంజూరైన ప్రతి లబ్ధిదారుడు తప్పనిసరిగా గృహ నిర్మాణాలు చేపట్టాలని సబ్‌కలెక్టర్ గీతాంజలీశర్మ అన్నారు.శనివారం తహశీల్ధార్ జి.నాంచారయ్య,ఎంపిడిఓ పి.శ్రీనివాసులుతో కలసి కొల్లిపర,మున్నంగి గ్రామాలలో జగనన్న కాలనీలను ఆమె పరిశీలించారు.లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం మున్నంగిలో జరిగిన సమావేశంలో గీతాంజలీశర్మ మాట్లాడుతూ జగనన్న కాలనీల్లో ప్రభుత్వం అనేక మౌలిక వసతులు కల్పిసుందన్నారు.పేదప్రజలు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని సద్వినియోగించుకోవాలన్నారు.కార్యక్రమంలో నాయకులు ఆరిగ చంద్రశేఖర్‌రెడ్డి,ఆళ్ళ శివనాగిరెడ్డి,అవుతు పోతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దాతల దాతృత్వాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**పొన్నూరు, మార్చి 4,ప్రభాతవార్త:**

దాతల దాతృత్వాన్ని అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. స్థానిక కసుకర్రు రోడ్డులోని అవ్వారు ఆదెమ్మ ధర్మసత్రంలో ఆదెమ్మ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిలారి మాట్లాడుతూ అవ్వారు ఆదెమ్మ ముందు చూపుతో బాటసారులకు, పేదలకు తమ సత్రం ద్వారా చేయూతనందించాలనే ఉద్దేశంతోనే ఆనాడు దీన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. నాటి నుంచి ఇప్పటి వరకు ఆదెమ్మ లేకపోయినా వారి బంధువులు, కుటుంబ సభ్యులు ఆదెమ్మ ఆశయ సాధనకు కృషి చేయడం సంతోషించదగ్గ విషయమన్నారు. ఆదెమ్మ ధర్మసత్రం ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఎందరికో చేయూతనందిస్తున్నారన్నారు. 40మంది విద్యార్థులకు స్కాలర్ షిప్‌లను అందజేశారు. పది మంది బ్రాహ్మణోత్తములకు సంభావన అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి భవానీప్రసాద్, తుల్లిమిల్లి శ్రీనివాస్, ధర్మకర్తలు అవ్వారు వెంకటేశ్వరరావు, ఆర్యవైశ్య సంఘం మాజీ జిల్లా అధ్యక్షుడు బాపనపల్లి ప్రభాకరలక్ష్మీప్రసాదరావు, రాష్ట్ర మైనార్టీ కమిషన్ సభ్యుడు షేక్ సైఫుల్లా, అంబటి వెంకటేశ్వరరావు, బొద్దులూరి రంగారావు తదితరులు పాల్గొన్నారు.



# వసతి గృహంలో ఆకస్మిక తనిఖీ



**సత్తెనపల్లి, మార్చి 4 ప్రభాతవార్త** : పట్టణంలోని వెంకటపతి కాలనీలో ఉన్న ఎస్.సి.బాలికల సంక్షేమ వసతి గృహాన్ని సత్తెనపల్లి సీనియర్ సివిల్ జడ్జి డి.నాగ వెంకటలక్ష్మి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్లో ఉన్న వాతావరణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె అక్కడ ఉన్న పరిసరాలను, వంటశాలను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. న్యాయమూర్తితో పాటు లీగల్ వాలంటీర్ షేక్.సుభాని తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ భూములపై రెవెన్యూ అధికారుల డేగ కన్ను

### భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు



**కారంపూడి, మార్చి 4 ప్రభాతవార్తః** ప్రభుత్వ భూములపై రెవెన్యూ శాఖాధికారులు డేగ కన్ను వేశారు. భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తహసీల్దార్ శ్రీనివాస్ యాదవ్ మండలంలోని ప్రభుత్వ భూములు సర్వే చేశారు. ప్రభుత్వ భూములను కాపాడాల్సిన బాధ్యత రెవెన్యూ శాఖాధికారులపై ఉందన్నారు. ఇటీవల మండల కేంద్రమైన కారంపూడిలో ప్రభుత్వ భూములు కబ్జాకు గురవుతున్నాయని కొందరు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. భూములను కాపాడాల్సిన వారే కబ్జాకు పాల్పడితే ఎలా అంటూ ఆగ్రహించినట్లు తెలుస్తోంది. తక్షణమే ప్రభుత్వ భూముల్లో బోర్డులు ఏర్పాటు చేసి వాటిని కాపాడాలని ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి తహసీల్దార్‌ను ఆదేశించారు. వినుకొండ రోడ్డులోని వాగు పోరంబోకు స్థలంలో ప్రభుత్వ భూమి బోర్డును ఏర్పాటు చేశారు. ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేసేందుకు భూములు లేవని, ఉన్న భూములను కాపాడుకునేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తహసీల్దార్ శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. కారంపూడికి విలేజ్ క్లినిక్ మంజూరైనా ప్రధాన రహదారిలో స్థలం లేకపోవడంతో భూమి కోసం అధికారులు అన్వేషిస్తున్నారు.

# బీఆర్ అంబేద్కర్ గురుకులంలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం

**కారంపూడి, మార్చి 4 ప్రభాతవార్తః** సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో రానున్న విద్యా సంవత్సరంలో ఐదో తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ వనపాల్‌రెడ్డి తెలిపారు. గురుకుల పాఠశాలల్లో చేరగోరు విద్యార్థులు ఈనెల 24వ తేదీలోపు దరఖాస్తులను ఆన్‌లైన్లో నమోదు చేసుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏప్రిల్ 23న ఐదో తరగతిలో ప్రవేశంగోరు విద్యార్థులకు ఉదయం 10 నుంచి 12 గంటల వరకు, ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్నం 2 నుంచి 4:30 గంటల వరకు ప్రవేశపరీక్ష నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

# వెలగపూడి సేవలు చిరస్మరణీయం



**మాచర్ల, మార్చి 4 ప్రభాతవార్తః** కేసీపీ సిమెంట్ ఫ్యాక్టరీ వ్యవస్థాపకుడు వెలగపూడి రామకృష్ణ సేవలు చిరస్మరణీయమని కేసీపీ జీఎం బీవీపీఎస్ చౌదరి అన్నారు. శనివారం పట్టణంలో రామకృష్ణ జయంతిని కేసీపీ ఉద్యోగులు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరిపారు. రాత్రి వేళ కిడ్స్ పాఠశాలలో ఏర్పాటు చేసిన జయంతి కార్యక్రమంలో జీఎం చౌదరి మాట్లాడారు. వ్యవసాయమే జీవనాధారంగా మన దేశాన్ని పారిశ్రామికంగా ముందుకు వెళ్లేందుకు వెలగపూడి చేసిన కృషి వెలకట్టలేనిదన్నారు. ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా రాష్ట్రాలకు వెలుగునందిస్తున్న మాచ్‌ఖండ్ ప్రాజెక్ట్ రామకృష్ణ కృషి ఫలితమేనని గుర్తు చేశారు. రైతులకు వాణిజ్య పంటలపై దృషిపెట్టేలా ప్రోత్సహించారన్నారు. ఉయ్యూరులో చెక్కెర ఫ్యాక్టరీ స్థాపనకు కృషి చేశారన్నారు. ఎన్నో పరిశ్రమలను స్థాపించడంతోపాటు ఎన్నో ఉన్నత పదవులు అధిరోహించారన్నారు. కిడ్స్ పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కేసీపీ ఉద్యోగులు శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి




**గురజాల, మార్చి 4 ప్రభాతవార్తః** ప్రస్తుత సమాజ పరిస్థితుల దృష్ట్యా మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని గురజాల సీనియర్ సివిల్ జడ్జి శేషాద్రి అన్నారు. మండలంలోని గంగవరంలో శనివారం నిర్వహించిన మహిళా చట్టాలపై న్యాయ అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా రాణించాలన్నారు. అనంతరం మహిళా చట్టాలను వివరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది చెన్నకేశవరావు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# దళితుల భూములను రీసర్వే చేయాలి

### వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి లక్ష్మీశ్వరరెడ్డి

**గురజాల, మార్చి 4 ప్రభాతవార్తః** మండలంలోని చర్లగుడిపాడులో గల సర్వే నంబరు 660 నుంచి 686 లలో గల దళితులకు కేటాయించిన 90 ఎకరాల భూమిని ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం అనుబంధ విత్తన పరిశోధన సంస్థ ఆక్రమించిందని, ఈ భూమిని రీ సర్వే చేసి లబ్ధిదారులైన దళితులకు అప్పగించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అనుముల లక్ష్మీశ్వరరెడ్డి డిమాండ్ చేశారు. శనివారం ఆయన ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయ అనుబంధ సంస్థ వ్యవసాయ పాలిటెక్నిక్, విత్తన సాంకేతిక పరిశోధన సంస్థ ఆధ్వర్యంలో ఉన్న భూములను ఆయన పరిశీలించారు. అనంతరం గ్రామంలోని అసైన్డ్ భూముల లబ్ధిదారులతో మాట్లాడారు. 1978లో జంగమహేశ్వరపురంలో విత్త పరిశోధన సంస్థను స్థాపించారని, ఈ సంస్థకు సదరు గ్రామంలోని 380 ఎకరాల భూమిని మాత్రమే కేటాయించారని అన్నారు. అయితే పరిశోధన సంస్థ అక్రమంగా చర్లగుడిపాడు గ్రామంలో దళితుల ఆధీనంలో ఉన్న 200 ఎకరాల భూమిని ఆక్రమించారన్నారు. తమ పూర్వీకుల స్వాధీనంలో ఉన్న ఈ భూములు తమకే కేటాయించాలని 20 యేళ్లుగా చర్లగుడిపాడు దళితులు పోరాడుతున్నారన్నారు. ఈ విషయంపై కోర్టులో కేసు వేయగా, ఇటీవల 90 ఎకరాల రెవెన్యూ భూమిని స్వాధీనం చేసుకొని తిరిగి దలితులకు కేటాయించాలని కోర్టు తీర్పునిచ్చిందని, దీనిపై ఉన్నతాధికారులను కలిసినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆంజనేయరాజు, లబ్ధిదారులు అక్కులు, మరియదాసు,ఆదాం పాల్గొన్నారు.



# అనుమానస్పద స్థితిలో వృద్ధురాలు మృతి

**దుర్గి, మార్చి4, ప్రభాతవార్త :** అనుమానస్పద స్థితిలో వృద్ధురాలు మృతి చెందిన సంఘటన అడిగొప్పలలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన రాయపాటి నాగమ్మ అలియాస్ నాగులు (65) ఒంటరిగానే ఉంటుంది. ఇంటినుంచి దుర్వాసన రావటంతో చుట్టు ప్రక్కల వాళ్ళు పోలీసులకు సమాచారం ఇచ్చారు. దుర్గి ఎస్సై సతీస్ సంఘటనా స్థలానికి వెళ్ళి పరిశీలించగా నాగమ్మ మృతి చెంది శవం కుళిపోయి దుర్వాసన వస్తుంది. గత నాలుగు రోజుల క్రితమే మృతి చెందివుండవచ్చునని భావిస్తున్నారు. వృద్ధురాలికి సంతానం లేదు. అయితే సమీప బంధువులు ఎవరో ఆమె ఆస్తి కోసం చంపి ఉండవచ్చునని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మృతురాలు ఇంట్లో ఎటువంటి వస్తువులు చోరీ జరగలేదు. సహజంగానే నాగమ్మ మృతి చెందివుండవచ్చునని భావిస్తున్నారు. మృతతేహాన్ని పోస్టుమార్టానికి తరలించి ఎస్సై సతీష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# అధికారంలోకి రావటంపైనే దృష్టిపెట్టాలి

### : సమీక్షా సమవేశంలో పార్టీ నేతలతో మాజీమంత్రి ప్రత్తిపాటి



**చిలకలూరిపేట, మార్చి4, ప్రభాతవార్త:** రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావటమే లక్ష్యంగా పనిచేయాలని మాజీమంత్రి, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి నాయకులకు, పార్టీ నేతలకు, కార్యకర్తలకు తెలిపారు. శనివారం తన నివాసంలో జరిగిన 36,37 వార్డుల టిడిపి అద్యక్ష, కార్యదర్శులు, బూత్‌లెవల్ కన్వీనర్లు, క్లస్టర్ ఇన్‌చార్జిలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇదేంఖర్మ మన రాష్ట్రానికి, ఓటర్లజాబితాలో మార్పులు, చేర్పులు, తొలగింపులు జాబితాలపై సమీక్ష గురించి చర్చించారు. అనంతరం ప్రత్తిపాటి మాట్లాడుతూ రాబోయే ఎన్నికలను అందరూ సీరియస్‌గా తీసుకొని పనిచేయాలన్నారు. ఇకనుండి ప్రతి నేత పనితీరును సమీక్షిస్తానని, అలసత్వం లేకుండా సమిష్టిగా పనిచేసి మంచి ఫలితాలు రాబట్టాలన్నారు. ప్రభుత్వం పట్ల ప్రజలలో తీవ్ర వ్యతిరేకత నెలకొని ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ కరిముల్లా, ప్రధాన కార్యదర్శి పఠాన్ సమద్‌ఖాన్, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ గంగా శ్రీనివాసరావు, జంగా వినాయకరావు, 36వవార్డు అధ్యక్షులు నాగభైరు సుబ్బాయమ్మ, సెక్రటరి పొదిలి చినకాశయ్య, టిడిపి కౌన్సిలర్ రాయని హరిత, బూత్ కన్వీనర్లు రాయని శ్రీనివాసరావు, పోపూరి లక్ష్మి, పార్టీ నాయకులు ఆలా హనుమంతరావు, ఈదర వెంకట్రావు, 37వ వార్డు కౌన్సిలర్ పాములపాటి శివకుమారి, బూత్ కన్వీనర్లు తూబాటి శ్రీహరి, కనుమూరి సత్యనారాయణ, పార్టీ నాయకులు కోడెపాటి నాగేశ్వరరావు, తొండపు వెంకయ్య, ఆవులగోపి, చిన్నసాయి, నిమ్మల శంకర్, బ్రహ్మయ్య, చక్రవర్తి, అవ్వారు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్తిపాటికి కృతజ్ఞతలు తెలిపిన పల్నాడుజిల్లా టిడిపి పార్లమెంటరి లీగల్‌సెల్ కార్యవర్గ సభ్యులు



**చిలకలూరిపేట, మార్చి4, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ జిల్లా కార్యవర్గం లీగల్‌సెల్ వైస్ ప్రెసిడెంట్‌గా యలమందల శ్రీనివాసరావు, అధికార ప్రతినిధిగా సాతులూరి భాగ్యారావు, సెక్రటరిగా గుంటు హరిబాబు నియమితులయ్యారు. శనివారం వీరు మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావును ఆయన నివాసంలో కలిసి కృతజ్ఞతులు తెలియచేశారు. కాగా వీరిని మాజీమంత్రి ప్రత్తిపాటి శాలువా కప్పి సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ పార్లమెంట్ పరిధిలో పార్టీ బలోపేతానికి కృషిచేస్తామని, తమకు జిల్లా కమిటిలో అవకాశం కల్పించిన ప్రత్తిపాటికి కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ సందర్బంగా నూతనంగా నియమితులైన లీగల్‌సెల్ కార్యవర్గసభ్యులను ఈవూరి బ్రహ్మనందం, ఆదినారాయణ, సంగమేశ్వరరావు, ఎంబిటి వాహబ్, మండవ వెంకట్రావు, జివిహెచ్ఎస్ ప్రసాద్, బోయిడి కోటేశ్వరరావు పలువురు న్యాయవాదులు అభినందించారు.

# గుదే పుణ్యవతి భౌతికకాయానికి ఘననివాళి

**చిలకలూరిపేట, మార్చి4, ప్రభాతవార్త:** మండలంలోని గుదేవారిపాలెంకు చెందిన టిడిపి నాయకురాలు గుదే పుణ్యవతి మృతి చెందారు. కాగా మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు శనివారం గుదేవారిపాలెంలోని వారి ఇంటికి వెళ్లి గుదే పుణ్యవతి బౌతికకాయానికి నివాళులు అర్పించారు అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల అధ్యక్షుడు జవ్వాజి మదన్‌మోహన్, యడ్లపాడు మండల అధ్యక్షుడు ముద్దన నాగేశ్వరరావు, గద్దె చౌదరి, ఇక్కుర్తి వెంకటేశ్వర్లు, దొడ్డ చైతన్య, భాంచన శరత్, గద్దె అంజలి తదితరులు పాల్గొని గుదె పుణ్యవతి బౌతిక కాయానికి నివాళులు అర్పించారు.

# తన్నీరు వెంకటాద్రి భౌతికకాయానికి ఘననివాళి

**చిలకలూరిపేట, మార్చి4, ప్రభాతవార్త:** పట్టణంలోని 17వ వార్డుకు చెందిన పట్టణ బీసిసెల్ అధ్యక్షుడు తన్నీరు పుల్లారావు పెద్దనాన్న తన్నీరు వెంకటాద్రి మృతి చెందారు. కాగా మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు శనివారం 17వ వార్డులోని తన్నీరు వెంకటాద్రి నివాసానికి వెళ్లి ఆయన బౌతిక కాయానికి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల అధ్యక్షుడు జవ్వాజి మదన్‌మోహన్, యడ్లపాడు మండల అధ్యక్షుడు ముద్దన నాగేశ్వరారవు, ఇక్కుర్తి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొని నివాళులర్పించారు

# పట్టణంలో ఆక్రమణలు సత్వరమే తొలగించాలి

### -మున్సిపల్ కమీషనర్‌కు వినతిపత్రం అందించిన బిజెపి నాయకులు



**చిలకలూరిపేట, మార్చి4, ప్రభాతవార్త:** పట్టణంలో ఆక్రమణలు సత్వరమే తొలగించాలని కోరుతూ బిజెపి నాయకులు శనివారం మున్సిపల్ కమీషనర్ చుక్కల గోవిందరావుకు వినతిపత్రం అందచేశారు. పట్టణంలో ఆక్రమణలు పెరిగిపోయామని, ముఖ్యంగా నరసరావుపేట రోడ్డులోని పాత పశువుల సంతరోడ్‌లో ఆక్రమణల వలన ప్రజలు ఇబ్బందికి గురిఅవుతున్నారని వెంటనే తొలగించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు అన్నపరెడ్డి లక్ష్మణ్, జిల్లా కార్యవర్గ సభ్యుడు, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ వి వంశీధర్, పొత్తూరి బ్రహ్మానందం, ఆఫీస్ సెక్రటరి గుమ్మా బాలకృష్ణ, క్రియాశిల సభ్యుడు రాయుడు మరియు ముఖ్య నాయకులు పాల్గొని వినతిపత్రం మున్సిపల్ కమీషనర్ తరుపున మున్సిపల్ మేనేజర్‌కు అందించారు,

# 6వ వార్డులో మురుగునీటి కాల్వల సమస్యలను పరిష్కరించండి

### : మున్సిపల్ కమీషనర్‌కు వినతిపత్రం అందచేసిన బిజెపి నాయకులు



**చిలకలూరిపేట, మార్చి4, ప్రభాతవార్త:** పట్టణంలోని 6వవార్డులో మున్సిపల్ కాలువలు తీయటంలేదని, ముఖ్యంగా ఎన్‌టిఆర్ కాలనీలో సాయిబాబా దేవాలయం వద్ద ఉన్న పెద్దకాల్వను తీయమని ఎన్నోసార్లు సచివాలయ సిబ్బందికి తెలియచేసినప్పటికి తీయలేదని, వార్డులో ఫాగింగ్‌కూడా చేయటంలేదన్నారు. తక్షణమే సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈమేరకు వినతిపత్రాన్ని మున్సిపల్ కమీషనర్‌కు అందించారు. వినతిపత్రం అందించిన వారిలో బిజెపి పల్నాడుజిల్లా ఓబిసి మోర్చా ప్రధాన కార్యదర్శి ఆదిమూలం గురుస్వామి, బిజెపి పట్టణ ఉపాధ్యక్షుడు వికాస్, డేవిడ్‌లు ఉన్నారు.

# మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం



**వినుకొండ, మార్చి4, ప్రభాతవార్త:** వినుకొండ మునిస్పల్ కార్యాలయంలో మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ దస్తగిరి అధ్యక్షతన మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం శనివారం జరిగింది. ఈ సమావేశంలో అజెండాలోని పలు అంశాలపై చర్చించి ఆమోదించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ దస్తగిరి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా వినుకొండ పురపాలక సంఘానికి 22 ఎకరాలు స్థలాన్ని కేటాయించడం జరిగిందన్నారు. దానిలో 246 షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణంకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. ఈ కాంప్లెక్స్ నిర్మాణం వల్ల మున్సిపాలిటికి ఆదాయ వనరులు సమకూరుతాయని తద్వారా వినుకొండ అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వినుకొండ మండల పరిషత్ సర్వసభ్య సమావేశం



**వినుకొండ, మార్చి4, ప్రభాతవార్త:** వినుకొండ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి పగడాల జయశ్రీ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సమావేశంలో మండలంలోని పలు పంచాయితీలకు చెందిన సర్పంచ్‌లు పలు సమస్యల పరిష్కారం కొరకు అధికారులను ప్రశ్నించారు. ప్రధానంగా కరెంటు, రెవెన్యూ సమస్యలు పరిష్కరించాలని కోరారు. మండలంలోని ఉమ్మడివరం గ్రామానికి చెందిన వాలంటీరు గౌరవ వేతనం తీసుకుంటూ అనధికారికంగా వైఎస్సార్ క్రాంతిపథంలో వివోఏగా సీసీ సహకారంతో వేతనం పొందుతున్నట్లు ఆ గ్రామ సర్పంచ్ వీరగంధం ఆనంద్ సభ దృషికి తీసుకొచ్చి ఈ సమస్యలకు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. ఎంపిపి ఈ విషయంపై విచారిస్తామని మాట దాటవేశారు. సమావేశంలో ఎంపిడివో మంగాపుర్‌నాథ్, వివిధ మండల శాఖ అధికారులు, నాయకులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

# నూజెండ్ల మండల పరిషత్ సర్వసభ్య సమావేశం



**నూజెండ్ల, మార్చి4, ప్రభాతవార్త:** మండలకేంద్రమైన నూజెండ్ల గ్రామంలోని మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం మండల పరిషత్ అధ్యక్షులు మేడం జయరామిరెడ్డి అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ సమావేశంలో ఎంపిపి జయరామిరెడ్డి మాట్లాడుతూ మండల పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. వైకాపా పాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలు అందించడం జరగుతుందన్నారు. నూజెండ్ల మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు అందరూ సమన్వయంతో పని కృషి చేయాలన్నారు. సమావేశంలో ఎంపిడివో షేక్ జిలానీబాషా, సిడిపివో అనురాధ, సూపర్‌వైజర్లు గంగాభవాని, నాగలక్ష్మి, పిఆర్ఏఈ అల్లాభక్ష్, విద్యుత్ శాఖ ఏఈ సుధాకర్, వివిధ శాఖల అధికారులు, జెడ్పిటిసి జెడ్డా సుబ్బులు, మార్కెట్‌యార్డు వైస్ ఛైర్మన్ కొమ్మరిశెట్టి రామారావు, సొసైటీ ఛైర్ పర్సన్లు పొట్లపల్లి పిచ్చిరెడ్డి, పారా వెంకటేశ్వర్లు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు వరం గురుకులం

### : సి.ఐ. శోభన్‌బాబు



**సత్తెనపల్లి, మార్చి 4 ప్రభాతవార్త** : చదువు కొనలేని స్థితిలో ఉన్న పేదలకు సాంఘిక సంక్షేమ గురుకుల ఆశ్రమ పాఠశాలలు వరమని, ప్రభుత్వం అందిస్తున్న వసతులను, వనరులను, అవకాశాలను అందిపుచ్చుకొని ఎదగాలని పట్టణ సి.ఐ. యు.శోభన్‌బాబు అన్నారు. శనివారం కార్ఢ్స్ సంస్థ ఆధ్వర్యంలో ముద్రించిన గురుకుల ప్రవేశ నమూనా ప్రశ్నా పత్రాలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సేవలతో పాటు స్వచ్ఛంధ సేవా సంస్థలు అందించే సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్య ద్వారానే పేద వర్గాలకు సామాజిక సమానత్వం, సమున్నత గౌరవం, విషయ పరిజ్ఞానం లభిస్తాయన్నారు. పేద వర్గాలకు చెందిన విద్యావంతులు తమ వ్యక్తిగత బాధ్యతగా 4వ తరగతి చదువుతున్న పిల్లలను 5వ తరగతిలో చేర్పించేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ తాళ్ళూరి అమర్నాథ్, స్థానిక నాయకులు జొన్నలగడ్డ ఆనంద్, గుజ్జర్లపూడి సతీష్, చిలక రమణయ్య, జాన్సన్, విజయ్‌చంద్ర, పచ్చల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ కార్యాలయంలో రౌంట్‌టేబుల్ సమావేశం

**సత్తెనపల్లి, మార్చి 4 ప్రభాతవార్త** : సత్తెనపల్లి సిపిఐ కార్యాలయంలో రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. న్యాయవాది శ్రీనివాసబాబు అధ్యక్షత హించారు. నాయకులు పాములయ్య, కోటేశ్వరరావు, విజయ్‌కుమార్, ఆంథోని, బాలరాజు, హనుమంతరావు, ఆదినారాయణ, రాజు తదితరులు పాల్గొని మాట్లాడారు. బిజెపి రాజ్యాంగ వ్యతిరేక పాలన చేస్తుందన్నారు. ప్రజల హక్కులను కాపాడుకోవాలన్నారు. ప్రశ్నించే వారిని గొంతునొక్కే ప్రయత్నం జరుగుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దోపిడియే ధ్యేయంగా ముందుకు పోతున్నారని వక్తలు విమర్శించారు.

# మంత్రి అంబటి రాంబాబుకు ఓటమి భయం



**సత్తెనపల్లి, మార్చి 4 ప్రభాతవార్త** : మంత్రి అంబటి రాంబాబుకు ఓటమి భయం పట్టుకుందని అందుకే అందరూ తన వద్దకు రావాలని కోరుకుంటున్నారని బిజెపి నాయకులు అన్నారు. నాయకులు దివ్వెల శ్రీనివాసరావు, శంకరరావు, భాస్కరరెడ్డి, మల్లికార్జునరావు, వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు, బుడే, శ్రీనివాసరావు తదితరులు పాల్గొని మాట్లాడారు. నాయకులు ఎంతటివారైనా అందరూ తన వద్దకు రావాలని, తాను చెప్పిందే వేదమని అంబటి భావించడం శోచనీయమన్నారు. సత్తెనపల్లిలో వైకాపాకు ఘోర పరాజయం తప్పదన్నారు. నియోజకవర్గంలో ఎటువంటి అభివృద్ధి లేదన్నారు. గతంలో 90 శాతం అభివృద్ధి పనులు జరిగినా చివరి 10 శాతం పనులు కూడా అంబటి పూర్తి చేయలేదన్నారు.

# ఘనంగా వాల్తేరు వీరయ్య 50 రోజుల వేడుకలు

**సత్తెనపల్లి, మార్చి 4 ప్రభాతవార్త** : పట్టణంలోని లక్ష్మి థియేటర్‌లో వాల్తేరు వీరయ్య 50 రోజుల వేడుకలను శనివారం చిరంజీవి యువత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. హాలులో కేక్ కటింగ్ చేసి థియేటర్ యాజమాన్యానికి సత్కారం చేశారు. అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు వల్లూరు అనీల్‌కుమార్, కూనిశెట్టి సుబ్రహ్మణ్యం, రవి, లక్ష్మణరావు, బాలకృష్ణ, భవన్నారాయణ పాల్గొని మాట్లాడారు. రెండు వారాలకే సినిమాలు కనిపించడం లేదన్నారు. వాల్తేరువీరయ్య 50 వ రోజు వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందని వారు తెలిపారు.

# బస్సులో నుండి వృద్ధురాలిని బయటకు నెట్టిన కండెక్టర్





**సత్తెనపల్లి, మార్చి 4 ప్రభాతవార్త** : సత్తెనపల్లిలో ఆర్టీసీ బస్ కండెక్టర్ ఒకరు వృద్ధురాలిపై తన ప్రతాపం చూశారు. బస్సు నుండి తొందరగా దిగాలంటూ బస్సులో నుండి వృద్ధురాలిని కండెక్టర్ క్రిందకు నెట్టివేశారు. ఒక్కసారిగా నెట్టివేయడంతో వృద్ధురాలి క్రింద పడిపోయింది. నేలపై పడి వృద్ధురాలికి గాయాలయ్యాయి. అయినప్పటికీ బస్సు డ్రైవర్ కాని కండెక్టర్ కాని పట్టించుకోకుండా వెళ్ళిపోయారు. స్థానికులు వృద్ధురాలిని వైద్యశాలకు తరలించారు.

## కాఫీవిత్ క్లాప్‌మిత్రా కార్యక్రమం



**నాదెండ్ల, మార్చి 4, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన నాదెండ్ల గ్రామ పంచాయితీలో చెత్తనుంచి సంపద తయారి షెడ్‌నందు శనివారం కాఫీవిత్ క్లాప్‌మిత్రాలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంపిడిఓ జాకీర్‌హుస్సేన్ అధ్యక్షత వహించారు. సమావేశంలో క్లాప్ మిత్రాలకు శానిటేషన్ గురించి, వారి స్వచ్ఛ సంకల్పంలో వివిధ కార్యకలాపాల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఆంజనేయులు, హౌసింగ్ ఎఈ రామకృష్ణనాయక్, ఎపిఒ పుష్పరాజు, పంచాయితి కార్యదర్శులు శేఖర్, ఫణి మరియు క్లాప్‌మిత్రాలు పాల్గొన్నారు.

## 9వ,10తేదీలలో పురపాలక సంఘ పరిధిలో త్రాగునీటి సరఫరా నిలిపివేత

### : మున్సిపల్ కమీషనర్ చుక్కల గోవిందరావు

**చిలకలూరిపేటటౌన్, మార్చి4,ప్రభాతవార్త:** పురపాలక సంఘపరిధిలో నూతనంగా నిర్మించుచున్న బైపాస్ రోడ్డునందు పట్టణమునకు మంచినీటిని సరఫరా చేయ 300ఎంఎం డయా డిఐ పైప్‌లైన్ ఎలైన్‌మెంట్‌ను మార్చి ఇంటర్ కనెక్షన్లు ఇవ్వలసియున్నందున ఈనెల 9,10 తేదీలలో రెండు రోజులపాటు పూర్తిగా త్రాగునీటి సరఫరా నిలిపివేయబడుతుందని శనివారం కమీషనర్ చుక్కల గోవిందరావు విలేకరుల సమావేశంలో తెలిపారు. కావున పట్టణ ప్రజలు ముందుగా రెండురోజులకు సరిపడు నీటిని నిల్వ ఉంచుకొని పొదుపుగా వాడుకొనవలసినదిగా ఆయన కోరారు.

## ఇప్పటంలో మళ్ళీ మొదలైన కూల్చివేతలు



**తాడేపల్లి, మార్చి 4,ప్రభాతవార్త :** తాడేపల్లి మండలం ఇప్పటంలో మళ్ళీ కూల్చివేతలు ప్రారంభమయ్యాయి.ఇంటి ప్లాన్లను అతిక్రమించి ప్రహరీ గోడలు నిర్మించారని అధికారులు వాటి కూల్చివేతను చేపట్టారని తెలుసు ్తంది.సుమారు 12ఇళ్ళ ప్రహరీ గోడలను నగరపాలక సంస్థ అధికారులు రెండు జేసిబీల సాయంతో కూలగొట్టారు.కూల్చివేతలను అడ్డుకొంటూ గ్రామస్థులు నిరసన వ్యక్తం చేయడమే కాకుండా ఆందోళన వ్యక్తం చేశారు.అయినప్పటికీ నిరసనల మధ్యే సిబ్బంది కూల్చివేతలను కొనసాగించారు.ముందస్తు చర్యల్లో భాగంగా గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు మోహరించారు.గ్రామంలోనికి వచ్చేవారిని తనికీ చేసి,వారి వివరాలను నమోదుచేసుకొని గ్రామంలోనికి అనుమతిస్తున్నారు.ఆటో,బస్సు సౌకర ్యం కూడా లేని గ్రామంలో 70అడుగుల రోడ్డుని విస్తరించి ఏం సాధిస్తారని గ్రామస్థులు వాపోతున్నారు.జనసేన పార్టీ గ్రామ అధ్యక్షుడు నరసింహారావు నివాసాన్ని కూలే ్చందుకు ప్రయత్నించగా కాసేపు ఉద్రిక్తత చోటుచేసుకుంది.స్థానికులు తీవ్రంగా ప్రతిఘటించడంతో ప్రహరీ వరకే కూల్చేసి వదిలేశారు.నగరపాలక సంస్థ అధికారుల చర్యలకు కొంతమంది ముందస్తుగా న్యాయస్థానం నుంచి స్టే ఆర్డర్లు తెచ్చుకున్నారని సమాచారం.

## వాల్తేరు వీరయ్య సినిమా అర్ధశత దినోత్సవ వేడుకలు



**మంగళగిరి, మార్చి 4,ప్రభాతవార్త :** మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని అన్నపూర్ణ థియోటర్‌లో మెగాస్టార్ చిరంజీవి నటించిన వాల్తేరు వీరయ్య సినిమా అర్ధశత దినోత్సవ వేడుకలు చిరంజీవి యువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు కంకణాల శంకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంగళగిరిలోని అన్నపూర్ణ థియేటర్‌లో సినిమా 50 రోజుల వేడుకల సందర్భంగా అభిమానుల మధ్యలో కంకణాల శంకర్ కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా కంకణాల మాట్లాడుతూ ఖైదీ నంబర్ 150 సినిమా తర్వాత మళ్ళీ అంతటి ఘన విజయాన్ని వాల్లేరు వీరయ్య సాధించిందని అన్నారు. మంచి సినిమాలను తెలుగు ప్రేక్షకులు ఎప్పుడూ ఆదరిస్తారని ఈ సినిమా ద్వారా రుజువైందని అన్నారు.అభిమానులు ప్రేక్షకుల మధ్యలో విజయోత్సవ కేక్‌ను కంకణాల శంకర్ కట్ చేశారు.కార్యక్రమంలో అన్నపూర్ణ డీలక్స్ మేనేజర్ కోదండం,చిరంజీవి అభిమాన సంఘం పట్టణ నాయకులు పిఆర్పి శ్రీను,నియోజకవర్గ నాయకులు వంశీ,కె.డేవిడ్,కే.రాంబాబు,ఈ భాస్కరరావు,ఈ పరమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారితకు మరింత అవకాశం

**గుంటూరు కల్చరల్, మార్చి 4,ప్రభాతవార్త :**

ఈ అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి ఎంబ్రేస్ ఈక్విటీ అనే థీమ్‌కు అనుగుణంగా మహిళా సాధికారితకు మరింత అవకాశాన్ని ఆమెజాన్ ఇండియా కల్పిస్తుందని ఆ సంస్థ ప్రతినిధి పేర్కొన్నారు.అమెజాన్ తన రెండవ ఎడిషన్ షెలన్స్ క్యాంపెయిన్ ద్వారా నిర్వహించే,ఆవిష్కరణలు చేసే మహిళలను ప్రధాన స్రవంతికి తీసుకొచ్చి ప్రోత్సహిస్తుందని వెల్లడించారు.సంచితా దత్తాసేన్,సెపో (షాపింగ్ ఎక్స్‌పీరియన్స్,ప్రొటెక్షన్ ఆపరేషన్స్)క్యాటలాగ్ డిస్కవరీ ట్రస్టు ఆపరేషన్స్ విభాగంలో ఇన్వెస్టిగేషన్ మేనేజర్‌గా పని చేస్తున్నారని తెలిపారు.ఈ అవకాశాల ద్వారా అమెజాన్‌లో మహిళలు వారి వృత్తిపరమైన ఎంటర్‌ప్యూనరల్ ప్రమాణంలో కొత్త శిఖరాలను చేరుకునేందుకు అవకాశం కల్పిస్తుందని పేర్కొన్నారు.

## న్యూ ఇండియా కోసం మ్యూజిక్ ప్రాపర్టీ

**గుంటూరు విద్య, మార్చి 4,ప్రభాతవార్త :**

వినూత్నమైన మ్యూజికల్ అనుభవాన్ని సంస్థ సమర్పిస్తుందనీ,న్యూ ఇండియా కోసం కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని ఆ సంస్థ ప్రతినిధి తెలిపారు.ఇది ట్రెండ్‌ను అనుసరించడం కాక,ట్రెండ్‌ను సృష్టి ్ంచే,నిరంతరం మనసును స్పృశించే అనుభవాలను అన్వేషించే యువతరపు సవ్వడి అని పేర్కొన్నారు.రాయల్ స్టాగ్ బూమాబాక్స్,సంగీతంలో రెండు భిన్నమైన ధృవాలు,బాలీవుడ్ మధురగీతాలు,ఉర్రూతలూపే హిప్‌హాప్‌లను,ఒక కొత్త సౌండ్ సే ్కప్‌ను సృష్టించేందుకు అసలైన సంగీతాన్ని తయారు చేసేందుకు,కలపి ముందుకు తీసుకొచ్చే సాహసాన్ని చేస్తుందని వెల్లడించారు.

## పర్యావరణ హితం మేలైంది

**గుంటూరు విద్య, మార్చి 4,ప్రభాతవార్త :**

నెక్సన్ ఈవి అత్యంత వేగవంతమైన కె2కె డ్రైవ్ రికార్డును సృష్టించిందనీ,పర్యావరణ హితమైందని దీనిపై టాటా ప్యాసింజర్ ఎలక్ట్రిక్ మొబిలిటీ లిమిటెడ్ మార్కెటింగ్,సేల్స్,సర్వీస్ స్ట్రాటజీ హెడ్,వివేక్ శ్రీవాత్సవ మాట్లాడారు.ఈ సందర ్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగా అభివృద్ధి చెందుతున్న సాంకేతికత కాబట్టి,వాస్తవ ప్రపంచంలో ఈవీల సామర్థ్యాలు అవకాశాలను ప్రదర్శించడం చాలా ముఖ్యం అని పేర్కొన్నారు.మా పర్యావరణ వ్యవస్థ భాగస్వాములు ఇన్‌స్టాల్ చేసిన పెరుగుతున్న చార్జింగ్ స్టేషన్లతో పాటు,నెక్సన్ ఈవి యొక్క సుదూరశ్రేణి యొక్క ప్రయోజనాలకు సంబంధించిన నిశ్చయాత్మకమైన రుజువును అందించడం ద్వారా మేము ఇప్పటికే ముందస్తులో ఉన్నామన్నారు.

## సుప్రీంకోర్టు తీర్పు హర్షణీయం

**గుంటూరు కల్చరల్, మార్చి 4,ప్రభాతవార్త :**

భారత ఎన్నికల కమీషన్ నియామకంపై సుప్రీంకోర్టు తీర్పు నిష్పక్షపాత ఎన్నికలకు మార్గం సుగమం చేసిందని అవగాహన సంస్థ హర్షం వ్యక్తంచేస్తుంది.ప్రధాని,లోక్‌సభలో ప్రతిపక్షనేత లేదా అతిపెద్ద ప్రతిపక్ష పార్టీనేత,భారత ప్రధాన న్యాయమూర్తితో కూడిన కమిటీ సలహాపై భారత ఎన్నికల కమీషనర్లను భారత రాష్ట్రపతి నియమించాలంటూ సుప్రీంకోర్టు తమ ప్రాథమిక తీర్పులో ఆదేశించడం ప్రజాస్వామ్య విజయానికి గుర్తని అవగాహన సంస్థ స్వాగతిస్తుంది.సుప్రీం తీరు ్ప ద్వారా బాగా రాజీపడే "ఈసి" నుంచి ధైర్యంగా,స్వతంత్ర్యంగా విధులు నిర్వహించే "ఈసీ"గా మారటానికి సుప్రీంతీర్పు దోహదపడుతుందని అవగాహన సంస్థ అభిప్రాయపడుతుంది.

## పల్లెవెలుగు బస్సులు ప్రారంభం



**నరసరావుపేట, మార్చి 4 ప్రభాతవార్త :** నరసరావుపేట ఆర్టీసీ డిపోలో నూతనంగా ఏర్పాటు చేసిన పల్లెవెలుగు బస్సులను ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి శనివారం ప్రారంభించారు. ఆర్టీసీ అధికారులు శ్రీనివాసరావు, డిఎం బత్తుల వీరాస్వామి, ఆర్టీసీ యూనియన్ నాయకులు మోహన్‌రెడ్డి, వైకాపా నాయకులు మాగులూరి రమణారెడ్డి తదితరులు వారి వెంట ఉన్నారు. ఎమ్మెల్యే గోపిరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో ఆర్టీసీ ఎనలేని కృషి చేస్తుందన్నారు. ఆర్టీసీ సిబ్బంది సేవలు వెలకట్టలేనివన్నారు. ఆర్టీసీ సంస్థను ఇచ్చిన మాట ప్రకారం సిఎం జగన్ ప్రభుత్వంలో విలీనం చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులుగా ఆర్టీసీ సిబ్బందిని తీసుకోవడం జరిగిందన్నారు. ఆర్టీసీలో ప్రస్తుతం పని చేస్తున్న ఉద్యోగులతో పాటు గతంలో విధులు నిర్వహించి రిటైర్డ్ అయ్యి నామమాత్రపు పెన్షన్ వచ్చేవారికి మంచి చేసేందుకు రూ.10 వేలలోపు పెన్షన్ తీసుకుంటున్నవారికి రేషన్‌కార్డులను ప్రభుత్వం అందించే విధంగా సిఎం జగన్ నిర్ణయం తీసుకొని అమలు చేశారని తెలిపారు. దీని వలన ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నింటికి వారు అర్హులవుతారని తెలిపారు. అదే విధంగా కోటప్పకొండ తిరునాళ్ళకు వచ్చిన లక్షలాది మంది భక్తులకు ఆర్టీసీ అధికారులు, సిబ్బంది మంచి సేవలు అందించారని తెలిపారు. వారి సేవలను ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఈ సందర్భంగా ప్రశంసించారు.

## బైక్ పై తిరుగుతూ పారిశుద్ధ్యం పరిశీలన



**నరసరావుపేట, మార్చి 4 ప్రభాతవార్త :** పట్టణంలోని పలు వార్డుల్లో ద్విచక్ర వాహనంపై తిరుగుతూ ఆయా వార్డుల్లో పారిశుద్ధ్యాన్ని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి శనివారం పరిశీలించారు. అధికారులకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా ఆయన ఆకస్మిక తనిఖీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూ పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో ఎప్పటికప్పుడు పారిశుద్ధ్యాన్ని పరిశీలిస్తున్నామన్నారు. పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. సిబ్బంది, అధికారులు ఎక్కడా విధుల నిర్వహణలో అలసత్వం వహించకూడదన్నారు. ముఖ్యంగా అధికారులు ప్రతి రోజూ సిబ్బందిపై పర్యవేక్షణ చేయాలన్నారు. వారానికి రెండు రోజులు మున్సిపల్ సిబ్బందితో కలిసి వార్డుల్లో ఆకస్మికంగా శానిటేషన్ తనిఖీలను నిర్వహిస్తామన్నారు. ఆయా వార్డుల్లో ప్రధాన కూడళ్ళ వద్ద ఏర్పాటు చేసిన చెత్త కుండీలు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలన్నారు. శానిటేషన్‌లో రాష్ట్రంలోనే ఏ-1 గ్రేడ్‌లో నరసరావుపేట ఉండాలన్నారు. పురపాలక సంఘంలో పారిశుద్ధ్యం కొరకు ఎంతో డబ్బులు వ్యయం చేస్తున్నట్లు తెలియజేశారు. అదే విధంగా నాడు-నేడు పనుల్లో భాగంగా పాఠశాలలను పరిశీలించడం జరిగిందన్నారు. ఆయా పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం, అమ్మఒడి గురించి విద్యార్థులను ఈ సందర్భంగా అడిగి తెలుకున్నట్లు తెలిపారు. విద్యార్థులలో దాగివున్న సృజనాత్మకతను ఉపాధ్యాయులు వెలికి తీయాలన్నారు. అధికారులకు శానిటేషన్‌తో పాటు మంచినీటి సరఫరాకు సంబంధించి ప్రత్యేక సూచనలు చేశామని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఇన్‌ఛార్జి కమిషనర్ డి.శ్రీనివాసరావు, డి.ఇ.శ్రీనివాసరావు, వార్డు నాయకులు మాడిశెట్టి మోహన్, మీరావలి పాల్గొన్నారు.

## ఘనంగా టిడిపి నాయకులు కొల్లి బ్రహ్మయ్య జన్మదిన వేడుకలు



**నరసరావుపేట, మార్చి 4 ప్రభాతవార్త :** టిడిపి సీనియర్ నాయకులు, ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు, జిల్లా ల్యాబ్స్ అసోసియేషన్ నాయకులు కొల్లి బ్రహ్మయ్య జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు, పట్టణ ప్రముఖులు, ల్యాబ్ అసోసియేషన్ నాయకులు, ప్రైవేట్ స్కూల్స్, కాలేజెస్ అసోసియేషన్ నాయకులు ఆయనను ఘనంగా సత్కరించారు. పూలబొకేలు, పండ్లు, మిఠాయిలు అందించి జన్మదిన శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో ఆయన అందిస్తున్న సేవలు ఎంతో విలువైనవని తెలిపారు. దశాబ్దాలుగా ఆయన పార్టీకి సేవలందిస్తున్నారని తెలిపారు. అదే విధంగా విద్యారంగంలోనూ విలువైన సేవలను అందిస్తున్నారని పేర్కొన్నారు. విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు ఆయన చేసిన కృషి ఎనలేనిదన్నారు. దీంతో పాటు మెడికల్ రంగంలోనూ ల్యాబ్స్‌కు సంబంధించి ఎన్నో ఏళ్ళుగా ఆయన సేవలందిస్తున్నారని తెలిపారు. ఆయన సామాజిక రంగంలోనూ పేద ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తూ ఆర్థికంగా ఆదుకుంటున్నారని తెలియజేశారు. వారి కుమార్తె, కుమారుడు సైతం వైద్యరంగంలో ఉన్నత విద్యను అభ్యసించడం జరిగిందని ఈ సందర్భంగా డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు పేర్కొన్నారు. కొల్లి బ్రహ్మయ్య మాట్లాడుతూ తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు. కేక్‌ను కట్ చేసి మిఠాయిలను పంచిపెట్టారు.

## పాతూరు శివాలయానికి రూ.4,44,637లు కానుకలు

**నరసరావుపేట, మార్చి 4 ప్రభాతవార్త :**

పాతూరులో వేంచేసియున్న భీమలింగేశ్వరస్వామి ఆలయానికి భక్తులు ఇచ్చిన కానుకలను శనివారం లెక్కించారు. వివరాలను ఆలయ అధికారులు కె.మంజూష, డి.వెంకటేశ్వర్లు, అర్చకులు కె.ప్రేమ్‌కుమార్, కె.వేణుహరినాథ్, ఎం.శ్రీనివాసరావు తెలియజేశారు. శివాలయంలో 14 నెలలకు గాను భక్తులు సమర్పించిన కానుకలను లెక్కించడం జరిగిందన్నారు. మొత్తం రూ.4,44,637లు వచ్చినట్లు తెలియజేశారు. స్వామివారి ఆశీస్సులు ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని వారు ఆకాంక్షించారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు.

## వ్యాక్సినేషన్ స్పెషల్ డ్రైవ్



**మాచవరం, మార్చి 4 ప్రభాతవార్తః** వ్యాక్సినేషన్ స్పెషల్ డ్రైవ్ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం పర్యవేక్షణలో భాగంగా శనివారం జిల్లా మలేరియా అధికారి రవి రత్నాకర్ మాచవరం ఆరోగ్య కేంద్రాఇన సందర్శించారు. అలాగే మండలంలోని మాచవరం, పిన్నెల్లి, మోర్జంపాడు, కొత్తపల్లి, పిల్లుట్ల, మల్లవోలు గ్రామాలను సందర్శించి టీకాల కార్యక్రమాన్ని పర్యవేక్షించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి ఎస్ఎస్పీ చక్రవర్తి, ప్రసాదరావు, హెల్త్ సూపర్‌వైజర్లు, ఆరోగ్య సిబ్బంది, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## దార్ల సముద్ర భౌతికకాయానికి ఘననివాళి

**నాదెండ్ల,మార్చి4,ప్రభాతవార్త:** మండలంలోని గొరిజవోలు గ్రామానికి చెందిన వైసిపి సీనియర్ నాయకులు దార్ల సముద్ర మృతిచెందారు. కాగా శనివారం మాజీ శాసనసభ్యులు, ఎంఎల్‌సి అభ్యర్ధి, కృష్ణ, గుంటూరు జిల్లాల వైసిపి పార్టీ రీజినల్ కో ఆర్డినేటర్ మర్రి రాజశేఖర్ గొరిజవోలులోని వారి ఇంటికి వెళ్లి దార్ల సముద్ర భౌతికకాయానికి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కంజుల వీరారెడ్డి, ఎనుమల సూరారెడ్డి, చల్లా పుల్లారెడ్డి, ఒగిరాల రామిరెడ్డి, ఒగిరాల శ్యామ్‌సుందర్‌రెడ్డి, జె పొన్నచెట్టుగారు, జి ప్రకాశం, గేరా మరియదాసు, పొగలయ్య తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## 6న తిరునాళ్ళ ఏర్పాట్లపై సమీక్ష

**దుర్గి, మార్చి4, ప్రభాతవార్త :** మార్చి 12న జరిగే అడిగొప్పల శ్రీనిదానంపాటి శ్రీలక్ష్మీఅమ్మవారి తిరునాళ్ళ ఏర్పాట్లపై ఈ నెల 6వ తేదీన సమీక్ష నిర్వహిస్తున్నట్లు తహశీల్దారు రమేష్‌కుమార్, ఆలయ ఈవో శ్రీగిరిరాజు నరసింహబాబు తెలిపారు. ఆలయ ప్రాంగణంలో ఉదయం 10 గంటలకు జరిగే సమావేశానికి ముఖ్య అతిథిగా మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి రానున్నారని, సమావేశానికి అన్నిశాఖల మండలస్థాయి అధికారులు హాజరు కావాలని వారు తెలిపారు.

## అశ్యూర్ హాస్పటల్‌లో జీర్ణకోశ లివర్ సమస్యలకు వైద్యసేవలు



**నరసరావుపేట, మార్చి 4 ప్రభాతవార్త :** పల్నాడురోడ్డులో ఉన్న గ్యాస్ట్రో, లివర్ అండ్ ఎండోస్కోపి సెంటర్‌గా ఉన్న అశ్యూర్ హాస్పటల్‌లో లివర్ సమస్యలకు, జీర్ణకోశ సమస్యలకు మెరుగైన వైద్యసేవలను అందిస్తున్నట్లు డాక్టర్ యండమూరి నిఖిలేష్ తెలిపారు. శనివారం ఆయన వైద్యశాలలో మాట్లాడుతూ కడుపునొప్పి, మంట, ఉబ్బరం, అజీర్తి, గ్యాస్, విరోచనాలు, మలబద్ధకం, రక్తపు వాంతులు, ఆకలి, బరువు తగ్గడం, కడుపులో అల్సర్ సమస్యలకు వైద్య చికిత్స అందిస్తున్నామన్నారు. లివర్‌కు సంబంధించి పచ్చకామెర్లు, హెపటైటిస్, లివర్‌లో చీము సమస్యలతో పాటు పిత్తాశయంలో రాళ్ళకు ప్రత్యేక వైద్య చికిత్స అందిస్తున్నామన్నారు. వైద్యశాలలో ఎండోస్కోపి, కొలనోస్కోపి, ఇఆర్‌సిపి, బ్యాండింగ్ తదితర సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రథమ దశలోనే క్యాన్సర్‌ను గుర్తించే పరికరాలు వైద్యశాలలో ఉన్నాయన్నారు. తమ వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ యండమూరి నిఖిలేష్ గుంటూరు, పల్నాడు, ప్రకాశం జిల్లాల ప్రజలను కోరారు.

## రాష్ట్ర టిడిపి కార్యాలయానికి లీగల్ సెల్ నాయకులు



**నరసరావుపేట, మార్చి 4 ప్రభాతవార్త :** నరసరావుపేటకు చెందిన టిడిపి లీగల్ సెల్ నాయకులు శనివారం రాష్ట్ర పార్టీ కార్యాలయానికి బయల్దేరి వెళ్ళారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు వారితో మాట్లాడారు. నియోజకవర్గ పరిధిలో అధికారపార్టీ నాయకులు చేస్తున్న దౌర్జన్యాలను రాష్ట్ర నాయకులకు తెలియజేయాలని సూచించారు. స్థానిక అధికారపార్టీకి వ్యతిరేకంగా న్యాయబద్ధమైన పోరాటం చేసేందుకు సిద్ధంగా ఉన్నామని అందుకు రాష్ట్ర లీగల్ సెల్ నాయకుల సహకారం తీసుకోవాలని డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు చం ద్ర ఆంజనేయులు, చిన్నపాటి నాగేశ్వరరావు, ఉదయశ్రీ, విజయ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మహత్య చేసుకోవాలనుకున్న విద్యార్థులను కాపాడిన ఆటో డ్రైవర్

**నరసరావుపేట టౌన్, మార్చి 4 ప్రభాతవార్త :**

చదువుకునే పుస్తకాలు పోయాయని పరీక్షల్లో ఫెయిల్ అవుతామనే భయంతో పనసతోటకు చెందిన తోట వినయ్, షేక్.ముస్తఫాలు బలవన్మరణానికి పాల్పడేందుకు ప్రయత్నించారు. వారిద్దరు స్థానిక మున్సిపల్ హైస్కూల్‌లో 9వ తరగతి చదువుతున్నారు. పుస్తకాలు పోవడంతో చీరాలలోని ఓడరేవుకు వెళ్లేందుకు ఆటోలో బయల్దేరారు. ఆటోలో వారి మాట విన్న డ్రైవర్ వీరు చనిపోవడానికి వచ్చారని అర్థం చేసుకొని చీరాల పట్టణ పోలీసులకు వారిని అప్పగించారు. పోలీసులు నరసరావుపేటలోని వారి తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చి క్షేమంగా విద్యార్థులకు ఇంటికి పంపారు. విద్యార్థులను కాపాడిన ఆటో డ్రైవర్‌ను పోలీస్ అధికారులు అభినందించారు.

## రొంపిచర్లలో డాక్టర్ అరవింద్‌బాబు పర్యటన

**రొంపిచర్ల, మార్చి 4 ప్రభాతవార్త :** రొంపిచర్ల మండలంలో టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు శనివారం పర్యటించారు. పార్టీ నాయకులు కొల్లి బ్రహ్మయ్య, పులిమిరామిరెడ్డి తదితరులతో కలిసి పలు కుటుంబాలను పరామర్శించారు. మండలంలోని నల్లగార్లపాడు గ్రామానికి చెందిన రాపూరి నవీన్ మృతిచెందగా వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. నవీన్ గుండెపోటుతో మృతిచెందడం బాధాకరమన్నారు. అదే విధంగా ఎస్సీ కాలనీకి చెందిన చిలకా దేవదానంను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అదే విధంగా మాచవరం గ్రామంలో టిడిపి నాయకులు యాంపాటి కోటిరెడ్డి ఇంట్లో సమావేశం నిర్వహించారు. గ్రామంలో పార్టీ బలోపేతానికి అందరూ ఐక్యంగా కృషి చేయాలన్నారు. అధికారపార్టీ దౌర్జన్యాలను ఎదుర్కోవాలన్నారు. టిడిపి హయాంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలన్నారు. ప్రస్తుత ప్రభుత్వం అవినీతి, అక్రమాలతో ప్రజలు విసుగుచెందారని డాక్టర్ అరవింద్‌బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రాఘవరెడ్డి, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేతి వెంకన్న స్వామి ఆలయంలో ఎమ్మెల్యే గోపిరెడ్డి



**నరసరావుపేట, మార్చి 4 ప్రభాతవార్త :** రాజుపాలెం మండలంలోని దేవరంపాడు కొండపై వేంచేసియున్న నేతి వేంకటేశ్వరస్వామిని శనివారం ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి దర్శించుకున్నారు. స్వామివారి కళ్యాణ మహోత్సవంలో ఆయన పాల్గొన్నారు. అదే విధంగా తిరునాళ్ళ వేడుకలలో మంత్రి అంబటి రాంబాబు, ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి స్వామివారి చెంతకు చేరుకున్నారు. ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామివారి చిత్రపటాన్ని, శేషవస్త్రాన్ని అందజేశారు. రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని, ఎప్పుడు చల్లగా పాడి పంటలతో వర్ధిల్లాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు.

## దేవాదాయశాఖ ఆగమ సలహామండలి ఛైర్మన్‌గా శ్రీనివాస అయ్యంగార్



**నరసరావుపేట టౌన్, మార్చి 4 ప్రభాతవార్త :** పట్టణానికి చెందిన ప్రముఖ ఆధ్యాత్మిక ప్రచారకర్త, ఆగమ పండితులు, సంస్కృతభాష ఉపన్యాసకులు డాక్టర్ వేదాంతం సత్య శ్రీనివాస అయ్యంగార్ రాష్ట్ర దేవాదాయశాఖ ఆగమ సలహామండలి ఛైర్మన్‌గా నియమితులయ్యారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు దేవాదాయశాఖామంత్రి కొట్టు సత్యనారాయణ ఆగమసలహామండలి ఛైర్మన్‌గా సత్య శ్రీనివాస అయ్యంగార్‌ను నియమించారు. శనివారం ఆయనను పలువురు బ్రాహ్మణ సంఘాల వారు, పట్టణ ప్రముఖులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. 12 మంది 12 ఆగమాలకు సంబంధించి సలహా సభ్యులతో కూడిన మండలి ఏర్పాటు జరిగిందని, అందుకు ఛైర్మన్‌గా తనను నియమించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి, మంత్రి సత్యనారాయణకు, కమిషనర్ హరిజవహర్‌లాల్‌కు ఈ సందర్భంగా సత్య శ్రీనివాస అయ్యంగార్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు ముత్తనపల్లి శివకృష్ణప్రసాద్, కె.వి.పురుషోత్తమరావు, ఫణిదర్‌శర్మ, శివకృష్ణ, మురళి, రొంపిచర్ల ఆంజనేయులు పాల్గొన్నారు.

## మసీదుకు రూ.3 లక్షల విలువైన పరికరాలు అందజేత



**రొంపిచర్ల, మార్చి 4 ప్రభాతవార్త :** రొంపిచర్ల చెరువుకట్ట సెంటర్‌లో నూతనంగా నిర్మిస్తున్న మసీదుకు పల్నాడు జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ యువజన విభాగం అధ్యక్షులు పడాల శివారెడ్డి రూ.3 లక్షల విలువైన వస్తువులను అందజేశారు. ఈ సందర్భంగా శివారెడ్డి మాట్లాడుతూ తనతో పాటు తన స్నేహితుల సహకారంతో సేవా కార్యక్రమాలకు ఆర్థిక సహాయం అందజేశామన్నారు. దైవ కార్యక్రమానికి తమవంతు సహాయం అందజేయడం సంతోషంగా ఉందన్నారు. గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న మసీదుకు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి గతంలో రూ.2 లక్షల విలువ చేసే ఇనుము, ఇతర సామాగ్రిని అందించారన్నారు. అదే విధంగా గ్రామంలో మైనార్టీ సోదరులకు చెందిన కబరస్తాన్‌కు ప్రహరీ గోడల నిర్మాణం చేశామన్నారు. ప్రతి ఏడాది రంజాన్ మాసంలో ఉపవాసదీక్షలు చేసే ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు సాంప్రదాయంగా చేస్తున్నామన్నారు. తనకు సహకారం అందిస్తున్న వారికి పడాల శివారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రహీం, జమీర్, షఫీ, సోహిల్, మసీదు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# త్రిపురలో ప్రభుత్వ ప్రమాణ స్వీకారానికి హాజరుకానున్న ప్రధాని నరేంద్ర మోడీ

**అగర్తలా, మార్చి 4:** త్రిపుర రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వ ప్రమాణస్వీకార కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఈ నెల 8న హాజరుకానున్నట్లు సీనియర్ అధికారి ఒకరు శనివారం తెలిపారు. ఇటీవల ముగిసిన అసెంబ్లీ ఎన్నికల్లో 60 స్థానాలకు గాను బిజెపి 32 సీట్లను దక్కించుకుని మెజారిటీ మార్క్‌ను దాటింది. బిజెపి భాగస్వామ్య పార్టీ అయిన ఐపిఎఫ్‌టి ఒక అసెంబ్లీ స్థానంలో గెలిచింది. త్రిపురలో ప్రధాని పర్యటనకు సంబంధించి సీనియర్ అధికారులతో చీఫ్ సెక్రటరీ ఎస్‌కె సిన్హా సమావేశం జరుపుతున్నారు. ఎస్‌పిజి టీమ్ కూడా ఈ రోజు వస్తోంది. ఈనెల 8న త్రిపురలో ఏర్పాటు చేసే కొత్త సర్కారు ప్రమాణస్వీకారానికి ప్రధానమంత్రి నరేంద్రమోడీ హాజరవుతున్నారని సీనియర్ అధికారి ఒకరు మీడియాకు తెలిపారు. త్రిపురలో కొత్త సర్కారు ఏర్పాటుకు మార్గం సుగమం చేస్తూ ముఖ్యమంత్రి మాణిక్‌సాహా శుక్రవారం తన రాజీనామా పత్రాన్ని రాష్ట్ర గవర్నర్ సత్యదేవ్ నారాయణ్ ఆర్యకు అందజేశారు. తర్వాత ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఈ నెల 8న కొత్త ప్రభుత్వ ప్రమాణ స్వీకారం ఉంటుందని, ప్రధాని సైతం హాజరవుతారని చెప్పారు. అగర్తలాలోని వివేకానంద గ్రౌండ్స్‌లో కొత్త ప్రభుత్వ ప్రమాణస్వీకార కార్యక్రమం జరుగనున్నది.

కాగా, ఎన్‌ఇడిఎ ఛైర్మన్‌గా కూడా ఉన్న అసోం ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మ శనివారం త్రిపురకు వస్తున్నారని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రేవతీ త్రిపుర తెలిపారు. అసోం సిఎంతోపాటు పార్టీ సీనియర్ నేతలు, బిజెపి పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు కొత్త ప్రభుత్వ ప్రమాణస్వీకార కార్యక్రమంలో పాల్గొంటారని ఆయన అన్నారు. బిజెపి రాష్ట్రఇన్‌చార్జి మహేశ్‌శర్మ, ఎన్నికల ఇన్‌చార్జి మహేంద్ర సింగ్ సైతం కొత్తప్రభుత్వ ఏర్పాటు సన్నాహాల్లో ఉన్నారు. పార్టీకి కొత్తగా ఎన్నికైన సభ్యులతో సమావేశం తేదీని ఇంకా ఖరారు చేయాల్సి ఉందని బిజెపి రాష్ట్ర ప్రతినిధి నబేందు భట్టాచార్జీ తెలిపారు.

## జమ్మూకాశ్మీర్‌లో నార్కో టెర్రర్ మాడ్యుల్ బట్టబయలు

### పెద్దఎత్తున ఆయుధాలు, మత్తుమందు, నగదు పట్టివేత

**జమ్మూకాశ్మీర్, మార్చి 4:** నార్కో టెర్రర్ మాడ్యూల్ (ఎన్‌టిఎం)పై భద్రతా బలగాలు విరుచుకుపడ్డాయి. అక్రమంగా మాదకద్రవ్యాలు, ఆయుధాలు సరఫరా చేస్తున్న స్మగ్లింగ్ ముఠా గుట్టు రట్టు చేశాయి. పూంచ్ జిల్లాలో భద్రతా బలగాలు చేపట్టిన గాలింపు చర్యల్లో ఈ నార్కో టెర్రర్ మాడ్యూల్ బయటపడింది. పేరుమోసిన డ్రగ్ స్మగ్లర్‌గా పేరున్న రఫీ ధన అలియాస్ రఫీ లాలా అనే వ్యక్తిని ప్రజా భద్రతా చట్టం (పిఎస్ఎ) కింద అరెస్టు చేసి, అతడి ఇంటి నుంచి 7 కిలోల హెరాయిన్, ఈ 2 కోట్ల నగదు, ఆయుధాలు, మందుగుండు సామగ్రి స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. పూంచ్‌లోని లన్ ఆఫ్ కంట్రోల్ (ఎల్‌ఒసి) కు సమీపంలో రఫీ ధన నివసిస్తున్నట్లు చెప్పారు. "ఈరోజు మాకు అందిన సమాచారంతో ఇన్‌స్పెక్టర్ సునీల్ సారథ్యంలోని పూంచ్ టీమ్, సిఆర్‌పిఎఫ్ సంయుక్తంగా రఫీ ఇంటిలో గాలింపు చర్యలు చేపట్టాయి. ఈ దాడుల్లో 7 కిలోల హెరాయిన్, రూ. 2 కోట్ల నగదు, ఒక పిస్టోల్, ఒక మ్యాగజైన్, ఏడు రౌండ్ల ఎస్ఎల్ఆర్ సహా 10 రౌండ్లు స్వాధీనం చేసుకున్నాం. మెజిస్ట్రేట్, పలువురు స్థానిక ప్రముఖుల సమక్షంలో సోదాలు కొనసాగుతున్నాయి" అని పోలీసు ఉన్నతాధికారులు తెలిపారు. పట్టుబడిన టెర్రర్ మాడ్యూల్‌కు, పంజాబ్‌కు చెందిన నార్కోటిక్స్ స్మగ్లర్లకు ఉన్న సంబంధాలపై విచారణ జరుపుతున్నామని, మండి పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేశామని అన్నారు. ఇటీవల కాలంలో సరిహద్దు ప్రాంతాల్లో మాదకద్రవ్యాల స్మగ్లింగ్ పెరుగుతున్నట్లు రిపోర్టులు చెబుతున్నాయి. ప్రధానంగా పాకిస్థాన్ నుంచి మాదకద్రవ్యాలు, ఆయుధాల సరఫరా జరుగుతున్నట్లు అధికారులు గుర్తించారు. ఇందుకోసం స్మగ్లర్లు డ్రోన్లను వాడుతున్నట్లు కూడా బలగాలు గుర్తించాయి.

## సిఆర్‌పిఎఫ్ దక్షిణాది రాష్ట్రాల సెక్టార్ ఐజిగా చారు సిన్హా



**హైదరాబాద్, మార్చి 4, ప్రభాతవార్త:** కేంద్ర పారా మిలటరీ బలగంలో మొదటి శ్రేణి సాయుధ బలగం అయిన సిఆర్‌పిఎఫ్ దక్షిణాది రాష్ట్రాల సెక్టార్‌కు తెలంగాణ కేడర్‌కు చెందిన సీనియర్ ఐపిఎస్ అధికారిణి చారు సిన్హా బాధ్యతలు స్వీకరించారు. ఇంతకు ముందు జమ్మూ కాశ్మీర్‌లోని శ్రీనగర్ సెక్టార్ సిఆర్‌పిఎఫ్ విభాగంలో డిఐజిగా రెండున్నరేళ్లు పనిచేసిన ఆమె పదోన్నతిపై జమ్మూ సెక్టార్ సిఆర్‌పిఎఫ్‌లో ఏడాది పాటు పనిచేశారు. సిఆర్‌పిఎఫ్ చేబట్టిన అనేక యాంటి టెర్రరిస్టు ఆపరేషన్లలో ఆమె స్వయంగా పాల్గొన్నారు. తాజా బదిలీలలో భాగం గా చారు సిన్హాను కేంద్ర హోంశాఖ సిఆర్‌పిఎఫ్ దక్షిణాది రాష్ట్రాల సెక్టార్ ఐజిగా నియమించారు. జూబ్లీహిల్స్‌లోని సిఆర్‌పిఎఫ్ దక్షిణాది రాష్ట్రాల సెక్టార్ కార్యా లయంలో బాధ్యతలను ఎపి కేడర్‌కు చెందిన ఐజి మహేష్ చంద్ర లడ్డా నుంచి చారు సిన్హా స్వీకరించారు. కాగా లడ్డా సిఆర్‌పిఎఫ్ జమ్మూ కాశ్మీర్ సెక్టార్‌కు బదిలీ అవడంతో ఆయనకు ఘనంగా వీడ్కోలు లభించింది.



## పార్టీ నేతల కంటే పీఠాధిపతులే బెటర్

### వారితోనే మోడీ, షా మంతనాలు..

**బెంగళూరు, మార్చి 4:** కర్ణాటకలో ఈ యేడాది అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్నాయి. ఐదేళ్ల బిజెపి పాలనకు ఇవి కచ్చితంగా రిఫరెండం కాబోతున్నాయి. అంతకుమించి వచ్చే యేడాది జరిగే సార్వత్రిక ఎన్నికలకు రిహార్సల్స్ కాబోతున్నాయి. అసలే దక్షిణాదిన అధికారంలో ఉన్న ఏకైన రాష్ట్రం కూడా కావడంతో బిజెపి హైకమాండ్ ఇప్పుడు రాష్ట్ర నేతల్నిఇ కూడా పక్కనబెట్టి పీఠాధిపతులతో వ్యూహరచన చేస్తోంది. తాజాగా బిజెపి దిగ్గజనేత, మాజీ సిఎం యడియూరప్ప క్రియాశీల రాజకీయాలకు గుడ్‌బై చెప్పేశారు. మిగతా నేతలు కూడా హైకమాండ్ నుంచి వచ్చే ఆదేశాల కోసం ఎదురుచూడడం మినహా సొంతంగా వ్యూహాలు రచించే పరిస్థితి లేదు. అంతా ఢిల్లీలో హైకమాండ్ చూసుకుంటోంది. అంతేకాదు రాష్ట్రంలో గతంలో బిజెపి అధికారంలోకి రావడానికి కీలకమైన పీఠాధిపతుల సాయంతో రాష్ట్ర రాజకీయాల్లో గెలుపు వ్యూహాల్ని రచిస్తోంది. వారిని ఢిల్లీకి రప్పించి మరీ చర్చలు జరుపుతోంది. ఢిల్లీ కర్ణాటక సంఘం అమృత్ మహోత్సవం రాష్ట్రంలో కాకుండా దేశ రాజధానిలో నిర్వహించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముఖ్య అతిథిగా హాజరైన ఈ కార్యక్రమంలో వేదికపైకి కర్ణాటకకు చెందిన ఐదుగురు ముఖ్యమైన పీఠాధిపతుల్ని ఆహ్వానించారు. ఇందులో ముగ్గురు అగ్ర లింగాయత్ పీఠాధిపతులు, ఒక అగ్ర వొక్కలిగ జ్ఞాని, ఒక అగ్ర బ్రాహ్మణ మఠం అధిపతి, ఓ జైన ఆధ్యాత్మిక నాయకుడు ఉన్నారు. ఈ కార్యక్రమొంలో కర్ణాటక బిజెపికి చెందిన లింగాయత్ అగ్రనేతలు యడియూరప్ప, జగదీశ్ షెట్టర్, బసనగౌడ పాటిల్ యత్నాల్, మురుగేష్ నిరానీ గైర్హాజరయ్యారు. అలాగే డాక్టర్ సి ఎన్ అశ్వత్నారాయణ, ఆర్ అశోక్, కె సుధాకర్ వంటి వొక్కలిగ నాయకులు ఉన్నారు. దీని బట్టి బిజెపి వ్యూహం అర్థమవుతోంది.

# పెరుగుతున్న సముద్ర మట్టంతో చెన్నై, కోల్‌కతాకు రిస్క్



**చెన్నై, మార్చి 4:** పెరిగే సముద్రమట్టంతో ఈ శతాబ్దంచివరికి ప్రపంచవ్యాప్తంగా పలు తీర పట్టణాలకు పెద్దముప్పు పొంచి ఉందని తాజా అధ్యయనం ఒకటి హెచ్చరిస్తోంది. నేచర్ క్లైమేట్ చేంజ్ మేగజైన్‌లో ఈ అధ్యయనం ఫలితలు ప్రచురితమయ్యాయి. ఇప్పటి మాదిరే అధిక స్థాయిలో గ్రీన్‌హౌస్ గ్యాస్‌లను విడుదల చేస్తూ పోతే 2100నాటికి చెన్నై, కోల్‌కతా, యాంగాన్, బ్యాం కాక్, హోచి మింన్, మనీలా పట్టణాలు గణనీయమైన ముప్పు ఎదుర్కొంటాయని అధ్యయనం పేర్కొంది. వాతావరణ మార్పుల వల్ల సముద్రమట్టాల్లో హెచ్చుతగ్గులపై పడే ప్రభావంపై ఈ అధ్యయనం దృష్టిసారించింది. సముద్ర జలాల ఉష్ణోగ్రతలు పెరగడం వల్ల సముద్రమట్టాలు పెరుగుతాయని చాలా కాలంగా శాస్త్రవేత్తలు భావిస్తూ వస్తున్నారు. సముద్ర జలాలు వేడెక్కితే వాటి పరిమాణం విస్తరిస్తుందన్నది వీరి నమ్మకం. అలాగే అధిక ఉష్ణోగ్రతలకు మంచు ఫలకాలు కరగడం కూడా సముద్రమట్టాలు పెరిగేందుకు దారితీస్తుందని నమ్మేవారు. కానీ తాజా అధ్యయనంలో భాగంగా, ఎల్‌నినో తదితర వాటి వల్ల సముద్ర మట్టాలలో వచ్చే హెచ్చుతగ్గులను శాస్త్రవేత్తలు పరిశీలించారు. సముద్ర అంతర్గత వాతావరణ వైవిధ్యంలో వచ్చే మార్పులతో కొన్ని ప్రాంతాల్లో సముద్ర మట్టంఇప్పుడున్న దానితో పోలిస్తే 20-30శాతం పెరుగుతుందని తెలుసుకున్నారు. దీని వల్ల పెద్ద ఎత్తున వరదలు రావచ్చని అంచనా వేస్తున్నారు. ఒక్క మనీలానే తీసుకుంటే 2006తో పోలిస్తే 2100 నాటికి వరదలు 18 రెట్లు పెరుగుతాయని అధ్యయనం పేర్కొంది.

# చైనా బలమైన, క్రమశిక్షణ ఉన్న శత్రువు: నిక్కీ హేలీ



**వాషింగ్టన్, మార్చి 4:** అమెరికా అధ్యక్ష పదవి కోసం పోటీలో ఉండేందుకు ప్రయత్నిస్తున్న రిపబ్లికన్ నేత, ఇండో అమెరికన్ నిక్కీ హేలీ, ముందస్తు ప్రచారంలో దూసుకుపోతున్నారు. అమెరికా ప్రపంచ ఎటిఎం కాదని ఇటీవల వ్యాఖ్యానించిన ఆమె, తాజాగా చైనా టార్గెట్‌గా విమర్శలు చేశారు. అమెరికా ఇప్పటి వరకు ఎదుర్కొన్న బలమైన, అత్యంత క్రమశిక్షణ కలిగిన శత్రువు కమ్యూనిస్ట్ చైనా అని అన్నారు. వాషింగ్టన్‌లో జరిగిన కన్జర్వేటివ్ పొలిటికల్ యాక్షన్ కాన్ఫరెన్స్‌లో నిక్కీ హేలీ మాట్లాడుతూ, అమెరికన్లు తలఎత్తి ఆకాశం వైపు చూస్తే, చైనా నిఘా బెలూన్లు ఆకాశంలోంచి మనల్ని చూస్తూ ఉంటాయని నా జీవితంలో ఎన్నడూ అనుకోలేదు. ఇది అవమానకరం అని చెప్పారు. కరోనా తదితర అంశాలపై చైనాను జవాబుదారీగా ఉంచాలన్నారు. అమెరికాలో 3,80,000 ఎకరాల కంటే ఎక్కువ విస్తీర్ణంలో చైనా కంపెనీలు ఉన్నాయి. వాటిలో కొన్ని మన సైనిక స్థావరాల పక్కన ఉన్నాయి. మరి మనం ఏం చేస్తున్నాం? శత్రువులు మన దేశంలో భూమిని కొనేందుకు అవకాశం ఇవ్వకూడదు. అలాగే ప్రతి విశ్వవిద్యాలయానికి ఒక విషయం స్పష్టంచేయాలి. మీకు చైనా నిధులు కావాలా? లేదా అమెరికా ప్రభుత్వం ఇచ్చే నిధులు కావాలా? మీరు ఇకపై రెండింటినీ పొందలేరు అని తేల్చి చెప్పారు అని వివరించారు. అమెరికా శకం ముగిసిపోయిందని చైనా భావిస్తోందని, అలా అనుకుంటే తప్పేనని నిక్కీ అన్నారు. ప్రభుత్వ ఫారిన్ పాలసీపై విమర్శలు చేసిన ఆమె, అమెరికాను ద్వేషించే దేశాలకు సహాయం చేయరాదని స్పష్టం చేశారు. నిక్కీ హేలీ గతంలో ఐక్యరాజ్యసమితిలో అమెరికా రాయబారిగా పని చేశారు. తాను అమెరికా అధ్యక్ష ఎన్నికల బరిలోకి దిగుతున్నట్లు ఫిబ్రవరి 14న ప్రకటించారు. ప్రస్తుతానికి బరిలో ఉన్న ఏకైక మహిళ నిక్కీనే. అయితే సొంత పార్టీకి చెందిన నేత, అమెరికా మాజీ ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ నుంచి ఈమెకు గట్టిపోటీ ఎదురవుతోంది.

# పుణే మెట్రో ప్రాజెక్టు-3కి ఆల్‌స్టోమ్ రైళ్లు





శ్రీసిటీలో పుణే మెట్రోరైళ్ల ఉత్పత్తి ప్రారంభం

## శ్రీసిటీ ప్లాంట్‌లో లాంఛనంగా ఉత్పత్తి ప్రారంభం

### విశాఖ సమ్మిట్‌లోనూ శ్రీసిటీ ప్రచారం

### పలువురు కేంద్ర, రాష్ట్రమంత్రుల ప్రశంసలు

**తడ, మార్చి 4 ప్రభాతవార్త:** ఆంధ్రా, తమిళనాడు సరిహద్దుల్లో ఆల్‌స్టోమ్ మెట్రో రైళ్లు వడివడిగా సిద్ధమవుతున్నాయి. తిరుపతి జిల్లా పరిధిలోని శ్రీసిటీలో ఇప్పటికే భారీ పరిశ్రమ ఆల్‌స్టోమ్ దేశంలోని పలు మెట్రో ప్రాజెక్టులతోపాటు విదేశాలకు కూడా తమ రైలు బోగీలు సరఫరా చేసింది. తాజాగా పూణె పట్టణంలో మెట్రో ప్రాజెక్టు-3 కోసం ఆల్‌స్టోమ్ మెట్రో రైళ్లు సిద్ధమవుతున్నాయి. శనివారం ఈ మేరకు శ్రీసిటీ అధికారులు ప్రకటించారు. ఇప్పటికే విశాఖలో జరుగుతున్న పారిశ్రామిక సదస్సులో శ్రీసిటీ స్టాళ్లు ఇక్కడ వివిధ పరిశ్రమల అభివృద్ధి కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. రెండురోజుల విశాఖ సమ్మిట్‌లో పలువురు కేంద్ర, రాష్ట్ర మంత్రులు శ్రీసిటీ ప్రదర్శనలను తిలకించడం కాకుండా ఎండి రవీంద్ర సన్నారెడ్డిని అభినందించారు. అదే సమయాన ప్రయాణ సాధ నాల తయారీ రంగం లో అగ్రగామిగా ఉన్న ఆల్‌స్టోమ్ ట్రాన్స్‌పోర్ట్ ఇండియా లిమిటెడ్ మెట్రోరైళ్ల ఉత్పత్తిని ప్రారంభించడం విశే షం. పూణె మెట్రో ప్రాజెక్టు-3 కోసం ఇప్పటికే తమ ఉత్పత్తులు సరఫరా చేసేందుకు అనుమతి పొందిన శ్రీసిటీ ప్రాజెక్టు ఈ కార్యక్రమం ప్రారంభించింది. నూతన ప్రాజెక్టు ద్వారా పూణెలో బాలె వాడి మీదుగా రాజీవ్ గాంధీ ఇన్ఫో టిక్ పార్కును శివాజీన గర్‌కు కలువనుంది. త్వరలోనే ఆల్‌స్టోమ్ మేడ్ ఎట్ శ్రీసిటీ మెట్రోరైళ్లు ఈ మార్గంలో పరుగులు తీస్తాయని శ్రీసిటీ ప్రతినిధులు పేర్కొన్నారు. 23 స్టేషన్లతో కూడిన 23.3 కిలోమీటర్ల పొడవున్న ఈ కారిడార్ కొత్త మెట్రోరైలు పాలసీ ప్రకారం మన దేశంలో మొట్టమొదటి మెట్రో ప్రాజెక్టుగా గుర్తింపు పొందనుంది. ఈ ప్రాజెక్టు కోసం మూడు బోగీలతో కూడిన 66 మెట్రోరైళ్లను ఆల్‌స్టోమ్ తయారు చేయనుంది. ఇప్పటికే పూణెలో 1 మరియు రెండు ప్రాజెక్టులలో భాగంగా మెట్రో రైళ్లు, ఇతర యంత్ర పరికరాలు సరఫరా చేసిన ఆల్‌స్టోమ్‌కు పూణె నగరంలోనే ఇది మూడవ ప్రాజెక్ట్. దేశంలోని వివిధ మెట్రో ప్రాజెక్టులకే కాకుండా విదేశాల్లోని ప్రాజెక్టులకు కూడా ఆల్‌స్టోమ్ ప్రధాన చిరునామాగా మారింది. ఈ ప్లాంట్ వార్షిక ఉత్పత్తి సామర్థ్యం 480 రైళ్లుగా ఉంది. చెన్నై మహానగరంలో ఫేజ్-1, 2 విస్తరణ ప్రాజెక్టుతో పాటు కొచ్చి, లక్నో, ముంబాయి వంటి దేశీయ మెట్రో ప్రాజెక్టులు, ఆస్ట్రే లియా, కెనడాల వంటి ఇతర దేశాల మెట్రో రైళ్ల సరఫరా ఇక్కడి నుండే జరిగి ఉన్నాయి. నూతన ప్రాజెక్టు డెవలపర్ అయిన పూణె సిటీ మెట్రోరైల్ లిమి టెడ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అలోక్‌కపూర్ పూజలు జరిపి శ్రీసిటీలో మెట్రో రైళ్ల ఉత్పత్తిని ప్రారంభించారు. పూణె మెట్రో లైన్-3 ప్రాజెక్ట్ మేకిన్ ఇండియా చొరవకు ఆదర్శవంతమైన ఉదాహరణగా, ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఆత్మనిర్భర్ విధానాన్ని బలోపేతం చేసే దిశగా ఈ ప్రాజెక్టు ఉంటుందని బిజినెస్ సిస్టమ్స్ హెడ్ ఎల్ఎన్ ప్రసాద్, మేనేజింగ్ డైరెక్టర్ అనిల్‌కుమార్ షైనీ తదితరులు తెలిపారు. మెట్రోరైళ్ల ఉత్పత్తిలో మరో మైలురాయిని దాటినందుకు ఆల్‌స్టోమ్ బృందానికి శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి అభినందనలు తెలిపారు. పూణె ప్రాజెక్టు మేడ్ ఎట్ శ్రీసిటీ రైళ్లు త్వరలో అందుబాటులోకి వస్తుండటం ఆల్‌స్టోమ్‌కే కాకుండా శ్రీసిటీకి కూడా సంతోషకరమైనదని ఆయన పేర్కొన్నారు.

# వైరస్ వల్ల వచ్చే దగ్గుకు యాంటీబయాటిక్స్ వాడొద్దు

### ఇటీవల హెచ్3 ఎన్2 వైరస్ కేసులు అధికమయ్యాయి: ఐఎంఎ వైద్య నిపుణులు



**న్యూఢిల్లీ, మార్చి 4:** ఇటీవల దేశంలో నిరంతర దగ్గు కేసులు పెరిగిపోయాయి. ఈ కేసుల్లో చాలావరకూ ఇన్‌ఫ్లుయెంజా ఎ ఉపరకం హెచ్ 3 ఎన్2 వైరస్ కారణమని భారత వైద్య పరిశోధనమండలి(ఐసిఎంఆర్) నిపుణులు తెలి పారు. గత మూడు నెలలుగా ఈ వైరస్ వ్యాప్తిలో ఉన్నదని వారు పేర్కొన్నారు. ఇతర సబ్‌టైపులతో పోలిస్తే దీని వల్ల ఆస్పత్రుల్లో చేరికలు ఎక్కువవుతున్నాయని వెల్లడించారు. దేశవ్యాప్తంగా దగ్గు, జలుబు, వికారం తదితర లక్షణాలతో కూడిన కేసులు పెరుగుతున్నట్లు ఇండియన్ మెడికల్ అసోసియేషన్(ఐఎంఎ) కూడాగుర్తించింది. అయితే, ఇలాంటి కేసుల విషయంలో చికిత్స కోసం యాంటీబయో టిక్స్‌ను విచక్షణా రహితంగా వాడొద్దని సూచించింది. ఈ ఇన్‌ఫెక్షన్ సాధారణంగా ఐదు నుంచి వారం రోజుల వరకు ఉంటుంది. మూడు రోజుల్లో జ్వరం తగ్గుతుంది. దగ్గు మూడు వారాల వరకు ఉంటుంది. 15 యేళ్లలోపు, 50 యేళ్లు పైబడిన వారు ఇన్‌ఫెక్షన్‌కు గురయ్యే అవకాశాలు ఎక్కువ. వాయు కాలుష్యం కూడా కేసుల పెరుగుదలకు కారణమవుతోంది అని ఐఎంఎ తెలిపింది. ఈ ఇన్‌ఫెక్షన్‌తో బాధపడేవారికి యాంటీబయోటిక్స్ కాకుండా రోగ లక్షణాలకు మాత్రమే చికిత్స అందించాలని సూచించింది. ప్రస్తుతం ప్రజలు అజిత్రోమైసిన్, అమోక్సిక్లావ్‌లాంటి యాంటీ బయోటిక్స్‌ను ఇష్టారాజ్యంగా వాడుతున్నారు. ఇది యాంటీబయోటిక్స్ నిరోధకతకు దారితీస్తుంది. అందువల్ల వాటి వాడకాన్ని నిలిపివేయాలని ఐఎంఎ సూచించింది. అతిగా వాడటం వల్ల ఆ తర్వాత అవసరమైనపుడు అవి పని చేయకుండాపోయే ప్రమాదమున్నదని హెచ్చరించింది. యాంటీబయోటిక్స్ సిఫారసు చేయాలంటే దగ్గుకు కారణం బ్యాక్టీరియా ఇన్‌ఫెక్షన్ కారణమని గుర్తించాల్సి ఉంటుందని ఐఎంఎ స్పష్టం చేసింది. ఇప్పుడు వస్తున్న కేసులు అధికంగా వైరస్ వల్లనని తెలిపింది.

# నేటి నుంచి తెలుగు రాష్ట్రాల మీదుగా ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, మార్చి 4 ప్రభాతవార్త:** ప్రస్తుత వేసవి సీజన్‌లో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని రైల్వే శాఖ ఉభయ తెలుగు రాష్ట్రా మీదుగా హైదరాబాద్, కాచిగూడ, నర్సాపూర్‌ల మధ్య పలు ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపారు.

**బెంగళూరు-నర్సాపూర్ ప్రత్యేక రైళ్లు :**

ఈ నెల 05న ఆదివారం ఉదయం 11:20 గంటలకు బెంగుళూరు నుంచి నర్సాపూర్‌కు బయలుదేరే నెంబర్ 06549 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సోమవారం ఉదయం 6:30 గంటలకు నర్సాపూర్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో నర్సాపూర్ నుంచి బెంగుళూరుకు ఈ నెల 6న సోమవారం మధ్యాహ్నం 3:40 గంటలకు బయల్దేరే నెంబర్06550 మంగళవారం ఉదయం 10:30 గంటలకు బెంగుళూరు చేరుకుటుంది. శనివారం నర్సాపూర్ నుంచి బెంగళూరుకు బయర్దేరే నెంబర్ 06522 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌లు శనివారం మధ్యాహ్నం 03:40 గంటలకు నర్సాపూర్ నుంచి బయల్దేరి ఆదివారం ఉదయం 10:30 గంటలకు బెంగుళూరు చేరుకుంటుంది. ఈరైళ్లు మార్గమధ్యంలో యలహంక, హిందూ పురం, ధర్మవరం, అనంతపురం, గుత్తి, డోన్, నంద్యాల, గిద్దలూరు, కంభం, మార్కాపురం, వినుకొండ, నర్సారావుపేట, గుంటూరు, విజయవాడ, గుడివాడ, కైకలూరు, ఆకివీడు, భీమవరం టౌన్, పాలకొల్లు రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి.

**బెంగళూరు-కాచిగూడ ప్రత్యేక రైళ్లు :**

ఈ నెల 05 తేదీ ఆది వారం బెంగుళూరు నుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 06523 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఆయా నిర్ణీత రోజుల్లో మధ్యాహ్నం 3:30 గంటలకు బెంగుళూరు నుంచి బయల్దేరి మరుసటి రోజు తెల్లవారు జామున 5:20 గంటలకు కాచిగూడ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కాచిగూడ నుంచి బెంగుళూరు వెళ్లే నెంబర్ 06524 బై వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 04, 06 తేదీల్లో శని, సోమవారాల్లో కాచిగూడ నుంచి నిర్ణీత రోజుల్లో/వేళల్లో రాత్రి 10:55 గంటలకు కాచిగూడ నుంచి బయల్దేరి మరుసటి రోజు ఉదయం 11:45 గంటలకు బెంగుళూరు చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గ మధ్యంలో యలహంక, హిందూపురం, ధర్మవరం, అనంతపురం, గుంతకల్లు, మంత్రాలయం, రాయచూరు, గద్వాల, వనపర్తిరోడ్, మహబూబ్ నగర్, షాద్‌నగర్, ఉందానగర్ రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి.

## ఒక్కరోజులో కరోనా కేసులు 333, ఇద్దరు మృతి: దేశంలో మొత్తం బాధితులు 4,46,87,496

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చి 4:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 333కేసులు నమోదయ్యాయి. మృతి ఇద్దరు.ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,87,496కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబసంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,54,035 మంది కోలుకోగా 2686 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,775కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాలరేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య81,37,776కి చేరగా,79,89,095మంది కోలుకున్నారు. 1,48,423మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య68,30,954కి చేరింది. అందులో 67,57,983 మంది కోలుకున్నారు.71,588మంది మరణించారు.కర్ణాటకలో కరోనా కేసుల సంఖ్య 40,74,040కిచేరింది.అందులో40,33,365మందికోలుకున్నారు. 40,311మందిమరణించారు.తమిళనాడులోబాధితులసంఖ్య 35,94,945 అందులో35,56,777మందికోలుకున్నారు.38,049మంది మరణించారు.

# కేన్సర్ నుంచి కోలుకున్న బైడెన్



**వాషింగ్టన్, మార్చి 4:**అమెరికాఅధ్యక్షుడు జో బైడెన్‌కు చర్మ కేన్సర్ సంబంధిత చికిత్స జరిగింది. బైడెన్ ఛాతిపై గాయం రూపంలో ఉన్న కేన్సర్ కణజాలాన్ని వైద్యులు విజయవంతంగా తొలగించారు. ఫిబ్రవరిలో ఈ చికిత్స చేసినట్లు వెల్లడించారు. సాధారణ వైద్య పరీక్షల్లో భాగంగా ఛాతి చర్మం మీద ఓ కణతిని వైద్యులు గుర్తిం చారు. దానికి శరీర ఇతర భాగాలకు వ్యాపించే లక్షణం లేనప్పటికీ, ముందు జాగ్రత్త చర్యగా వైద్యులు తొలగించారు. దీని గురించి బైడెన్ వ్యక్తిగత వైద్యుడు కెవిన్ ఓ కొనార్ ఇచ్చిన నివే దిక వివరాలను శ్వేతసౌధం వెల్లడించింది. అలాగే ఇకపై దీనికి సంబంధించి ఆయనకు ఎలాంటి చికిత్స అవసరం లేదని తెలిపింది. బైడెన్ వార్షిక సాధారణ వైద్యపరీక్షలను ఫిబ్రవరి 16న నిర్వహించారు.ఇందులో ఆయన ఫిట్‌గా ఉన్నట్లు వైద్యులు అప్పట్లో వెల్లడించారు. బైడెన్ ఆరోగ్యంగా ఉన్నారు. ఆయన విధులను నిర్వర్తించడానికి ఎలాంటి ఇబ్బంది లేదు అని వైద్య పరీక్షల అనంతరం తెలిపారు. ఇదిలా ఉండగా, మరోసారి అధ్యక్ష ఎన్నికల్లో పోటీపడేందుకు బైడెన్ సిద్ధంగా ఉన్నట్లు కనిపిస్తోంది. ఈ మేరకు ఆయన సతీమణి జిల్ ఇటీవల ఓ ప్రకటన చేశారు. ఆయన బరిలో ఉంటారని చెప్పారు.ఒకవేళ ఆయన మళ్లీ అధ్యక్ష ఎన్నికలకు దిగితే ఈ వైద్య పరీక్షలనే పరిగణనలోకి తీసుకోనున్నారు.

## న్యూజిలాండ్‌లో 6.9 తీవ్రతతో భూకంపం




**ఇల్లింగ్టన్, మార్చి 4:** న్యూజిలాండ్ దేశంలో భారీ భూకంపం సంభవించింది. స్థానిక కాలమానం ప్రకారం మార్చి 4వ తేదీ శనివారం మధ్యాహ్నం న్యూజిలాండ్‌లోని కెర్మాడెక్ దీవుల కేంద్రంగా భూకంపం సంభవించినట్లు యునైటెడ్ స్టేట్స్ జియోలాజికల్ సర్వే వెల్లడించింది. రిక్టర్ స్కేలుపై భూకంప తీవ్రత 6.9గా నమోదైంది. భూమి కంపించడంతో భయంతో ప్రజలు తమ నివాసాల నుంచి బయటకు పలురుగు తీశారు. 252 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం ఉందని, భూకంప తీవ్రత 500 కిలోమీటర్ల వరకు ఉందని పేర్కొంది. అయితే ఈ భూకంపం వల్ల ఇప్పటి వరకు ఎలాంటి ఆస్తి, ప్రాణనష్టం జరిగినట్లు సమాచారం లేదని, స్థానిక అధికారులను అప్రమత్తం చేసినట్లు ప్రభుత్వం వెల్లడించింది. సునామీ హెచ్చరికలు కూడా ఏమీ లేవని పేర్కొంది. కాగా నెల రోజులుగా న్యూజిలాండ్ దేశాన్ని భూకంపాలు, తుఫాన్‌లు భయపెడుతు న్నాయి. వారం క్రితమే గిస్బోర్న్ నగరంలో భూకంపం సంభవించింది. భూకంప తీవ్రత 6.1గా నమోదైంది.

# హైవేపై వెదురు 'బాహుబలి' బ్యారియర్

### ప్రపంచంలోనే మొదటిది : కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ



**నాగ్‌పూర్, మార్చి 4:** పర్యావరణహితంగా మహారాష్ట్ర సరికొత్త ప్రపంచ రికార్డు సొంతం చేసుకోనున్నది. కేంద్ర రోడ్డు రవాణాశాఖ పూర్తిగా వెదురుతో తయారు చేసిన 200 మీటర్ల పొడవైన క్రాష్ బ్యారియర్‌ను మహారాష్ట్ర హైవేపై ఏర్పాటు చేసింది. ఇలాంటిది ప్రపంచంలోనే మొదటిదని కేంద్ర రవాణాశాఖమంత్రి నితిన్‌గడ్కరీ తెలిపారు. మహారాష్ట్రలోని చంద్రపూర్..యవత్మాల్ జిల్లాలను అనుసంధానించే హైవేపై ఈ వెదురు క్రాష్ బ్యారియర్‌ను ఏర్పాటు చేశారు.

"ఇది దేశంలోని వెదురు రంగానికి గొప్ప విజయం. వణి..వరోరా హైవేపై ప్రపంచంలోనే మొదటి 200 మీటర్ల పొడవైన వెదురు క్రాష్ బ్యారియర్‌ను ఏర్పాటు చేశాం. ఆత్మనిర్భర్ భారత్ దిశగా ఇదొక అసాధారణ విజయ్మం అని గడ్కరీ పేర్కొన్నారు. ఈ వెదురు బ్యారియర్‌కో బాహుబల్లి అని పేరు పెట్టినట్లు ఆయన తెలిపారు. నేషనల్ ఆటోమోటివ్ టెస్ట్ ట్రాక్స్, సెంట్రల్ బిల్డింగ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్‌లాంటి ప్రభుత్వ సంస్థల ద్వారా అనేక కఠిన పరీక్షల అనంతరం దీనిని ఏర్పాటు చేశామని తెలిపారు. ఇండియన్ రోడ్ కాంగ్రెస్ నుంచి కూడా దీనికి గుర్తింపు లభించిందని గడ్కరీ పేర్కొన్నారు." బాంబూసా బాల్కోవ్వా వెదురు జాతితో వీటిని తయారు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ వెదురు బ్యారియర్ల పునర్ వినియోగం విలువ 50 నుంచి 70శాతం వరకు ఉంటుందన్నారు. ఉక్కు బ్యారియర్ల రీసైక్లింగ్ విలువ 30 నుంచి 50 శాతం వరకు మాత్రమే ఉంటుంది.

## మమతాబెనర్జీపై ఘాటు వ్యాఖ్యలు

### కాంగ్రెస్ బెంగాల్ చీఫ్ అరెస్ట్



**కోల్‌కతా, మార్చి 4:** పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీ పట్ల వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో ఆ రాష్ట్ర కాంగ్రెస్ అధికారప్రతినిధి కౌస్తవ్ బాగ్చీని శనివారం అరెస్ట్ చేశారు. తెల్లవారుజామున 3..30 సమయంలో ఉత్తర 24 పరగణాల జిల్లా బర్రాక్‌పోర్‌లోని ఆయన నివాసంలోకి వెళ్లి పోలీసులు బాగ్చీని అరెస్ట్ చేశారు. ఇటీవల ఓ అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో టిఎంసి అభ్యర్థిపై కాంగ్రెస్ అభ్యర్థి గెలుపొందారు. దీనిపై స్పందించిన మమత ఆ రాష్ట్రకాంగ్రెస్ అధ్యక్షుడు అధిర్ రంజన్ చౌదరిపై వ్యక్తిగత విమర్శలు చేశారు. అందుకు ఆగ్రహం వ్యక్తం చేసిన బాగ్చీ..మమతను కించపరిచేలావ్యాఖ్యలు చేశారు. దాంతో, పోలీసులు ఆయనపై కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకు న్నారు. పలు సెక్షన్ల కింద ఆయనపై కేసు నమోదు చేశారు. బాగ్చీ అరెస్ట్‌ను నిరసిస్తూ కాంగ్రెస్ కార్యకర్తలు స్థానిక బర్రోల్లా పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళన చేపట్టడం ఉద్రిక్తతకు దారితీసింది.



టిడిపినాయకులతో మాట్లాడుతున్న మాజీ మంత్రి పరిటాల సునీత

## ప్రజల్లో మార్పు మొదలైంది.. జగన్ పతనం ఆరంభమైంది

### మాజీ మంత్రి పరిటాల సునీత

**అనంతపురం, మార్చి 4 ప్రభాతవార్త బ్యూరో :** రాష్ట్రంలో ఎక్కడ చూసినా ఈ ప్రభుత్వంపై కోపం కనిపిస్తోందని, వచ్చే ఎన్నికల్లో టీడీపీ విజయం ఖాయమని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. అనంతరం రూరల్ పరిధిలోని కొడిమి, తాటిచెర్ల, సోమలదొడ్డి పంచాయితీల తెలుగుదేశం పార్టీ నాయకులతో సమావేశమయ్యారు. నగరంలోని తన స్వగృహంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పార్టీ కీలక నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ.. తాము ఎక్కడ పర్యటించినా, ప్రజల్లో ప్రభుత్వంపై వ్యతిరేకత కనిపిస్తోందన్నారు. ప్రజలు మార్పు దిశగా అడుగులు వేస్తున్నారన్నారు. అందుకే ఇదే సమయంలో మనం మరింత కష్టపడి పని చేయాల్సి ఉందన్నారు. ప్రభుత్వం వలన ఇబ్బంది పడుతున్న ప్రజలకు మనం అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి 30 కుటుంబాలకు కుటుంబ సాధికార సారథులను నియమించాల్సి ఉందన్నారు. ఇందులో పార్టీ కోసం నిస్వార్థంగా కష్టపడి పని చేసే వారికి అవకాశం ఇవ్వాలని ఆమె సూచించారు. ఈ ఎంపికలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కూడా సునీత సూచించారు. మరోవైపు ఎన్నికలకు సంబంధించి మనం ఇప్పటి నుంచే ఒక ప్రణాళిక ప్రకారం పని చేయాలన్నారు. ముందుగా దొంగ ఓట్లను ఏరివేసే కార్యక్రమం చేపట్టాలన్నారు. పార్టీ సానుభూతి పరుల ఓట్లు ఏమైనా తొలగించారా అన్నది పరిశీలించాలన్నారు. ఏ చిన్న అంశం ఉన్నా.. వదల వద్దని సూచించారు.

మరోవైపు ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి సోదరులు చేస్తున్న పనులతో ప్రజలు విసిగిపో యారన్నారు. వారి దౌర్జన్యాలను, అక్రమాలను ప్రజల్లోకి మరింతగా తీసుకెళ్లడమే కాకుండా వారికి మనం అండగా ఉన్నామన్న ధైర్యం ఇవ్వాలన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో మీ గ్రామాల్లో ఉన్న పట్టభద్రులను కలసిఓట్లుఅభ్యర్థించాలన్నారు. ఈ ఎన్నికల్లో టీడీపీ గెలుపు ఎంత ముఖ్యమో వివరించాలని సూచించారు. పార్టీని తిరిగి అధికా రంలోకి తెచ్చే వరకు ఎవరూ నిర్లక్ష్యంగా ఉండ వద్దని సునీత అన్నారు.



పెరటి కోళ్ళు, పొట్టేళ్ళను డ్వాక్రా సభ్యులకు పంపిణీచేస్తున్న ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను

## వైఎస్ఆర్ క్రాంతిపథం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో జీవనోపాధి

### ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, మార్చి 4, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్రంలో వైఎస్ఆర్ క్రాంతిపథం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో జీవనోపాధుల కల్పన, పౌష్టికాహార స్థితి మెరుగుపర్చే కార్యక్రమాలు విస్తృతంగా జరుగుతున్నాయని ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండల కేంద్రమైన చిల్లకల్లు మండల పరిషత్ కార్యాలయంలో శనివారండిఆర్‌డిఏ ఆధ్వర్యంలో డ్వాక్రా మహిళలకు పెరటికోళ్ళు, పొట్టేళ్ళ పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ప్రభుత్వవిప్ ఉదయభాను పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్ క్రాంతిపథం ద్వారా 60 యూనిట్ల పెరటికోళ్ళు, 20 యూనిట్ల పొట్టేళ్ళ పంపిణీచేస్తున్నట్లు వెల్లడించారు. మధ్యతరగతి కుటుంబాలకు ఆదాయాన్ని సమకూర్చే విధంగా సిఎం జగన్ కులాలు, మతాలు, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలుచేస్తున్నారన్నారు. గడచిన మూడున్నరేండ్ల పాలనలో మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి మహిళా పక్షపాతిగా నిరూపించుకున్నారని కొనియాడారు.

**నేడు దివంగత విశ్వనాథం విగ్రహావిష్కరణ:** జగ్గయ్యపేట పంచాయితీ సర్పంచ్‌గా, సమితి అధ్యక్షులుగా, వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్‌గా సుదీర్ఘకాలం సేవలు అందించిన దివంగత వైఎస్ఆర్‌సిపి నేత సామినేని విశ్వనాథం కాంశ్య విగ్రహాన్ని ఈనెల 5వ తేదీ ఉదయం గం.10లకు ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను ఆధ్వర్యంలో ఆవిష్కరణ జరుపనున్నట్లు పార్టీ నాయకులు తెలిపారు. ఈకార్యక్రమానికి అతిథులుగా రాష్ట్ర గృహనిర్మాణశాఖ మంత్రి జోగి రమేష్, మాజీకేంద్ర మంత్రి ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు, మాజీ హోంమంత్రి వసంత నాగేశ్వరరావు, నందిగామ, మైలవరం, తిరువూరు ఎంఎల్‌ఏలు మొండితోక జగన్మోహనరావు, వసంత కృష్ణప్రసాదు, కొక్కిలిగడ్డ రక్షణనిధి, జగ్గయ్యపేట మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, ప్రముఖ పారిశ్రామికవేత్త సామినేని రవిచంద్ పాల్గొంటారని పేర్కొన్నారు.

### మధ్యాహ్న భోజన పథకం వంటమనుషులకు,ఆయాలకు

## గౌరవ వేతనాల చెల్లింపులో ఆలస్యం వద్దు

### పాఠశాలవిద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్

### బిల్లులు సక్రమంగా పంపనందునే వారి గౌరవవేతనాల చెల్లింపులో జాప్యం

**విజయవాడ,మార్చి4,ప్రభాతవార్తప్రతినిధి:** మధ్యాహ్నం భోజనం గోరుముద్ద కార్యక్రమంలో వంట పనివారికి,ఆయాల గౌరవవేతనాలు సంబంధించిన బిల్లులు సకాలంలో పంపించాలని పాఠశాలవిద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ ఆదేశించారు.ఆ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ ప్రతి నెలా వంట మనుషులు, ఆయాలకు(టాయిలెట్లు శుభ్రం చేసేవారు) వారి చెల్లించే గౌరవ వేతనాలుకు సంబంధించిన బిల్లులను వాటిని తయారు చేసే సహోద్యుగులు నిర్ణిత సమయంలో పరిశిలించాలన్నారు.వాటిని వెంటనే పంపినప్పుడే ఆ ఉద్యోగులకు కరెక్టటమ్‌కు వెతనాలు అందుతాయని సహోద్యుగులు భావించాలన్నారు. బిల్లులు చేసే వారకి ప్రతి నెలా సక్రమంఆ జీతం అందుతున్నప్పుడు కింద సిబ్బందికి ఎందుకు ఇవ్వలేఏక పోతున్నారనే ఆలోచన చేయాలన్నారు. వంట మనుషులు,ఆయాల గౌరవవేతనాల బిల్లులకు సంబంధించి ఎలా పరిశీలించి,ఎలా చెల్లించాలని అనే విషయంలో అయిదు సూచనలను పొందుపర్చడం జరి గిందన్నారు.అయితే వీరి గౌరవ వేతన బిల్లులను 5 అంచెల్లో సదను సబ్జెక్టను నిర్వహించే తరగతతి ఉపాధ్యాయులు,



పాఠశాల ప్రధానోపా ధ్యాయులు,మండల విద్యాశాఖ అధికారి,డిప్యూటీ విద్యాశాఖ అధికారి,జిల్లా విద్యాశాఖ అధికారి.మధ్యాహ్న భోజన పథకం సంచాలకులు పరిశీలించడం జరుగుతుందన్నారు. వాస్తవానికి ఇది ఆలస్యమయ్యే ప్రక్రియ గుర్తించాలన్నారు. అయితే వీరంతా తమ బాధ్యతలను వేగవంతంగా నిర్వహించాలన్నారు.అందులో ఎలాంటి తప్పు లకు అవకాశం ఇవ్వకుండా నిర్ణీత సమయంలో పూర్తిచేయాలని పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ అన్నారు.





శనివారం మంగళగిరి టిడిపి కార్యాలయంలో లీగల్‌సెల్ సమావేశ దృశ్యం

# నేటి నుండి సింగరకొండ తిరునాళ్ళు

## నేడు ధ్వజారోహణంతో ఉత్సవాలు ప్రారంభం, 7న ప్రధాన రథోత్సవం

**అద్దంకి, మార్చి 4, ప్రభాతవార్త :** రాష్ట్రంలోనే ప్రసిద్ధి గాంచిన సింగరకొండ శ్రీలక్ష్మీనరసింహాస్వామి, శ్రీ ప్రసన్నాంజనేయస్వామి 68వ వార్షిక తిరనాళ్ల మూడు రోజుల పాటు జరగనున్నది. ఈనెల 5వ తేదీనుండి 7వ తేదీ వరకు తిరునాళ్ల ఉత్సవం నిర్వహించనున్నారు. ప్రధాన 7వ తేది జరగనున్నది. తిరునాళ్ల ప్రారంభ సూచికగా 5వ తేది ఆదివారం ఉదయం 8.30గంటలకు గణపతి పూజతో ప్రారంభమై 9గంటలకు ధ్వజారోహణతో తిరునాళ్ల ఉత్సవం లాంఛనంగా ప్రారంభమౌతుంది. రాత్రి 7గంటలకు గజవాహన సేవ, జరుగుతుంది. 2వ రోజు 6వ తేది సోమవారం ఉదయం 5గంటలకు సుప్రభాతసేవతో ఉత్సవం ప్రారంభమౌతుంది. రాత్రి 7గంటలకు ఉష్ట్ర వాహన సేవ, జరుగుతుంది. ఇక ప్రధానంగా 3వ రోజు 7వ తేది మంగళవారం తిరునాళ్ల మహోత్సవం ఉదయం 4.30గంటలకు సుప్రభాతసేవతో ప్రారంభమౌతుంది. రాత్రి 7గంటలకు రథోత్సవంతో ప్రధాన తిరునాళ్ల ప్రారంభమౌతుంది. ఈ మూడు రోజులపాటు జరిగే ఆయా కార్యక్రమాలలో ప్రధాన దాతలు, ప్రజా ప్రతినిధులు ఆధ్వర్యంలో నిర్వహిస్తారు. ఈ ఉత్సవానికి ఇటు ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలనుంచి భక్తులు పెద్దఎత్తున పాల్గొంటారు.





**సింగరకొండ చరిత్ర :** రాష్ట్రంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో ఒకటిగా శ్రీ ప్రసన్నాంజనేయస్వామి పుణ్యక్షే త్రం విరాజిల్లుతుంది. భక్తుల పాలిట కొంగుబంగారంగా, పిలిస్తే పలికే దైవంగా, మహార్షుల తపశక్తులతోస్వామివారే స్వయంగా ఆవిర్భవించి క్షేత్ర మహిమలు కలిగిన దివ్య క్షేత్రంగా, సింగరకొండ విరాజిల్లుతుంది. కొండకోనలతో ప్రకృతి రమణీయతకు దర్పణం పడుతూ సామివారి పాదచెంతనే ఉన్న భవనాశి తటాకం, చూసే వారికి చూడముచ్చటగొల్పుతుంది. దేవస్థానం చరిత్రకు సంబంధించి అనేక గాథలు ప్రచారంలో ఉన్నాయి. సుమారు 211 సంవత్సరాల క్రితం శ్రీలక్ష్మీనరసింహ స్వామివారి దేవాలయం ప్రాంగణంలో ధ్వజస్తంభంప్రతిష్ట జరుగుతుండగా తేజోసంపన్నుడైన ఒక యోగి కొండ దిగువున భవనాసి తటాకం ఒడ్డున శ్రీ ప్రసన్నాంజనేయస్వామి వారి విగ్రహాన్ని ప్రతిష్టి ంచి అదృశ్యం అయ్యారని చరిత్ర నానుడి. ఆ అద్భుతాన్ని కొండపై నుండి చూసిన వేలాది మంది భక్తులు భక్తి శ్రద్దలతో స్వామివారికి పూజలు అర్పించారు. అప్పటి నుండి సింగరకొండ దివ్యక్షేత్రంగా విరాజిల్లుతుంది. వాస్తు ఆగమన శాస్త్రాలను అనుసరించి క్షేత్రము యొక్క ఉత్తర ఈశాన్య దిశలో సువిశాలమైన భవనాసి తటాకం, దక్షణ నైరుతి దిశలో ఎత్తైన కొండ ఉండటం ఈక్షేత్రం ప్రాముఖ్యతను సంతరించుకొన్నట్లు వేద పండితులు పేర్కొంటున్నారు. ఈక్షేత్రం అధిపతిగి శ్రీలక్ష్మీనరసింహస్వామి, ఉండటం మరోప్రత్యేకత, భక్తులు అభిష్టాలను నెరవేరుస్తున్న శ్రీ ప్రసన్నాంజనేయస్వామి కొలుదీరి ఉన్న క్షేత్రం గొప్ప హనుమక్షేత్రంగాప్రసిద్ధచెందింది. ప్రజలలో చాటీలేని భక్తినిఆధ్యాత్మిక ప్రవృత్తిని పెంపొందించే పవి త్ర పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతుంది.

**సామాజిక సత్రాలలో అన్నదానాలకు ఏర్పాట్లు పూర్తి :** సింగరకొండలో అన్ని సామాజిక వర్గాల వారిగా సత్రాలు ఏర్పాటు చేశారు. సత్రాలు, వసతి గృహాలు, భోజనశాలలు, మారుతి భవన్, దామచర్ల ఆంజనేయులు, సక్కుబాయమ్మల అతిథి గృహం, పంచాయతీరాజ్ అతిథి గృహం భక్తుల వసతి కోసం సిద్దంగా ఉన్నాయి. మరో 12 సామిజిక వర్గాలకు చెందిన స త్రాలు భక్తులకు అందుబాటులో ఉన్నాయి.

**ఏర్పాట్లు పూర్తి :** సింగరకొండ తిరునాళ్లను పురస్కరించుకొని ఆలయ పాలకమండలి, అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో ఏర్పాట్లును పూర్తి చేశారు. ఇప్పటికే రెండు పర్యాయాలు చీరాల ఆర్‌డిఓ అధ్యక్షతన ఏర్పాట్లుపై సమీక్షాసమావేశాన్ని అన్నిశాఖల అధికారుల సమక్షంలో ఏర్పాటు చేసారు. ఆలయాలను సర్వాంగసుందరంగా తీర్చి దిద్ది భక్తులకు మూడు రోజుల పాటు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లును నిర్వహించారు. ప్రసన్నాం జనేయస్వామి దేవస్థానాకి సంబంధించి కోట శ్రీనివాసకుమార్, సహాయ కమీషనర్ తల్లాప్రగడ సుభద్ర, పాకలమండలి సభ్యులు, అధికార సిబ్బంది, ఆధ్వర్యంలో ఏర్పాట్లును పూర్తి చేశారు. ఆలయ పరిసరాలను సర్వాంగసుందరంగా తీర్చిదిద్దారు. విద్యుత్ లైట్లతో సింగరకొండను దేదీప్యామానంగా వెలుగొందేలా తీర్చిదిద్దారు. అదే విధంగా తిరునాళ్ల ఉత్సవానికి హాజరుకావాలని కరపత్రాలు, వాల్‌పోస్టర్‌ల ద్వారా ప్రచారాన్ని నిర్వహించడమే కాక, ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని ప్రజా ప్రతినిధులు అధికారులకు కూడ ఆలయ తరుపున పాలకమండలి, అధికార యంత్రాంగం ప్రత్యేక ఆహ్వానాలు పలికింది. అదే విధంగా లక్ష్మీనరసింహాస్వామి పాలకమండలి చైర్మన్ నర్రావుల ఏడుకొండలు, ఇ.ఓ. కోటిరెడ్డి, పాలకమండలి సభ్యులు ఆధ్వర్యంలోకొండపై కూడ ఏర్పాట్లను పూర్తి చేశారు. వీరికూడ పలువురు ప్రముఖులకు తిరునాళ్ల ఆహ్వానాలను అందజేశారు. ఏది ఏమైనా తిరునాళ్లను ఘనంగా నిర్వహించేందుకు అన్నిశాఖల అధికారులు సమిష్టిగా తమ ఏర్పాట్లును పూర్తిచేశారు.

# దిగ్విజయంగా సాగుతున్న లక్షమోదక లక్ష్మీగణపతి హవనము

### వైభవంగా పుష్కరిణి గణపతికి ఏకాదశ హారతులు

**కాణిపాకం, మార్చి 4 ప్రభాతవార్త:** సత్యప్రమాణాలకు నెలవైన కాణిపాకం శ్రీస్వయంభు శ్రీవరసిద్ది వినాయకస్వామివారి దేవస్థానంలో ఈనెల 3 నుండి 5 వరకు ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న లక్షమోదక లక్ష్మీ గణపతి హవనము మహాయజ్ఞం కార్యక్రమంను రెండోరోజు శనివారం కూడా దిగ్విజయంగా నిర్వహించారు. లోక క్షేమం కోరుతూ దేశం సుభిక్షంగా వుండాలని రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా కాణిపాకం ఆలయంలో లక్షమోదక లక్ష్మీ గణపతి హవనమును విశాఖ శ్రీశారదా పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వరూపానంద్రేంద్ర సరస్వతి మహాస్వామి, పీఠం ఉత్తరాధికారులు శ్రీశ్రీశ్రీ స్వాత్మానంద్రేంద్ర సరస్వతి స్వాముల వారి పర్యవేక్షణలో ఆలయ చైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి, ఈఓ ఎ.వెంకటేశుల ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు, రుత్వికులు మూడు రోజుల పాటు జరుగనున్న లక్షమోదక లక్ష్మీగణపతి హవనము మహాయజ్ఞంను శుక్రవారం నుండి నిర్వహిస్తున్న విషయం విధితమే. ఈమేరకు ఈయజ్ఞాని ్ని విశాఖ శ్రీశారదా పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వరూపా నంద్రేంద్ర సరస్వతి మహాస్వామి జ్యోతి ప్రజల్వన చేసి ప్రారంభించగా ఉదయం,సాయంత్రం వేళల్లో పలు రకాల హోమాలను, పూజలను నిర్వహించారు. అలాగే రెండో రోజు ఉదయం స్వామీజీలు స్వామివారిని దర్శించుకున్న అనంతరం యాగశాలకు చేరుకుని యాగశాలలోని స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులకు ప్రత్యేక హారతి కార్యక్రమంను నిర్వహించారు. అలాగే రుత్వికులు, అర్చకులు వేదపండితుల మంత్రోచ్ఛారణ నడుమ గణపతిపూజ, మణ్టపారాధన, మూలమన్త్ర జపము, మోదకహవనము, లఘుపూర్ణాహుతి, మహా నివేదన, నీరాజన మంత్ర పుష్పములు, తీర్థ ప్రసాద వినియోగము గావించారు.



లక్షమోదక లక్ష్మీ గణపతి హవనము సందర్భంగా యాగశాలలో స్వామి, అమ్మవార్లకు ప్రత్యేకహారతులిస్తున్న శ్రీశారదా పీఠాధిపతులు స్వరూపానంద్రేంద్ర సరస్వతి మహాస్వామి

అలాగే సాయంత్రం 4 గంటల నుండి 8.30 గంటల వరకు గణపతిపూజ, మణ్టపారాధన, మూలమన్త్ర జపము, మోదకహవనము, మహా నివేదన, నీరాజన మంత్ర పుష్పములు, వేదస్వస్థి, తీర్థ ప్రసాద వినియోగము నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి, ఈఓ ఎ.వెంకటేశు, ఈఈ వెంకట నారాయణ, ఏఈఓ విద్యాసాగర్‌రెడ్డి, సూపరెండెంట్ కోదండపాణి, అర్చకులు, వేదపండితులు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

# వివేకా హత్య సూత్రధారులకు కఠిన శిక్ష పడాలి

### -టిడిపి జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి శ్రీరాం రాజగోపాల్

**జగ్గయ్యపేట, మార్చి 4, ప్రభాతవార్త :** వివేకానందరెడ్డి క్రూర హత్య నేరంలో సూత్రధారులు ఏస్థాయిలోవున్నా కఠిన శిక్ష పడాలని, లేకుంటే వారు నరహంతకులుగా విచ్చలవిడిగా రెచ్చిపోతారని టిడిపి జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఆందోళన వ్యక్తంచేశారు. శనివారం ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని తన నివాసంలో మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు, పలువురు టిడిపి నాయకులతో కలిసి జగనాసుర రక్త చరిత్ర పుస్తకాలను రాజగోపాల్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రజల మానప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. వివేకా హత్యకేసులో సూత్రధారులు, పాత్ర ధారులను ఏమాత్రం ఆలస్యంలేకుండా సిబిఐ కోర్టు బోనులో నిలబెట్టాలని డిమాండ్‌చేశారు. ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు మేకా వెంకటేశ్వర్లు, మైనేని రాధాకృష్ణ, ధూళిపాళ్ళ లక్ష్మణరావు, మారేపల్లి శౌరి, తాండవ కృష్ణ, ఏపూరి చిన్నాయ్, అనుమోల వేదాద్రి, అయ్యప్ప, సత్యనారాయణ,భూక్యా స్వామినాయక్, బాణావత్ కాంతానాయక్, నాగేశ్వరరావునాయక్, అప్పికట్ల రామారావు తదితరులు పాల్గొన్నారు.





జగనాసుర రక్తచరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న టిడిపి జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి శ్రీరాం రాజగోపాల్, పార్టీ నాయకులు. అన్నక్యాంటీన్‌లో భోజనాలు వడ్డిస్తున్న నాయకులు

**అన్నక్యాంటీన్‌లో కొనసాగుతున్న అన్నదానం:** ఎన్‌టిఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ మంత్రి నెట్టెం రఘురామ్ పర్యవేక్షణలో టిడిపి జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నక్యాంటీన్ ద్వారా పేదలు, కార్మికుల క్షుద్బాధను తీరుస్తూ నిత్యఅన్నదాన కార్యక్రమాన్ని నిర్విరామంగా కొనసాగిస్తున్నారు. శనివారం రాజగోపాల్ వితరణతో భోజనాలు ఏర్పాటుచేసి స్వయంగా ఆయనే వడ్డింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎన్‌టిఆర్ శతజయంతోత్సవాల్లో భాగంగా చేపట్టిన ఈసేవా కార్యక్రమాన్ని రాజగోపాల్ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారు.

# శ్రీకాళహస్తీశ్వరాలయంలో పిఆర్‌ఓ వ్యవస్థ డొల్ల!

### రికార్డు అసిస్టెంట్ బాధ్యతలు నిర్వర్తించగలరా?

**శ్రీకాళహస్తి,మార్చి 4 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లాలో గల శ్రీకాళహస్తీశ్వరాలయంలో పిఆర్‌ఓ వ్యవస్థ డొల్లగా మారింది.గతంలో ఎంతో పటిష్టంగా ఉన్న పిఆర్‌ఓ వ్యవస్థనేడు డొల్లగా మారింది. ఇక్కడ ఎవరు పిఆర్‌ఓనో ఎవరు కాదో అంతుచిక్కని సమస్యగా మారింది.గతంలో పిఆర్‌ఓ వ్యవస్థ అంటే ఎంతో పటిష్టంగా ఉండేది. పిఆర్‌ఓ కార్యాలయంలో ఒకరిద్దరు ఉండే వారు. పిఆర్‌ఓతో పాటు అసిస్టెంట్ పిఆర్‌ఓ ఉండేవారు. వారు రికార్డులను చక్కగా నిర్వహించే వారు.ప్రోటోకాల్ జాబితాను నిర్వహించే వారు. ప్రతిరోజూ ఎవరు విఐపి వస్తున్నారో వారికి దేవస్థానం తరఫున అందిస్తున్న ఆశీర్వచనాల వివరాలను పొందుపరచే వారు.

**ఏడాదిగా పిఆర్‌ఓ వ్యవస్థ అస్తవ్యస్తం:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో పిఆర్‌ఓ వ్యవస్థఅస్తవ్యస్తంగా మారింది. ముఖ్యంగా ఏడాదిగా పిఆర్‌ఓ వ్యవస్థ నీరుగారి పోయింది. ఇక్కడ సమర్థవంతులైన అధికారి లేదు. ప్రస్తుతం పిఆర్‌ఓ కార్యాలయంలో పని చేయటానికి రికార్డు అసిస్టెంట్ సుబ్రమణ్యం, మరో ఉద్యోగి నాగభూషణంనాయక్‌ను నియమించారు. ప్రోటోకాల్ ఆఫీసర్‌గా ఎఇఓ సతీష్‌మాలిక్‌ను నియమించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఒక విఐపితో వెళ్ళి తిరిగి రావాలంటే గంట సమయం పడుతుంది. అయితే విఐపిలైతే పూజలు జరిపించుకోవాలంటే కనీసం గంటన్నర పడుతుంది. మరి ఆయన ఒక్కడే ఎలా నిర్వహించగలరు? మరో విఐపి వస్తే పరిస్థితి ఏమిటి? ఇక్కడ పిఆర్‌ఓ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. మరి ఎందుకో అధికారులు ఈ వ్యవస్థపై దృష్టి సారించటం లేదు. ఇక్కడ పిఆర్‌ఓ కార్యాలయం వద్ద ఎపిఆర్‌ఓల వ్యవస్థ గమనిస్తే ప్రతి ఒక్కరి మెడలో గుర్తింపుకార్డు ఉంటుంది. వారు ఆలయంలోనికి వెళితే గేట్టు తెరచుకోవాలి. లేదంటే ఇక హంగామానే.

**సిబ్బంది కొరత?:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో సిబ్బంది కొరత ఏర్పడింది. గత ఏడాది జనరల్ బదిలీల్లో శ్రీశైలం నుంచి కొందరిని బదిలి చేసారు.ఇక్కడ నుంచి మరి కొంతమందిని అక్కడకు పంపారు.అక్కడకు పంపిన వారందరూ తిరిగి సిఫార్సులతో ఇక్కడకు చేరుకున్నారు.అయితే ఇక్కడ మరే ఇతర ఆలయాల్లో లేని



విధంగా నెలకొక మారు ఒక్కొక్క సారి 15రోజులకొక మారు బదిలీలు జరుగుతున్నాయి. దాంతో వ్యవస్థ అస్తవ్యస్తంగా మారుతుంది. శివరాత్రి ముందు పిఆర్‌ఓ కార్యాలయంలో బదిలీలు చేసారు.దాంతో శివరాత్రి సమయంలో గందరగోళంగా మారింది. ప్రస్తుతం ఆలయంలో చోటుచేసుకున్న పరిస్థితి ఆగమ్యగోచరంగా ఉంది.ఈ సమస్యకు సంబంధించి సంబంధిత ఎఇఓ ప్రసాద్‌ను వివరణ కోరగా ఇక్కడ సిబ్బంది కొరతతో అందుబాటులో ఉన్న వారిని నియమించాము. త్వరలోనే ఈ వ్యవస్థను ప్రక్షాళన చేస్తాము. గతానుభవం ఉన్న వారిని పరిశీలించి నియమిస్తామని వివరణ ఇచ్చారు.

## అండగా నిలిచే ప్రతి అడ్వకేట్‌కు అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రాధాన్యత:చంద్రబాబు

**మంగళగిరి, మార్చి 4,ప్రభాతవార్త :** అండగా నిలిచే ప్రతీ అడ్వకేట్‌కు అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రాధాన్యం కల్పిస్తానని టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.మంగళగిరి టిడిపి కేంద్ర కార్యాలయంలో శనివారం తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ రాష్ట్రస్థాయి సమావేశం జరిగింది. కార్యక్రమంలో టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు,రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు,పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు పోశాని వెంకటేశ్వర్లు,ఇతర లీగల్‌సెల్ నేతలు పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ వైసీపీపై పొలిటికల్ ఫైట్‌తోపాటు లీగల్ ఫైట్ తప్పదన్నారు.అధికార దుర్వినియోగాన్ని న్యాయవాదులు అడ్డుకోవాలని పిలుపునిచ్చారు.ప్రభుత్వ అక్రమ కేసుల నుంచి నాలుగేళ్ళుగా టిడిపి నేతలను,కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుతున్న అడ్వకేట్లకు వందనాలు తెలియజేశారు.చరిత్రలో అడ్వకేట్లకు పాత్ర ఎప్పుడూ కీలకమే.స్వాతంత్ర్య ఉద్యమం సమయంలో కూడా లాయర్లు కీలకపాత్ర పోషించారని కొనియాడారు.ధనవంతులుకాదు,విద్యావంతులు రాజకీయాల్లోకి రావాలనేది టిడిపి సిద్దాం తమన్నారు.తొలి ఎన్నికల్లో 20మంది డాక్టర్లు,8మంది ఇంజనీర్లు,125మంది గ్రాడ్యూయేట్లు,28మంది పోస్టు గ్రాడ్యూయేట్లు టిడిపి టిక్కెట్లు ఇచ్చిందని గుర్తుచేశారు.ఏకంగా 47మంది అడ్వకేట్లకు టిడిపినాడు టిక్కెట్లు ఇచ్చిందని యనమల,బాలయోగి,ఎర్రం నాయుడు,ఆలపాటి రాజేంద్రప్రసాద్,నక్కా ఆనంద్‌బాబు,వంటి వాళ్ళు లాయర్లుగా పనిచేశారని అన్నారు. ఒకప్పుడు టిడిపిలీగల్‌సెల్ అధ్యక్షుడిగా ఉన్న కనకమేడల ఇప్పుడు ఎంపిగా ఉన్నారన్నారు.తాను 1978 నుంచి శాసనసభ్యుడిగా ఉన్నాను కానీ ఎప్పుడూ రాష్ట్రంలో ఇలాంటి పరిస్థితి చూడలేదని మండిపడ్డారు. కార్యకర్తలు నేడు ధైర్యంగా పోరాటం చేస్తున్నారంటే దానికి బలమైన టిడిపి లీగల్ సెల్ సభ్యులే కారణమని మీ అండతోనే కార్యకర్తలు ఫైట్ చేస్తున్నారన్నారు కేసుల విషయంలో 41ఏ నోటీసు ఇచ్చే పరిస్థితి తీసుకురావడానికి అడ్వకేట్ల చొరవ,పోరాటం కారణం దీంతో ఇప్పుడు కేసుల్లో ముందు నోటీసులు ఇవ్వాల్సి వస్తుందని తెలిపారు.రాష్ట్రంలో పర్యటనలకు వెళతుంటే జీవో నెంబర్ 1 తెచ్చి అడ్డంకులు సృష్టిస్తున్నారని విమర్శించారు.

విచిత్రం ఏంటంటే యువగళంలో 12కేసులు పెడితే.9కేసులు పోలీసులే పెట్టారని ఎద్దేవ చేశారు.ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్ల వెరిఫికేషన్‌తోపాటు..ఎన్నికల సమయంలో నామినేషన్ ప్రక్రియ సక్రమంగా జరిగేలా అడ్వకేట్లు సహకరించాలని అలాగే సాధారణ ఎన్నికప్పుడు వైసీపీ అనేక అక్రమాలకు తెరతీస్తుంది.వాటిని ఎదుర్కోవడానికి మనం సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

# ఘనంగా జెమ్స్ పబ్లిక్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు

**గుంటూరు విద్య, మార్చి 4,ప్రభాతవార్త :**
నేటి ఆధునిక పోటీ ప్రపంచంలో విద్యావిదానంలో వస్తు న్న విప్లవాత్మక మార్పులకు అనుగుణంగా అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో అత్యుత్తమ విద్యాబోధనలను అందిస్తూ ఉత్_మ విద్యార్థులుగా తీర్చిదిద్దుతూ ఝాన్సీ లక్ష్మీ,సాంబశివరావు ఫౌండర్ అండ్ చైర్మన్ ఆద్వర్యంలో నడపబడుతున్న



రైన్‌ట్రీపార్కులోని జెమ్స్ పబ్లిక్ స్కూల్ 10వ వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి.ముఖ్యఅతిధులుగా రాజకుమారి,డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ అడ్మినిస్ట్రేషన్ నారాయణరావు,ప్రొ వైస్ చాన్సలర్ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ,బి.కరుణ రిజిస్ట్రార్ ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం అనిల్‌కుమార అడిషనల్ ఎస్పీలు అతిధిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచసూత్రాలతోనే విద్యార్థులు ఉన్నత స్థానాలకు వెళ్తారన్నారు.ప్రసన్న రాణి మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయి విద్యా ప్రమాణాలతో విద్యార్థులకు విద్యాబోధన అందించడమే కాకుండా విద్యార్థుల్లో దాగిఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ముఖ్యంగా జెమ్స్ స్కూల్లో క్రీడలను ప్రోత్సహిస్తూ విద్యార్థులో_ దాగియునన క్రీడా ప్రతిభను ప్రోత్సహించేందుకు అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటుచేయడం జరిగిందన్నారు.విద్యా సంవత్సరంలో అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ముఖ్యఅతిధులచే బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో నిర్వహించారు.కార్యక్రమంలో జేమ్స్ పబ్లిక్ స్కూల్ మేనేజర్ మనోహర్‌రెడ్డి,స్కూల్ విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు మరియు స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

# అవగాహన..లో ప్రముఖ రచయిత్రి రామలక్ష్మీ మృతికి సంతాపం

**గుంటూరు కల్చరల్, మార్చి 4,ప్రభాతవార్త :**
తన మనస్సులోని అభిప్రాయాలను స్వేచ్ఛగా నిక్కచ్చిగా నిర్భయంగా చెప్పిన అతికొద్ది మంది రచయిత్రుల్లో కె.రామలక్ష్మీ ఒకరని ఆమె మృతి సాహితీరంగానికి,పుస్తకప్రియులకు తీరని లోటని అవగాహన సంస్థ సంతాపం ప్రకటిస్తుంది.ఏడుతరాల జీవితాలను,సినీసాహిత్య రంగాలను అత్యంత సన్నిహితంగా చూసిన రచయిత్రి కె.రామలక్ష్మీ అని ఆమె రాసిన నవలలు,కథలు ఎప్పటికీ పుస్తకాభిమానులకు గుర్తిండిపోతాయని అవగాహన జోహర్లు అర్పిస్తుంది.తెలుగు సాహిత్యరంగంలోని కవులు,రచయితల దాంపత్యజీవితాలను ప్రస్తావిస్తూ వెలిసిపోయిన దాంపత్యం పేరుతో రాసిన పుస _కం విస్తృత ప్రచారం పొందిందని,విడదీసే రైలుబళ్ళు,మెరుపుతీ,అవతలిగట్టు,లాంటి అనేక నవలలు రాశారని రామలక్ష్మీ మరణం తెలుగుసినీ,సాహిత్యరంగాలకు తీరని లోటని అవగాహన సంస్థ నివాళులరి ్పస్తుంది.

# కళ్ళం ఇంజనీరింగ్ కళాశాల్లో 12వ వార్షికోత్సవ వేడుకలు

**గుంటూరు విద్య, మార్చి 4,ప్రభాతవార్త :**
కళ్ళం హరనాధరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల్లో 12వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి విద్యాప్రణాళికా డైరెక్టర్ జెఎన్‌టియుకె కాకినాడ,డాక్టర్ కెవిఎస్‌జి మురళీకృష్ణ ముఖ్యఅతిధిగా విచ్చేశారు.కార్యక్రమంలోఆయన మాట్లాడుతూ ప్రస్తుత ఆధునిక సాంకేతిక విద్యారంగంలో ఇంజనీరింగ్ విద్యార్థులకు అపరిమిత ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని,ఇతర



విదేశీ భాషల్లో తర్ఫీదును పొంది,ఉద్యగాలను కూడా వర్సిటి తరుపున అందిస్తామని విద్యార్థులకు హామీ ఇచా ్చరు.మెరిట్ విద్యార్థులకు ముఖ్య అతిధి చేతుల మీదుగా రూ.25లక్షల మెరిట్ స్కాలర్‌షిప్ రూపంలో అందజేశారు.మన కళ్ళం హరనాధరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే ఇంత పెద్దమొత్తంలో మెరిట్ స్కాలర్‌షిప్ రూపంలో మెరిట్ విద్యార్థులకు అందించడం చాలా గొప్ప విషయంగా పేర్కొన్నారు.కళాశాల చైర్మన్ కళ్ళం మోహనరెడ్డి,వైస్ చైర్మన్ పి.వేంకటేశ్వరరెడ్డి,కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం ఉమాశంకరరెడ్డి,ప్రిన్సిపాల్ డాక్టర్ బి.ఎస్.బి.రెడ్డి,మరియు అడ్మినిస్ట్రేటివ్ అధికారి కళ్ళం నవ్య,ఉపాధి కల్పన విభాగాధిపతి డాక్టర్ పి.ఎల్.మాధవరావు,వివిధ విభాగాధిపతులు,ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# కనుల పండువగా సంతానలక్ష్మీ నారాయణుల కళ్యాణం

**గుంటూరు కల్చరల్, మార్చి 4,ప్రభాతవార్త :** స్థానిక అరండల్‌పేటలోని శ్రీఅష్టలక్ష్మీ సమేత లక్ష్మీ నారాయణ స్వామి దేవస్థానంలో వార్షిక బ్రహ్మోత్సవాలు ఆదివారం నుండి గురువారం వరకు నిర్వహిస్తున్న క్రమంలోశనివారం ఉదయం ఆలయ ప్రధానాచార్యులు మర్రిపాటి ప్రసాద్ బృందం



ఆధ్వర్యంలో శ్రీచక్రాభిషేకాలు,నిత్యపూజలు అనంతరం భక్తిశ్రద్దలతో వేదమంత్రాల నడుమ సంతానలక్ష్మీ నారాయణుల కళ్యాణం కన్నుల పండువగా జరిగింది.తొలుత కళ్యాణంలో గణపతి పూజ,పుణ్యాహావాచనం, కలశస్థాపన,రక్షాధారణ వంటి అనేక కార్యక్రమాల్లో పాల్గొన్న దంపతులచే ఆచార్యులు మంత్రార్ధలను వివరిస్తూ కనుల పండువగా కళ్యాణాన్ని నిర్వహించారు.ప్రత్యేకంగా శనివారం కావడంతో సంతానలక్ష్మీ నారాయణుల కళ్యాణమూర్తులకు పుష్పాభిషేకం నిర్వహించారు.కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు పేదలకు అన్న ప్రసాద వితరణ జరిగింది.ఈ సందర్భంగా మర్రిపాటి ప్రసాద్ మాట్లాడుతూ ప్రతిరోజు కళ్యాణ అమ్మవార్లకు కుంకుమాపూజ సువాసినులచే నిర్వహిస్తున్నామన్నారు.అమ్మవార్ల కళ్యాణంలో భాగంగా ఆదివారం ఉదయం విజయలక్ష్మీ నారాయణుల కళ్యాణం వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రతిరోజు రాత్రి 8గంటలకు ప్రత్యేకంగా విశేష నక్షత్ర హారతి ఉంటుందని,భక్తులు విశేషంగా పాల్గొని అమ్మవారి స్వామివార్ల కృపకు పాత్రులు కావాలని కోరుతున్నామన్నారు.

# ఉల్లాసంగా బృందావన్ శ్రీనివాసునికి హనుమత్ సేవ

**గుంటూరు కల్చరల్, మార్చి 4,ప్రభాతవార్త :**
స్థానిక బృందావన్ గార్డెన్ ్స లోని గుంటూరు తిరుపతి కంచికామకోటి పీఠ పద్మావతి గోదా సమేత శ్రీవేంకటేశ్వరస్వామి వారి దేవాలయంలో శుభకృత్ నామ సంవత్సరం 24వ వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్న క్రమంలో శనివారం ఉదయం బృందావన్ శ్రీనివాసుని హనుమత్ వాహనంపై తిరువీధుల్లో



మహిళలు ఉత్సాహంగా నగరోత్సవం నిర్వహించారు.సాయంత్రం పద్మావతి గోదా సమేత శ్రీనివాసుని గరుడవాహనంపై ఆలయ ఉపాధ్యక్షులు లంకా విజయబాబు మరియు పాలకవర్గం ఆధ్వర్యంలో తిరువీధుల్లో కనుల పండువగా నగరోత్సవం చేశారు.బ్రహ్మోత్సవ ఉపన్యాస కార్యక్రమంలో తాళ్ళాయపాలెం శైవక్షేత్రం శివస్వామి,పరశివానంద భారతీస్వామి,అనేకమంది ప్రముఖులు అతిధులుగా పాల్గొన్నారు.ఉపన్యాసకులుగా మధురవాక్ శిఖామణి శ్రీమాన్ ధనకుదరం పాల్గొని బ్రహ్మోత్సవ ప్రాశస్త్యాన్ని వివరించారు.బ్రహ్మోత్సవ ఉపన్యాస కార్యక్రమానికి బ్రహ్మశ్రీ నోరి నారాయణమూర్తి వ్యాఖ్యానంతో ఆలయ పాలకమండలి అధ్యక్షత సిహెచ్ మస్తానయ్య వహించారు.కార్యక్రమంలో బొల్లేపల్లి సత్యనారాయణ,కార్యదర్శి బొర్రా ఉమామహేశ్వరరావు,ఊటుకూరి నాగేశ్వరరావు,పుట్టగుంట ప్రభాకరరావు,అచ్యుత రామయ్య,కోశాధికారి లంకా సూర్యనారాయణ,తదితర పాలకవర్గం పాల్గొన్నారు...

# గజవాహనంపై నరసింహుడు

**మంగళగిరి, మార్చి 4,ప్రభాతవార్త :**
మంగళగిరి శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలో భాగంగా 7వరోజైన శనివారం స్వామివారు గజవాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని టెంకాయలు కొట్టి,కర్పూర నీరాజనాలు సమర్పించారు.ఈ ఉత్సవానికి కైంక్యప రులుగా పాతమంగళగిరి పద్మశాలీయ సంఘం వారు వ్యవహరించారు.ఉదయం నరసింహాస్వామి హంస వాహనంపై భక్తులకు కనువిందుగా దర్శనమిచ్చారు.ఈ ఉత్సవానికి కైంకర్యపరులుగా గోపాల సత్యవతి వేణుగోపాల వాసుదేవ, అరుణప్రియులు వ్యవహరించారు. ఉత్సవ ఏర్పాట్లను ఆలయ కార్యనిర్వాహణాధికారి అన్నపురెడ్డి రామకోటిరెడ్డి పర్యవేక్షించారు.



# విద్యార్థి దశనుంచే మానసిక,శారీరక దృఢత్వాన్ని పెంపొందించుకోవాలి

**--ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు**

**తాడేపల్లి, మార్చి 4,ప్రభాతవార్త :** ప్రతి స్త్రీ విద్యార్థి దశనుంచి మానసిక,శారీరక ధృడత్వాన్ని పెంపొందించుకోవాలని ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు పేర్కొన్నారు.నగరంలోని సీకె బాలికోన్నత పాఠశాల 41వ వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి.కార్యక్రమానికి ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడుతూ ఉన్నత చదువులకు మొదటి మెట్టు ప్రాధమిక



విద్య అనే విషయాన్ని అందరూ తెలుసుకోని ఉపాధ్యాయులు తరగతి గదిలో చెప్పే పాఠాలను శ్రద్ధతో అనుసరించినప్పుడే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు.41సంవత్సరాల చరిత్ర గలిగిన సీకే బాలికోన్నత పాఠశాలను ఇటీవల ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డితోకలసి తాను సందర్శించడం జరిగిందని,పాఠశాలను మరింత అభివృద్ధి చేసేందుకు పలు నిర్మాణాల నిమిత్తం సంబంధిత అధికారులకు తగు సూచనలు చేసినట్లు తెలిపారు.ప్రస్తుత సమాజంలో అసాంఘీక శక్తులు పెరిగి యువత చెడు వ్యసనాలకు బానిసలుగా మారుతున్నారని,స్త్రీలపై అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడి కుటుంబ సభ్యులను మానసిక వేదనకు గురిచేసు _ండడం ఎంతో భాదాకరమన్నారు.చట్టాలు ఉన ్నప్పటికీ స్త్రీలు ఎక్కడో ఒకచోట బాధింపబడుతూనే ఉన్నారని కాబట్టి ప్రతిస్త్రీ విద్యార్థి దశనుంచి మానసిక,శారీరక ధృఢత్వాన్ని పెంపొందించుకోవాలని కోరారు.కార్యక్రమంలో పలువురు పాఠశాల ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు విద్యార్థినులు పాల్గొన్నారు.

# శంకర్ కంటి వైద్యశాల 19వ వార్షికోత్సవం వేడుకులు

**పెదకాకాని, మార్చి. 4. ప్రభాతవార్త:**
పెదకాకాని గ్రామంలోని శంకర్ కంటి ఆసుపత్రి నందు ఘనంగా 19వ వార్షికోత్సవం వేడుకులను శనివారం నిర్వహంచారు, ఈ వేడుకులకు డాక్టర్.ఆర్.వి.రమణి, భరత్,మాదల రత్నగిరిబాబు ముఖ్యఅతిధిలుగా పాల్గొన్నారు,ఈ సందర్భంగా మేనేజింగ్ ట్రస్టీ ఆర్.వి.రమణి మాట్లాడుతూ మొదట 125 పడకలు,5గురు డాక్టర్లుతో 50,మంది సిబ్బందితో మొదలుపెట్టి ప్రస్తుతం



313 పడకలు60మంది డాక్టర్లుతో300 మంది సిబ్బందితో ఆంధ్రప్రదేశ్‌లో కంటివైద్య అందిస్తున్న అతిపెద్ద ఆసుపత్రిగా గుర్తిచబడినదిఅని తెలిపారు,ఆశుపత్రికి స్థలదాతలకు దాన్యవాదములు తెలిపారు.వారుచ్చిన 5ఎకరములుఆశుపత్రి అభివృద్ధి చెందుటకు దోహదపడినదని ఆసుపత్రి పక్కన ఉన్నయ1.50శెంట్లు నూతన ఆసుపత్రి భవన నిర్మణము త్వరలో చేపట్టి రెండుసంవత్సరంలో నూతన ప్రాంగణములో మరన్ని సేవలు అందజేస్తామని అన్నారు.

# పంచ సూత్రాలతోనే ఉన్నత స్థానాలకు

**- జిల్లా జాయింట్ కలెక్టర్ రాజకుమారి**

**పొన్నూరు, మార్చి 4,ప్రభాతవార్త:**
విద్యార్థులు పంచ సూత్రాలను(వస్త్ర సౌందర్యం, ముఖవర్చస్సు, మాటతీరు, విద్య, వినయం) సరైన దిశలో వినియోగించినట్లయితే జీవితంలో విద్యార్థులు అనుకున్న ఉన్నత స్థానాలకు సులభంగా చేరుకోగలరని జిల్లా జాయింట్ కలెక్టర్ జి.రాజకుమారి అన్నారు. గుంటూరు రూరల్ మండలం, పలకలూరులోని విజ్ఞాన్ నిరుల మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో రెండు రోజుల పాటు జరగనున్న జాతీయస్థాయి టెక్నికల్, కల్చరల్, ఫైన్ ఆర్ట్ ్స, లిటరరీ, స్పోర్ట్ ్స ఫెస్ట్ నిరులోత్సవ్-2023ఘనంగా ప్రారంభమైంది. ముఖ్య అతిథిగా పాల్గొన్న జాయింట్ కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ విద్యార్థులు ఏదైనా పనిని ఎఫిసియన్సీ తో పాటు ఎఫెక్టివ్‌నెస్‌గా చేస్తేనే ప్రయోజనం ఉంటుందన్నారు. విద్యార్థులు బుద్ధితో పాటు మనసును కూడా లగ్నం చేస్తేనే జ్ఞానాన్ని సంపాదించుకోగలరని పేర్కొన్నారు. నాయకత్వ లక్షనాలు, టీమ్ స్పిరిట్, క్రమశిక్షణ, నాలెడ్జ్, రెస్పాన్సిబిలిటీ, ప్రశ్నించేతత్వాన్ని అలవాటు చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు ఎప్పుడూ సమూహంలో ఒకడిగా ఉండకుండా పది మందికి దారి చూపే దిశలో ఎదగాలన్నారు. దేశం అభివృద్ధి చెందాలంటే మహిళల పార్టిసిపేషన్‌తో సాధ్యమన్నారు. ఏ సెక్టార్‌నైనా లీడ్ చేసే లక్షణాలను మహిళా విద్యార్థులు పెంపొందించుకోవాలన్నారు. మహిళా విద్యార్థులు పాజిటివ్ థాట్ ్స, పాజిటివ్ ఆటిట్యూడ్‌ను కలిగి ఉండి ఎక్కువ మంది విద్యార్థులతో మాట్లాడడం, కొత్త ప్రదేశాలను సందర్శించడం, ప్రకృతిని ఆస్వాదించడం వంటివి చేయడం వల్ల మానసికగా దృఢంగా ఉంటారని పేర్కొన్నారు.

**విల్ పవర్‌తో సాధ్యమే: నరసాపురం సబ్ కలెక్టర్ ఎం.సూర్యతేజ**

విద్యార్థులు ఏదైనా లక్ష్యాన్ని సాధించాలని దృఢ సంకల్పంతో నిశ్చయించుకొని విల్ పవర్‌తో కష్టపడితే సాధించలేనిదంటూ ఏది ఉండదని సబ్ కలెక్టర్ ఎం.సూర్యతేజ అన్నారు. విజ్ఞాన్ మహోత్సవ్ కార్యక్రమంలో యాంకర్‌గా చేసిన నేను....ఈ రోజు అదే కార్యక్రమానికి గౌరవ అతిథిగా హాజరవడం చాలా సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులందరికీ మోటివేషన్‌తో పాటు సెల్ఫ్ డిసిప్లేన్ ఉండాలన్నారు. విద్యార్థులు ఏదైనా పనిలో నూరుశాతం ఎఫర్ట్ పెడితేనే విజయం లభిస్తుందన్నారు. ప్రస్తుతం దేశంలో ఉన్న మానవ వనరులే దేశానికి పెద్ద బలమని పేర్కొన్నారు.



**మీ విజయమే నాకు సంతోషం: విజ్ఞాన్ ్స విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ రత్తయ్య**

విద్యార్థులు జీవితంలో మంచి ఉద్యోగాలు సాధించి ఉన్నత స్థానాలను అధిరోహిస్తే...మీకంటే నేనే ఎక్కువగా సంతోషపడతానని విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య అన్నారు. విజ్ఞాన్ నిరులోత్సవ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రత్తయ్య మాట్లాడుతూ లైఫ్ స్కిల్స్, టీమ్ స్పిరిట్, కమ్యూనికేషన్ స్కిల్స్, మేనేజ్‌మెంట్ స్కిల్స్ వంటివి క్లాస్‌రూమ్‌తో పాటు ఆటల్లో ఎక్కుగా పాల్గొనే విద్యార్థుల్లో త్వరగా డెవలప్‌మెంట్ అవుతాయని చెప్పారు. ఇలాంటి ఉత్సవాల్లో ఎవరైతే ఎక్కువగా పాల్గొంటారో వాళ్ళే క్యాంపస్ ఇంటర్వ్యూల్లో మొదట ఉద్యోగాలు సాధిస్తారని వెల్లడించారు. గడిచిన 20సంవత్సరాలలో సమాజంలో సోషల్ చేంజ్ బాగా వచ్చిందన్నారు. ఎకనామిక్ డెవలప్‌మెంట్, సోషల్ డెవలప్‌మెంట్ వంటివి జరగాలంటే మహిళలతోనే సాధ్యమన్నారు.

**33 విభాగాల్లో పోటీలు:** విజ్ఞాన్ నిరులోత్సవ్ జాతీయ ఉత్సవాల్లో భాగంగా మొత్తం 39అంశాల్లో పోటీలు ప్రారంభించారు. ఉత్సవాలను టెక్నికల్, కల్చరల్, ఫైన్ ఆర్ట్ ్స, లిటరరీ, ఎంబీఏ ఈవెంట్స్, స్పోర్ట్ ్స ఇలా ఆరు విభాగాలుగా విభజించి ఐడియాథాన్, క్విజిల్లా, కోడ్ హంట్, డాన్స్ మ్యూజిక్, ఫ్యాషన్ పరేడ్, స్కిట్ తెలుగమ్మాయి, తెలుగబ్బాయి, స్టాండప్ కామెడీ, మీమ్ తదితర అంశాల్లో పోటీలను ప్రారంభించారు.

**అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు:** నిరులోత్సవ్-2023 సంబరాల్లో భాగంగా సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను విశేషంగా అలరించాయి. కళాకారులు పలు నృత్య రూపకాలను అనుగుణంగా నర్తించి మంత్రముగ్దుల్ని చేశారు. ముఖ్యంగా జానపది, శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు ఓలలాడించాయి. అనంతరం కార్యక్రమానికి హాజరైన ముఖ్య అతిథులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో విజ్ఞాన్సన విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, నిరుల ప్రిన్సిపాల్ పాతూరి రాధిక, కన్వీనర్ డాక్టర్ వి.సుజాత, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తిరుమల కళాశాలలో షార్ట్ టర్మ్ శిక్షణ

**నరసరావుపేట, మార్చి 4 ప్రభాతవార్త :**
తిరుమల ఇంజనీరింగ్ కళాశాలలో షార్ట్‌టర్మ్ శిక్షణా తరగతులను శనివారం ప్రారంభించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ వై.వి.నారాయణ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఐదు రోజుల పాటు శిక్షణ ఉంటుందన్నారు. డాటాప్రాసెసింగ్, సర్క్యూట్ డిజైన్ అనే అంశంపై శిక్షణ కొనసాగుతుందన్నారు. అధ్యాపకులు పరిజ్ఞానాన్ని పెంపొందించుకునేందుకు ఇటువంటి తరగతులు ఎంతగానో దోహదపడతాయన్నారు. కార్యక్రమానికి అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కౌసిక్ గుహ హాజరై మాట్లాడారు. ప్రస్తుత పరిస్థితులలో నూతన పరిశోధనలపై దృష్టి పెట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఈశాన్య రాష్ట్రాలను కాంగ్రెస్ నిర్లక్ష్యం చేసింది

**: బిజెపి ఎంపి లక్ష్మణ్**

**హైదరాబాద్, మార్చి 4, ప్రభాతవార్త:** ఈశాన్య రాష్ట్రాలను గత కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, కానీ మోడి సర్కారు మాత్రం మూడున్నర లక్షల కోట్లు కేటాయించి అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారని బిజెపి ఎంపి డా.లక్ష్మణ్ అన్నారు. ఈశాన్య రాష్ట్రాల పర్యటన ముగింపు శనివారం జరిగింది. మణిపూర్ ముఖ్యమంత్రి బీరేన్‌సింగ్‌తో మర్యాద పూర్వకంగా భేటి అయ్యారు.
గుహవటిలో రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ మరోసారి నియంతృత్వ బుద్దిని ప్రదర్శించిదన్నారు. చిన్న రాష్ట్రాలలో ఓడిపోయిన పెద్దగా ఇబ్బంది లేదని ఈశాన్య రాష్ట్రాలను మరోసారి అవమానించారన్నారు. కాంగ్రెస్ విధానం డివైడ్ గవర్నెన్స్ అయితే మోడీ సర్కారు మాత్రం డివైన్ గవర్నెన్స్ అని రుజువు చేసుకున్నార న్నారు. మూడు రాష్ట్రాల ప్రజలు బిజెపి ఓటేసి గెలిపిస్తే ప్రజాతీర్పును అపహాస్యం చేసి కాంగ్రెస్ మరోసారి తన వక్రబుద్దిని ప్రదర్శించిందన్నారు.

# సమ్మిట్ గొప్ప సక్సెస్

≫ చిన మూడు న్నర సంవత్సరాలలో పారిశ్రామిక రంగంలో చేపట్టిన సంస్కరణలు పారిశ్రామిక రంగంలో చేపట్టిన సంస్కరణలు, పారిశ్రామికవేత్తలకు ఇచ్చిన భరోసా ఈ సదస్సు వేదికపై నుంచే పారిశ్రామికవేత్తలు వివరించడం తమకెంతో ఆనందంగా ఉందని అన్నారు. ముఖ్యంగా జగన్మోహన్‌రెడ్డి నాయకత్వంపై తమకు నమ్మకం ఉందని పారిశ్రామిక ప్రగతికి శుభసూచకమని మంత్రి వివరించారు. ఈ సదస్సు ద్వారా పారిశ్రామిక పెట్టుబడులను రెండు లక్షల కోట్ల నుంచి ప్రారంభించాలని నిర్ణయించామని, ఐదారు లక్షల కోట్ల రూపాయల వరకు పెట్టుబడులు వస్తాయని భావించామని కానీ 13 లక్షల కోట్ల రూపాయలకు పైబడి పెట్టుబడులు రావడం వెనుక ముఖ్యమంత్రి కృషి చాలా ఉందని ఆయన అన్నారు. వచ్చిన పెట్టుబడులపై పెద్దఎత్తున పబ్లిసిటీ చేసుకొనే కాన్నా మన పరిపాలన, పారిశ్రామిక సంస్కరణలు పరిశ్రమలకు మనం అందిస్తున్న సహకారం గురించి మాత్రమే ప్రజలకు తెలియపరచాలని సీఎం సదేపదే చెప్పారని మంత్రి అమర్నాథ్ చెప్పారు. ఈ సదస్సులో 48 దేశాలకు చెందిన సుమారు వందమంది వివిద అంశాలపై చర్చించారని ఆయన చెప్పారు. మరో 40 దేశాల్లో చెందిన 6వందలమంది ప్రతినిధులు వర్చువల్‌గా సదస్సులో మా ఆలోచనలను తెలియజేశారని అని చెప్పారు. ప్రస్తుతం జరిగిన ఒప్పందాలు 90 శాతం వరకు గ్రౌండ అయ్యేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నేతృత్వ ంలో పరిశ్రమల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ పరిశ్రమల శాఖ డైరెక్టర్ తదితరులతో ఒక కమిటీ వేశారని వారానికి ఒకసారి ఈ కమిటీ సమావేశమై ఎంఓయూలు ఏ మేరకు అమలు జరుగుతున్నాయో పర్యవేక్షించాలని చెప్పినట్లు తెలిపారు. రాష్ట్రంలో ఉన్న ల్యాండ్ బ్యాంక్‌కు పరిశ్రమలకు సిద్ధంగా ఉంచామని, ఇంకా వారికి కావలసిన సౌకర్యాలు కల్పించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది ఆయన తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం త్వర్వలోనే ప్రకటించనున్న నూతన పారిశ్రామిక విధానం కూడా పారిశ్రామికవేత్తలకు మరింత సౌకర్యంగా ఉండొచ్చు అని ఆయన చెప్పారు.

# ముస్లీం మైనార్టీల హక్కులను కాలరాస్తున్న బిజెపి

**- నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జక్కా**

పొన్నూరు, మార్చి 4,ప్రభాతవార్త:
దేశ వ్యాప్తంగా గడిచిన తొమ్మిదేళ్ళలో బిజెపి ముస్లీం మైనార్టీ వర్గాల హక్కులను కాలరాసే విధంగా పాలన సాగిస్తుందని, ఇప్పటికైనా ప్రజలు మేలుకోవాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి జక్కా శ్రీనివాసరావు కోరారు. పట్టణంలోని డప్‌పేటలో హాథ్ సే హాథ్ జోడో అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి కేంద్రంలోని బిజిపి ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టారు. బిజెపి ఎన్నడూ లేని విధంగా హిదువులకు, హిందూవేతరలకు విభజన రేఖను గీశారన్నారు. ఎన్నికల వేల మత విద్వేషాలను రెచ్చగొట్టే చర్యలకు బిజెపి పాల్పడుతుందన్నారు. బిజెపి చేసే కుటిల యత్నాలను ప్రజలంతా ఐకమత్యంతో తిప్పికొట్టాలని, తద్వారా బిజెపిని ఇంటికి పంపాలన్నారు. ఈ కార్యక్రమంలో తాడిశెట్టి సాంబశివరావు, చలికొండ రవిబాబు, కూరపాటి సతీష్, ఫణి, కాలేషా, బాషా, రేవంత్, కాశీ తదితరులు పాల్గొన్నారు.



# హోంగార్డులను పర్మనెంట్ చేయండి

సిఎం కెసిఆర్‌కు కాంగ్రెస్ ఎమ్మెల్యే జగ్గారెడ్డి లేఖ

**హైదరాబాద్, మార్చి 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉన్న హోంగార్డులను పర్మినెంట్ చేయాలని కాంగ్రెస్ ఎమ్మెల్యే తూరు జగ్గారెడ్డి సిఎం కెసిఆర్‌ను కోరారు. ఈ మేరకు సిఎం కెసిఆర్‌కు ఒక లేఖ రాసారు. రాష్ట్రంలో 16వేల మంది హోంగార్డులు పనిచేస్తున్నారని, వారు చాలా ఇబ్బందులలో ఉన్నారన్నారు. గతంలో మీరు హోంగార్డులను పర్మినెంట్ చేస్తామని హామి ఇచ్చారని, ఇచ్చిన హామీని నెరవేర్చాలని కోరారు. అదేవిధంగా వారు ఎక్కడ ఉంటే వారికి అక్కడ డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇస్తామని చెప్పారని, ఈ డబుల్ బెడ్ రూం ఇళ్లను కూడా మంజూరు చేయాలన్నారు. గతంలో ఇచ్చిన హామీలను తాను గుర్తుకు చేస్తున్నానన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాలలో కూడా ఈ అంశంపై ప్రస్తావన తీసుకుని వచ్చినట్లు తెలిపారు. పర్మినెంట్ చేస్తే వారికి అన్ని బెనిఫిట్స్ వస్తాయని,ప్రభుత్వంఇచ్చిన మాటలను నిలబెట్టుకోవాలన్నారు.

# టెన్నిస్‌కు సానియా గుడ్‌బై

ఆట



**నేడు హైదరాబాద్‌లో చివరి మ్యాచ్**

**జీవితంలో తదుపరి దశలోకి ప్రవేశిస్తున్నా.. తర్వాతి తరం క్రీడాకారులకు ప్రోత్సాహం అందిస్తా: సానియా**

**మొయినాబాద్, మార్చి 4, ప్రభాతవార్త:** భారతదేశపు అత్యంత విజయవంతమైన టెన్నిస్ క్రీడాకారి ణుల్లో ఒకరైన సానియా మీర్జా, 20 ఏళ్ల పై బడిన తన గొప్ప వృత్తిపరమైన వృత్తికి వీడ్కోలు పలికారు, టెన్నిస్ స్టార్ సానియా మీర్జా టెన్నిస్ ఆటకు బాయ్ బాయ్ చెప్పి, టెన్నిస్ ఆటకు వీడ్కోలు పలుకుతున్నట్లు శనివారం తన ఇంటి ముందు ఉన్న టెన్నిస్ అకాడమీలో ప్రెస్‌మీట్ ఏర్పాటుచేసి తెలిపారు, మరియు బెథానీ మాటెక్ సాండ్స్ హైదరాబాద్‌లోని టెన్నిస్ కోర్టులో తన చివరి విహారయాత్రతో తన వృత్తి పరమైన కెరీర్కు వీడ్కోలు పలుకుతున్నప్పుడు పిల్లలకు స్ఫూర్తినిచ్చేందుకు, సానియ మిర్జా మొయినాబాద్ మండలంలోని ముర్తుజ్‌గూడ రెవెన్యూలో గల తన టెన్నిస్ అకాడమిని సందర్శించానని అన్నారు, మిలియన్ల మంది వర్ధమాన అథ్లెట్లకు స్ఫూర్తిగా మరియు ప్రపంచ క్రీడా సహోదరసహోదరీలకు స్ఫూర్తిగా నిలిచిన భారతదేశపు అత్యంత విజయవంతమైన టెన్నిస్ క్రీడాకారిణిల్లో ఒకరైన సానియా మీర్జా, 20 ఏళ్ల పై బడిన తన గొప్ప వృత్తిపరమైన వృత్తికి వీడ్కోలు పలికారు, సానియా తన జీవితంలో తదుపరి అధ్యాయానికి బయలుదేరినప్పుడు ఎస్.ఎమ్.టి.ఎ అనే కోసం కేంద్ర దృష్టిని తీసుకుంటుంది, ఇది భారతదేశం యొక్క తరువాత తరానికి చెందిన ప్రతిభను ప్రోత్సహిస్తుంది మరియు స్ఫూర్తినిస్తుందని ఆమే ఆశిస్తుంది, ప్రత్యేక వీడ్కోలు వేడుకలో, గేమ్ సెట్ సెలబ్రేట్ భారతీయ చిహ్నం హైదరాబాద్‌లోని ఆమే కేరియర్కు తెర తీసింది, ఎగ్జిబిషన్ మ్యాచ్‌లో సానియ మాజ్జాతో పాటు రోహన్ బోపన్న, ఇవాన్ డోడిగ్, బెథాని మాటెక్, సాండ్స్, కారా బ్లాక్, మరియు మారియన్ బోర్టోలి వంటి గ్రాండ్ స్లామ్ చాంపియన్లు ఉన్నారు, ఉద్వేగభరితంగా సానియా మిర్జా మాట్లాడుతూ నేను నా కెరీర్‌లో ఊహించని దానికంటే ఎక్కువ సాధించాను మరియు కోర్టులో ప్రతి క్షణానికి నేను ఆడిన ఆటకు నాకు ఇంతో గొప్ప అవకాశం వచ్చినందుకు నేను ఈ దేశానికి కృతజ్ఞురాలినని అన్నారు, నా ముందు, నా చివరి మ్యాచ్‌ని ఆడటం ద్వారా నా కృతజ్ఞతలు తెలియజేయాలని నేను కోరుకుంటున్నానని తెలిపారు. నా ప్రయాణం మరియు అనుబవం ప్రపంచ వ్యాప్తంగా అథ్లెట్లన వారి కలలను వెంటాడడానికి మరియు వారి లక్ష్యాలను సాధించడానికి కష్టపడి పనియేయడానికి ప్రోత్సాహించగలదని నేను నమ్ముతున్నానని తెలిపారు, నేను నన్ను ఆధరించిన అభిమానులకు నన్ను ఈ దేశం తరుపున ఆడేస్థాయికి తీసుకెళ్లిన నా యొక్క కోచ్‌లకు, నా తల్లిదండ్రులకు, నేనుపుట్టిన దేశానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు, నా జీవితంలో ఈ దేశం తరుపున ఆడడం ఎంతో సంతోషాన్ని కలిగించిందని తెలిపారు, నా తరువాత తరం క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఆశతో మరియు భారతీయ మహిళలకు రోల్ మోడల్‌గా కొనసాగాలనే ఆశతో నా జీవితంలో తదుపరి దశలోకి ప్రవేశం చడానికి చూస్తు న్నానని తెలిపారు.

## గుజరాత్ జెయింట్స్ జట్టు నుంచి విండీస్ ఆల్‌రౌండర్ డియాండ్రా ఔట్

**ఫిట్‌నెస్ లేదని జట్టు నుంచి తప్పించారు**

**ముంబయి, మార్చి 4:** బిసిసిఐ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ ఆరంభ సీజన్ తొలిరోజునే వివాదం నెలకొంది. ఫిట్‌నెస్ లేదన్న కారణంగా విండీస్ ఆల్‌రౌండర్ డియాండ్రా డాటిన్‌ను గుజరాత్ జెయింట్స్ జట్టు నుంచి తప్పించారు. దీనిపై డియాండ్రా ఘాటుగా స్పందించింది. తనను అకారణంగా తప్పించారని ఆమె ఆగ్రహం వ్యక్తం చేసింది. తన స్థానంలో ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ కింబర్లీని తీసుకోవడం సరికాదంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది.! తొందరగా కోలుకోవాలని తనకు సందేశాలు పంపిస్తున్నవారిని అభినందిస్తున్నా. అయితే, నిజం ఏంటంటే..నేను ఎలాంటి గాయం నుంచి కోలుకోవడంలేదు. ధన్యవాదాలు అని సోషల్ మీడియాలో డియాండ్రా డాటిన్ పోస్ట్ పెట్టింది. చికిత్స తీసుకున్న డాటిన్ ఇంకా కోలుకోలేదని చెప్పి గుజరాత్ జెయింట్స్ నుంచి ఆమెను తప్పించారు. డబ్ల్యూపిఎల్ వేలంలో రూ.50 లక్షల కనీస ధర ఉన్న డాటిన్‌ను గుజరాత్ జెయింట్స్ రూ.60 లక్షలకు కొనుగోలు చేసింది. వేలంలో కింబెర్లీని ఏ జట్టూ కొనేందుకు ఆసక్తి చూపలేదు. దక్షిణాఫ్రికాలో ముగిసిన టి 20 వరల్డ్ కప్ గెలిచిన ఆసీస్ జట్టులో కింబెర్లీ సభ్యురాలు. అయితే, ఆమె రెండు మ్యాచ్‌లు మాత్రమే ఆడింది. ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ ముంబయిలోని డివై పాటిల్ స్టేడియంలో శనివారం ప్రారంభమైంది.



## అన్ని జట్లకూ భారత్ కెప్టెన్లే ఉంటే బాగుండేది

**మహిళాజట్టు మాజీకెప్టెన్ అంజుమ్‌చోప్రా**



**ముంబయి, మార్చి 4:** మహిళా క్రికెటర్ల నిరీక్షణకు తెరపడింది. తొలి మహిళా ప్రీమియర్ లీగ్(డబ్ల్యూపిఎల్ 2023) ముంబయి ఇండియన్స్..గుజరాత్ జెయింట్స్ జట్ల మధ్య మ్యాచ్‌తో శనివారం ప్రారంభమైంది. ఇప్పటికే ఐదు జట్లకు సారథులను ఆయా ఫ్రాంచైజీలు ప్రకటించాయి. ఈ క్రమంలో భారత మహిళాజట్టు మాజీకెప్టెన్ అంజుమ్‌చోప్రా ఓ విషయంలో అసంతృప్తి వ్యక్తం చేసింది. అత్యుత్తమ భారత క్రికెటర్లకు అన్ని ఫ్రాంచైజీల సారథ్య బాధ్యతలు అప్పగిస్తే బాగుండేదని ఆమె పేర్కొంది. రెండు జట్లకు మాత్రమే భారత స్టార్ ప్లేయర్లు కెప్టెన్లుగా ఉండగా..మరో మూడు ఫ్రాంచైజీలు విదేశీ క్రికెటర్లను నియమించుకున్నాయి.

'తొలి మహిళా ప్రీమియర్ లీగ్‌లో నాకొక విషయం నచ్చలేదు. ఎక్కువ ఫ్రాంచైజీలు విదేశీ క్రికెటర్లనే తమ జట్లకు కెప్టెన్‌గా నియమించుకున్నాయి. ఇది భారత క్రికెట్ లీగ్. స్వదేశంలోని పరిస్థితులు ఇక్కడివారికి బాగా అర్థం అవుతాయి. అందువల్ల కెప్టెన్సీ చేయగల సామర్థ్యం ఉన్న టీమిండియా ప్లేయర్లకే జట్టు పగ్గాలను అప్పగిస్తే బాగుండేది. దీప్తిశర్మ కూడా సారథిగా జట్టును నడిపించగలదు. ఇప్పటికే ఉమెన్స్ టి 20 ఛాలెంజ్ టోర్నీలో నాయకత్వ బాధ్యతలు చేపట్టింద్ని అని అంజుమ్ చోప్రా పేర్కొన్నది.' క్రికెట్ ప్రొఫెషనల్ గేమ్. కొంతవరకు ఆయా ఫ్రాంచైజీలతో కాంట్రాక్ట్ అయిఉంటారు. ప్రతిదీ కొత్తగాఅనిపిస్తుంది. అయితే,పరిస్థితులను త్వరగా అలవరచుకొని ఇతర ప్లేయర్ల నుంచి నేర్చుకుంటూ ముందుకు సాగాలి. దేశీయ క్రికెటర్లు ఇందులో కీలక పాత్ర పోసిస్తారని నేను భావిస్తున్నా. అంతర్జాతీయ క్రికెటర్లతో కలిసి ఆడే అవకాశం రావడం నిజంగా అద్భుతం. ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, న్యూజీలాండ్ జట్లు..భారత క్రికెట్‌కు ఎన్నో సవాళ్లు విసిరాయి. ఇప్పుడు ఈ టోర్నీ తప్పకుండా టీమిండియా క్రికెట్‌కు సాయపడుతుంద్ని అని అంజుమ్ తెలిపింది.

## జట్టులో మార్పు చేయడమే టీమిండియాకు నష్టం చేసింది: మ్యాథ్యూహేడెన్

**న్యూఢిల్లీ, మార్చి 4:** టీమిండియాకు ఇండోర్‌లో జరిగిన మూడో టెస్ట్‌లో ఆసీస్ చేతిలో ఓటమి ఎదురు కావడాన్ని మాజీ క్రికెటర్లు ఒక్కోరీతిలో విశ్లేషిస్తున్నారు. నాలుగు టెస్టుల సిరీస్‌లో భారత్ 2..1 ఆధిక్యంలో ఉంది. ఆసీస్ బ్యాటర్లు ఇండోర్ టెస్ట్‌లో భారత జట్టుపై రాణించారు. ఈ నేపథ్యంలో భారత క్రికెట్ దిగ్గజం సనీల్ గావస్కర్ స్పందించారు. భారత బ్యాటర్లతో పిచ్ ఆడుకుందని గావస్కర్ అన్నారు. అయితే, దానికంతటికీ కారణం జట్టులో ఒక్కసారిగా మార్పులు చేయడమేనని ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ మ్యాథ్యూ హేడెన్ వ్యాఖ్యానించారు.' మూడో టెస్ట్ నుంచి కెఎల్ రాహుల్‌ని తప్పించారు. ఇలాంటి విషయాలే మిగతా ఆటగాళ్లను అస్థిరపరిచేలా చేశాయి. తమ స్థానం కోసం మాత్రమే ఆటగాళ్లు ఆడేందుకు ప్రయత్నిస్తారు. ఇలాంటి అవకాశం కల్పించడం వల్ల వారి మైండ్‌సెట్‌లోనూ వ్యత్యాసం కనిపిస్తుంది. అదే ఆసీస్ బ్యాటింగ్ చూస్తే చాలా ముచ్చటేసింది. రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటర్ల యాటిట్యూడ్ బాగుంది. కేవలం రెండు ఓవర్లలోనే 20 పరుగులు రాబట్టి మ్యాచ్‌ను తమవైపు తిప్పేసుకున్నార్ను అని హేడెన్ అన్నారు.

## గోవాలో తోటి క్రికెటర్లతో సరదా చేసిన సచిన్



**పనాజీ, మార్చి 4:** క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ తన సహచర ఆటగాళ్లతో కలిసి సరదాగా గడిపాడు. తన మిత్రులైన యువరాజ్‌సింగ్, అనిల్‌కుంబ్లేలతో కలిసి గోవాలో ఎంజాయ్ చేశాడు. వారితో సెల్ఫీలు దిగి' దిల్ చాహతా హై' క్షణాన్ని రీక్రియేట్ చేశాడు. గోవాలోని ఓచోట కుంబ్లే సెల్ఫీ తీస్తుండగా..సచిన్, యువీ పక్కనే నిల్చున్నారు. ఈ ఫోటోను సచిన్ ఇన్‌స్టాలో షేర్ చేస్తూ..ఎగోవాలో ఇది మా' దిల్ చాహతా హై' క్షణం. మాలో ఆకాశ్,సమీర్,సిధ్ అని మీరు ఎవరిని అనుకుంటున్నారు..?' అంటూ క్యాప్షన్ పెట్టాడు. 2001నాటి బాలీవుడ్ సూపర్ హిట్ చిత్రం' దిల్ చాహతా హై'లో అమీర్‌ఖాన్ ఆకాశ్‌గా, సైఫ్ అలీఖాన్ సమీర్‌గా, అక్షయ్‌ఖన్నా సిధ్‌గా నటించి మెప్పించారు. ఆ నటులతో తమను పోల్చుకుంటూ సచిన్ తమ ఫోటోను షేర్ చేశారు.

## నెల కనిష్టానికి పసిడి ధరలు



**ముంబై, మార్చి 4:** ఈ మధ్య కాలంలో ఒక రెండు వారాల పాటు కాస్త తగ్గి ఒక నెల కనిష్టానికి చేసుకున్న బంగారం ధరలు, మళ్లీ గత ఐదు రోజులుగా స్వల్ప పెరుగుదలను నమోదు చేస్తున్నాయి. దీంతో బంగారం కొనుగోలుదారులకు కొనాలా వద్దా అన్న సందిగ్ధం నెలకొంది. అయితే బంగారం ధరలు మళ్లీ ఎక్కువగా పెరిగే అవకాశం ఉందని, కొనుగోలు చేయాలనుకునేవారు ఇప్పుడు కొనుగోలు చేసుకోవచ్చని నిపుణులు సలహా ఇస్తున్నారు. అంతర్జాతీయంగా ప్రతికూల పరిస్థితుల నేపథ్యంలో బంగారం ధరలు పెరుగుతున్నట్లు చెబుతున్నారు. ఇక ప్రస్తుతం శనివారం అంతర్జాతీయంగా బంగారం ధర స్పాట్ గోల్డ్ రేట్ ఔన్స్‌కు 1856.95 డాలర్ల వద్ద కొనసాగుతోంది. ఇక స్పాట్ వెండి ధర ఔన్స్‌కు 21.29 డాలర్లుగా కొనసాగుతోంది. ఇక దేశీయంగా బంగారం ధరల విషయానికి వస్తే, హైదరాబాద్‌లో బంగారం ధర 22 క్యారెట్లు 10గ్రాములకు రూ.51,750గా ఉండగా, 24 క్యారెట్లు రూ.56,450గా ఉంది. దేశ రాజధాని ఢిల్లీలో 10గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.51,900లుగా ఉండగా, 10 గ్రాముల 24 క్యారెట్లు రూ.56,600లుగా కొనసాగుతోంది. చెన్నైలో 22 క్యారెట్లు రూ.52,430గా ఉండగా, 24 క్యారెట్లు రూ.57,200కి చేరింది. ముంబైలో 22 క్యారెట్లు రూ.51,750గా ఉండగా, 24 క్యారెట్లు రూ.56,450గా ఉంది. విజయ వాడలో 10 గ్రాముల 22 క్యారెట్లు బంగారం ధర రూ.51,750గా ఉండగా, 24 క్యారెట్లు రూ.56,450గా ఉంది. విశాఖపట్నంలో 10 గ్రాముల 22 క్యారెట్లు బంగారం ధర రూ.51,750గా ఉండగా, 24 క్యారెట్లు రూ.56,450గా ఉంది. బెంగళూరులో 22 క్యారెట్లు 10 గ్రాములకు రూ.51,800లుగా ఉండగా, 24 క్యారెట్లు 56,500 రూపాయలలుగా ఉంది. అదేవిధంగా హైదరాబాద్‌లో కిలో వెండి ధర 66,540 రూపాయలుగా ఉంది. అయితే యుఎస్ ఫెడ్ వడ్డీరేట్లు ఇటీవల పెరిగిన క్రమంలో బంగారం ధరలు కాస్త తగ్గుముఖం పట్టాయి. మళ్లీ మరో మారు యుఎస్ ఫెడ్ వడ్డీ రేట్లు పెరుగుతాయని అంచ నా వేస్తున్నారు నిపుణులు. ఈ క్రమంలో అదే గనుక జరిగితే మళ్లీ బంగారం ధరలు తగ్గే అవకాశం ఉంటుంది.

## పిఎఫ్ ఖాతాదారులకు అలర్ట్



**న్యూఢిల్లీ, మార్చి 4:** కొద్ది రోజుల్లో ప్రస్తుతం ఆర్థిక సంవత్సరం ముగియనుంది. త్వరలో కొత్త ఆర్థిక సంవత్సరం రానుంది. అయినా కేంద్ర కార్మిక మంత్రిత్వ శాఖ, ఇపిఎఫ్ఒ బోర్డు పిఎఫ్‌పై వార్షిక వడ్డీరేటును నిర్ణయించక పోవడంపై ఉద్యోగులు మండిపడుతున్నారు. 2021-22 సంవత్సరానికి 8.1శాతం వడ్డీ రేటు ఇవ్వాలని నిర్ణయించారు. దీనికి ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆమోదం కూడా తెలిపింది. అయితే ఇప్పటికీ ఖాతాదారుల ఖాతాలో వడ్డీని జమ చేయకపోవడం విశేషం. దీనిపై ఉద్యోగులు సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. చాలా మంది తమ ఖాతాల్లో వడ్డీ డబ్బులు జమ కాలేదని ఫిర్యాదు చేస్తున్నారు. 2021-22 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఇపిఎఫ్‌పై వడ్డీ మొత్తం రాకపోవడంపై ఒకరు కాదు లక్షల సంఖ్యలో సోషల్ మీడియాలో ప్రశ్నిస్తున్నారు. సోషల్ మీడియాలో ఇపిఎఫ్‌కు భారీగా ఫిర్యాదులు రావడంతో ఆ సంస్థ స్పందించింది. ప్రియమైన సభ్యులారా వడ్డీ చెల్లింపు ప్రక్రియ కొనసాగుతోందని, త్వరలో మీ ఖాతాలో వడ్డీ డబ్బులు జమ అవుతాయని ట్విట్టర్ ద్వారా తెలిపింది. ఓ వ్యక్తి యూజర్ డౌన్ లోడ్ చేసుకుని ఏ లాభమని రాసుకొచ్చారు. తమకు పిఎఫ్ వడ్డీ రావడం లేదని వాపోయారు. గత యేడాది కూడా ప్రావిడెండ్ ఫండ్‌పై వడ్డీ రాకపోవడం కూడా ఖాతాదారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ఆర్థిక మంత్రిత్వ శాఖ స్పందిస్తూ ఏ సబ్‌స్క్రైబర్‌కు వడ్డీ నష్టం జరగదని ట్వీట్ చేసింది. వడ్డీ మొత్తం ఇపిఎఫ్ ఖాతాదారులందరి ఖాతాకు బదలీ చేస్తామని స్పష్టం చేసింది. పన్ను విధానంలో మార్పు కారణంగా సాఫ్ట్‌వేర్‌ను అప్‌గ్రేడ్ చేయడం వల్ల ఆలస్యమవుతుందని వివరించింది.

## వాణిజ్యం

## ఇండియాలో ఎలాంటి ఒప్పందాలు లేవ్: ఫాక్స్‌కాన్




**బెంగళూరు, మార్చి 4:** భారత్‌లో కొత్త పెట్టుబడులపై తైవానీస్ టెక్ దిగ్గజం ఫాక్స్‌కాన్ సంస్థ శనివారం కీలక ప్రకటన చేసింది. ఫాక్స్‌కాన్ చైర్మన్, సిఇఒ యంగ్ లియు ఫిబ్రవరి 27 నుంచి మార్చి 4 వరకు భారత్‌లో జరిగిన పర్యటనలో కొత్త పెట్టుబడులకు సంబంధించిన ఎలాంటి ఒప్పందాలు కుదుర్చుకోలేదని కంపెనీ ప్రకటించింది. ఆపిల్ ఫోన్లను తయారు చేసే ఫాక్స్‌కాన్ కంపెనీ చైనా నుంచి తమపెట్టుబడులను మళ్లించి భారత్‌లో పెడుతుందని ఇటీవల వార్తలు వచ్చాయి. అయితే ఇవన్నీ మీడియాలో వచ్చిన వార్తలు, వాటిలో వాస్తవం లేదని, కొత్త పెట్టుబడుల గురించి ఎలాంటి కచ్చితమైన ఒప్పందాలు కుదుర్చుకోలేదు. ఈచర్చలు అంతర్గతంగా కొనసాగుతున్నాయని ఫాక్స్‌కాన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపింది. హాన్ హై ప్రెసిషన్‌ఇండస్ట్రీ, ఫాక్స్‌కాన్ రెండుకంపెనీలు కూడా చైనాకు వెలుపల పెట్టుబడులు పెడుతున్నట్లు ఇటీవల వార్తలు వస్తున్నాయి.

## లాభాల్లోకి అదానీ ఎల్‌ఐసి పెట్టుబడులు

**న్యూఢిల్లీ, మార్చి 4:** డైవర్సిఫైడ్ దిగ్గజం అదానీ గ్రూప్ స్టాక్స్‌లో బీమా రంగ ప్రభుత్వ దిగ్గజం ఎల్‌ఐసి పెట్టుబడుల విలువ మెరుగుపడింది. తాజాగా రూ.8,900 కోట్లకుపైగా విలువకు జమ అయ్యింది. గ్రూప్‌లో 10 లిస్టెడ్ కంపెనీలుండగా, 7 కంపెనీలలో ఎల్‌ఐసి గతంలో ఇన్వెస్ట్‌చేసింది. అదానీగ్రీన్ ఎనర్జీ లో కనిష్ఠంగా 1.28 శాతం, అదానీ పోర్ట్స్ అండ్ సెజ్‌లో గరిష్ఠంగా 9.14శాతం వాటాలు సొంతం చేసుకుంది. వీటి కొనుగోలు ధరల ప్రకారం ఎల్‌ఐసి పెట్టుబడులు రూ.30,068 కోట్లుగా నమోదయ్యాయి. ఫిబ్రవరి 24 కల్లా వీటి విలువ రూ.29,893కోట్లకు పడిపోయిం ది. అయితే తాజాగా ఈ విలువ రూ.39,068 కోట్లను అధిగమించింది. వెరసి అదానీ గ్రూప్‌లో ఎల్‌ఐసి పెట్టుబడులు రూ.8,941 కోట్ల మేర లాభపడినట్లయింది. కాగా యుఎస్ షార్ట్‌సెల్లర్ సంస్థ హిండెన్‌బర్గ్ ఆరోపణలతో అదానీ గ్రూప్ కంపెనీలలో కొద్ది రోజులుగా అమ్మకాలు ఊపందుకున్న విషయం విదితమే. దీంతో పలు కౌంటర్లు నష్టాలతో డీలాపడ్డాయి. అయితే రెండు రోజులుగా తిరిగి అదానీ గ్రూప్ షేర్లకు డిమాండ్ పెరగడంతో లాభాల బాటలో సాగుతున్నాయి. ఫలితంగా ఎల్‌ఐసి పెట్టుబడులు బలపడ్డాయి. అదానీ గ్రూప్‌ఈక్విటీ, రుణ సెక్యూరిటీలలో 2022 డిసెంబర్ 31 కల్లా మొత్తం రూ.35,917 కోట్లను ఇన్వెస్ట్ చేసినట్లు జనవరి 30న ఎల్‌ఐసి వెల్లడించింది.

## ప్రపంచంలో టాప్ 5 కంపెనీలివే..



**ముంబై, మార్చి 2:** ప్రపంచంలోని టాప్ కంపెనీలంటే మైక్రోసాఫ్ట్, ఆపిల్, గూగుల్, ఫేస్‌బుక్ వంటి ఐటి కంపెనీలే గుర్తొస్తాయి. ఆర్థికంగా, సాంకేతికంగా ఉన్నతస్థాయిలో ఉండడంతో వాటిని దిగ్గజ సంస్థలుగా భావిస్తున్నారు. కానీ అన్ని విషయాల్లోనూ వాటిని పెద్ద కంపెనీలుగా పరిగణించలేం. విభాగాల వారీగా పరిశీలిస్తే, వాటిని మించిన స్థాయిలో దూసుకుపోతున్న సంస్థలు అనేకం. అలా చూస్తే, ప్రపంచంలోని టాప్ 5 సంస్థలు ఏవో ఇప్పుడు చూద్దాం. గూగుల్, ఫేస్‌బుక్ వంటి సంస్థలకు వివిధ దేశాల్లో కార్యాలయాలు ఉన్నాయి. వేలాది ఉద్యోగులు పనిచేస్తున్నారు. కానీ అత్యధిక సిబ్బంది కలిగి ఉన్న టాప్ 5 కంపెనీల్లో మాత్రం ఈ దిగ్గజ సంస్థలు చోటు దక్కించుకోలేకపోయాయి. ప్రపంచవ్యాప్తంగా అత్యధిక ఉద్యోగులతో వాల్‌మార్ట్ అగ్రస్థానంలో నిలిచింది. పలు వ్యాపార సంస్థలతో ఉన్న భాగస్వామ్యం కారణంగా పెద్ద మొత్తంలో సిబ్బంది అందులో పనిచేస్తున్నారు. మొత్తం ఉద్యోగుల సంఖ్య 23 లక్షలకుపైమాటే కాగా కాంట్రాక్ట్ విధానంలో మరో లక్ష మంది పరోక్షంగా విధులు నిర్వర్తిస్తున్నారు. అంతర్జాతీయ స్థాయిలో అతిపెద్ద ఇ-కామర్స్ కంపెనీగా ఖ్యాతి గడించిన అమెజాన్, ఉద్యోగులసంఖ్యలో మాత్రం రెండోస్థానానికే పరిమితమైంది. మొత్తం 15.5 లక్షల మంది ఈ కంపెనీలో పనిచేస్తున్నారు. మూడేళ్ల క్రితం భారీగా ఉద్యోగులను నియమించుకోగా, తాజాగా కొంతమందిని తొలగించింది. అనంతరం అత్యధిక ఉద్యోగులతో ఫాక్స్‌కాన్ మూడోస్థానంలో నిలిచింది. ఇక్కడ 8.25 లక్షల మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. కాగా 7.38లక్షల మందితో యాక్సెంచర్ నాలుగోస్థానం, 6.4లక్షల మందితో వోక్స్‌వ్యాగన్ 5వ స్థానంలో ఉన్నాయి. టాప్5లో ఏ భారతీయ కంపెనీ స్థానం దక్కించుకోలేకపోయింది. కానీ దేశీయ ఐటి దిగ్గజం టిసిఎస్ మాత్రం ఆరవ స్థానంలో నిలిచింది. లక్షల రూపాయలు జీతాలుగా చెల్లిస్తున్న పెద్ద కంపెనీలు, ఆర్థిక అనిశ్చితి కారణంగా తమ సిబ్బందిని తొలగిస్తున్నాయి. అయితే లేఆఫ్‌ల ఊసేలేకుండా టాటాగ్రూపు కంపెనీ దూసుకుపోతోంది.

## ఇండిగో విమానాల లీజుకు అనుమతి



**ముంబై,మార్చి 4:** దేశీయ అతిపెద్ద విమానయాన సంస్థ ఇండిగో, అంతర్జాతీయంగా తన కార్యకలాపాలను విస్తరించడానికి ప్రణాళికలు వేస్తోంది. ఇందులో భాగంగా యునైటెడ్ స్టేట్స్, కెనడాకు విమానాలను నడపడానికి రెండు వైడ్-బాడీ విమానాలను స్వల్ప కాలానికి (వెట్ లీజు) లీజు పొందడానికి పౌర విమానయాన మంత్రిత్వ శాఖ నుంచి అనుమతి పొందింది. దీని ద్వారా ఆపరేటింగ్ సిబ్బంది, ఇంజినీర్లతో పాటు విమానాలను ఇండిగో సంస్థ అద్దెకు తీసుకుంటుంది. మొదటిసారిగా ఇండిగో ఫిబ్రవరిలో ఢిల్లీ-ఇస్తాంబుల్ మార్గంలో బోయింగ్ 777ను ప్రారంభించింది. ఈ విమానాన్ని టర్కిష్ ఎయిర్‌లైన్స్ నుంచి వెట్ లీజుకు తీసుకున్నారు. ప్రస్తుతం సంస్థ వద్ద 300 కంటే ఎక్కువ విమానాలు ఉన్నాయి. దేశీయ మార్కెట్లో 55శాతం వాటా కలిగి ఉన్న ఇండిగో, కొత్తగా 500 కంటే ఎక్కువ ప్యాసింజర్ జెట్‌లను కొనుగోలు చేయడానికి బోయింగ్, ఎయిర్‌బస్ రెండింటితో చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. ఇండిగోసంస్థ 2006లో కార్యకలాపాలు ప్రారంభించింది. దేశవ్యాప్తంగా 75 కంటే ఎక్కువ నగరాలకు విమానాలను నడుపుతుంది. ప్రస్తుతం అంతర్జాతీయంగా తమ కార్యకలాపాలను విస్తరించాలని చూస్తోంది.

## భారత్‌లో పెరిగిన డేటా స్పీడ్..



**న్యూఢిల్లీ, మార్చి 4:** భారత్‌లో మొబైల్ డేటా స్పీడ్ పెరిగింది. 5జి వచ్చిన తర్వాత మొబైల్ డేటా వేగం 115శాతం పెరిగింది. భారత్‌లో మొబైల్ డేటా స్పీడ్ ర్యాంకింగ్ స్పీడ్‌టెస్ట గ్లోబల్ ఇండెక్స్‌లో తక్కువ వ్యవధిలో 49 స్థానాలు పెరిగి 2023 జనవరిలో 69వ స్థానానికి చేరుకుంది. రష్యా, అర్జెంటీనా వంటి కొన్ని జి20 దేశాల కంటే భారత్ ముందుంది. జియో, ఎయిర్‌టెల్‌లో జనవరి 2023లో జియో 5జి స్పీడ్ హిమాచల్ ప్రదేశ్‌లో 246.49 ఎంబిపిఎస్‌గా ఉంది. కోల్‌కతాలో 506.25 ఎంబిపిఎస్‌గా ఉంది. ఎయిర్‌టెల్ 5జి డేటా స్పీడ్ కోల్‌కతాలో 78.13 ఎంబిపిఎస్, ఢిల్లీలో 268.89 ఎంబిపిఎస్‌గా ఉంది. వొడా ఫోన్ ఐడియా 2022లో వినియోగదారులను కోల్పోతోంది. 5జి సహాయంతో భారత్ మొబైల్ స్పీడ్ పనితీరులో మొత్తంగా మెక్సికో, రష్యా, అర్జెంటీనా కంటే ముందుంది. ఇండోనేషియా, బంగ్లాదేశ్, శ్రీలంక, పాకిస్థాన్ వంటి జి20 దేశాల కంటే భారత్ ముందుంది. భారతదేశం అంతటా మీడియన్ డౌన్‌లోడ్ వేగం 115 శాతం పెరిగింది. సెప్టెంబరు 2022లో 13.87 ఎంబిపిఎస్ మీడియన్ డౌన్‌లోడ్ స్పీడ్ నుంచి 2023 జనవరిలో 29.85 ఎంబిపిఎస్‌కి పెరిగింది. ఫలితంగా స్పీడ్‌టెస్ట్ గ్లోబల్ ఇండెక్స్‌లో భారతదేశం స్థానం సెప్టెంబరు 2022లో 118 నుంచి 49 స్థానాలు మెరుగుపడి 2023 జనవరిలో 69కి చేరుకుంది. తొమ్మిది టెలికం సర్కిల్‌లలో ఆంధ్రప్రదేశ్, కోల్‌కతా, నార్త్ ఈస్ట్, హర్యానా, రాజస్థాన్, బీహార్, పంజాబ్, కేరళ, ఉత్తరప్రదేశ్ వెస్ట్, మధ్యస్థ 5జి డౌన్‌లోడ్ వేగం 100 ఎంబిపిఎస్ కంటే తక్కువగా ఉంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14